జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 17 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 252 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:18 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఫిరాయింపులపై నేడు సుప్రీంలో విచారణ

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై దాఖలైన పిటిషన్లపై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ పూర్తి చేయడానికి అసెంబ్లీ

మిగతా1 2లో..

## తెరుచుకున్న శబరిమల అయ్యప్ప ఆలయం..

శబరిమలలో కొలువైన అయ్యప్ప స్వామి ఆలయం మండల పూజల కోసం తెరుచుకుంది. భక్తుల శరణుఘోషల మధ్య నిన్న సాయంత్రం 5 గంటలకు ఆలయ ద్వారాలను తెరిచారు. నూతన మేల్‌శాంతిగా ఎంపికైన ప్రసాద్ నంబూద్రి, పవిత్ర పద్దెనిమిది మెట్లు ఎక్కి, సన్నిధానం

మిగతా 2లో..



# నాలుగో వండర్‌గా రామోజీ ఫిలిం సిటీ

- రామోజీ ఒక పేరు కాదు, ఒక బ్రాండ్
- రామోజీ ఫిల్మ్ సిటీ ఒక గొప్ప ఆస్తి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఘనంగా రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు
- రామోజీ రావు ఒక అక్షర యోధుడు
- చిరస్థాయిగా రామోజీరావు వ్యవస్థలు
- ఒక పోరాటయోధునిగా మిగిలిపోయారు
- తెలుగుజాతికి చేసిన సేవలు మరువలేనివి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- రామోజీ రావు ఒక అక్షర యోధుడు అని
- అవార్డ్స్‌లో రేవంత్, చంద్రబాబు సందడి




రామోజీరావు తరహాలో సంస్థలను నిర్వహించడం అంత ఆషామాషీ కాదని, రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి రామోజీ ఫిల్మ్ సిటీ ఒక గొప్ప ఆస్తి (ఎస్సెట్) అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. హైదరాబాద్‌లో నాలుగు అద్భుతాలు ఉన్నాయని అనుకుంటే, అందులో ఒకటి చార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ కాగా, నాలుగో వండర్‌గా రామోజీ ఫిలిం సిటీనిలిచిందని ఆయన పేర్కొన్నారు. రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రామోజీ రావు అందించిన విలువలు, సంప్రదాయాలను కొనసాగిస్తున్న రామోజీ గ్రూప్‌ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. స్క్రిప్ట్‌తో వచ్చి, ప్రింట్ తీసుకుని వెళ్లండి" అని రామోజీ రావు ఫిల్మ్ సిటీని ప్రారంభించినప్పుడు చెప్పేవారని గుర్తు చేసుకుంటూ, ఇప్పుడు ఫిల్మ్ సిటీని ఆ స్థాయిలో తీర్చిదిద్దారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉదయం నిద్రలేవగానే రామోజీ పేపర్ చదవడం, నిద్రపోయే ముందు ఈటీవీ వార్తలు చూడడం అందరికీ అలవాటుగా మారిపోయిందన్నారు. వాస్తవాలను అందించాలన్న తపన వారిలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పచ్చళ్లు తినిపించినా, పత్రిక చదివించినా... అది రామోజీ రావుకే సాధ్యమైందని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతీ రంగంలో రామోజీ రావు తన ముద్ర వేశారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రామోజీ ఎక్సలెన్స్ అవార్డు పొందిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. మనందరం రామోజీ రావు

మిగతా 2లో..

రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత నానాటికీ పెరిగిపోతుంది. తెలంగాణ వాసులు చలికి గజగజ వణుకుతున్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతాలలో చలి తీవ్రత పెరిగింది. ఈ క్రమంలో వాతావరణ అధికారులు పది జిల్లాలకు ఆరెంజ్.. మిగిలిన జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. రాబోయే రెండు, మూడు రోజులు సాధారణ స్థాయి కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశాలు ఉన్నట్లు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా కోహిర్, వికారాబాద్ జిల్లా యాలాల్ లలో ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 8.1 మేర నమోదయ్యాయి. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ లో 8.4 ఉష్ణోగ్రతలు, ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ లో 8.6 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో 15 డిగ్రీలలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.

# వణికిస్తోంది

- తెలంగాణపై చలి పంజా..
- రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు
- 10 డిగ్రీల కంటే తక్కువే నమోదు
- రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలకుపైనే
- జాగ్రత్తలు తీసుకోవాలన్న అధికారులు



తెలంగాణలో చలి చంపుతోంది. అన్ని జిల్లాల్లోనూ చలి తీవ్రత పెరిగింది. పలు జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువే నమోదయ్యాయి.యంటే.. చలి తీవ్రత ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. మొత్తంగా రాష్ట్ర మంతటా రాత్రి ఉష్ణోగ్రతలు 15 లోపే నమోదవుతున్నాయి. కేవలం భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి, ఖమ్మం, జోగులాంబ గద్వాల జిల్లాల్లోనే రాత్రి టెంపరేచర్లు 15 డిగ్రీలుగా రికార్డు అవుతున్నాయి. మిగతా అన్ని జిల్లాల్లోనూ ఆలోపే నమోదు అవుతున్నాయి. మరో కొన్ని రోజుల పాటు రాష్ట్రంలో కోల్డ్ వేవ్ పరిస్థితులుంటాయని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే నేడు,రేపు తెలంగాణలో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని హెచ్చరించింది. ఇక వికారాబాద్ జిల్లా తాండూరులో, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 8.1 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మొన్నటి వరకు వర్షాలతో ఇబ్బంది పడ్డ తెలంగాణ ప్రజలు ఇప్పుడు చలికి గజ గజ వణుకుతున్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల్లో ఉ ష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. నగర వాసులు కూడా చలి తీవ్రత పెరగడంతో ఇబ్బంది పడుతున్నారు. వాతావరణంలో తేమ లేకపోవడం.. వేడిని గ్రహించేందుకు వీలుగా మేఘాలు ఏర్పడకపోవడంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా, గతంలో ఇదే టైంకు రాష్ట్రంలోని ఓ

మిగతా 2లో..

# స్థానిక సంస్థల ఎన్నికలపై అనిశ్చితి

- త్వరలో తెరపడేలా ప్రభుత్వం అడుగులు
- త్వరితగతిన నిర్వహించాలని నిర్ణయం!!
- నేడు సీఎం అధ్యక్షతన కేబినెట్ భేటీ
- తుది నిర్ణయం వెలువడే అవకాశాలు



హైకోర్టు ఇప్పటికే ఈ నెల 24లోగా ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత

మిగతా 2లో..

## అసలు బొమ్మ పడింది..

### ఐబొమ్మ, బప్పం బ్లాక్ అయింది

కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే ఆన్‌లైన్‌లో ఉ చితంగా అందిస్తూ సవాల్ విసిరిన 'ఐ బొమ్మ', 'బప్పం టీవీ' వెబ్‌సైట్ల నిర్వాహకుడు, ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవిని పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. గతంలో "దమ్ముంటే పట్టుకోండి.. నా వెబ్‌సైట్ల జోలికొస్తే మీ డేటా లీక్ చేస్తా" అంటూ పోలీసులకే బహిరంగంగా హెచ్చరికలు జారీ చేసిన రవిని.. ఫ్రాన్స్

మిగతా 12లో..

## దిల్లీ పేలుడు ఘటనలో మరో వైద్యురాలు అరెస్ట్

దేశ రాజధాని ఢిల్లీ జరిగిన పేలుడు ఘటన భారతావనిని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఈ ఘటనలో ఎంతో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి ఘోరానికి పాల్పడిన ఉన్మాదులను బయటకు లాగాలని దర్యాప్తు బృందాలు కంకణం కట్టుకున్నాయి. ఈ నేపథ్యంలోనే జమ్మూ కశ్మీర్‌లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపులోకి తీసుకున్నట్లు

మిగతా 12లో..

# భారతీయులుగా పుట్టడం గర్వకారణం

- హిందువుగా పుట్టడం పూర్వజన్మ సుకృతం
- దేశం కోసం కుల సంఘాలు పనిచేయాలి
- కులానికే కాకుండా ధర్మం కోసం పనిచేయాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన



దేశం కోసం.. ధర్మం కోసం కుల సంఘాలు పని చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సూచించారు. కులం కోసమే కాకుండా ధర్మం కోసం పని చేయాలని.. తాను హిందూ ధర్మం కోసమే పని చేస్తానని ప్రకటించారు. ఎన్నికల సమయంలో హిందూ ధర్మం కోసం పని చేసే ఏ పార్టీకైనా మద్దతు పలకాలని చెప్పారు. హిందూ ధర్మం కోసం అన్ని రాజకీయ పార్టీలు పని చేసేలా తాను చేస్తానని తెలిపారు.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆదివారం ఏర్పాటుచేసిన 39వ కాపు కార్తీక వనభోజనం మహోత్సవంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని

మిగతా 12లో..

# సంక్షోభంలో పత్తిరైతులు

- పత్తి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- పంటను అమ్ముకోవడానికి దిక్కులేని పరిస్థితి
- కేంద్రం, సీసీఐతో ప్రభుత్వం చర్చించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి దిక్కులేని పరిస్థితి నెలకొనడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని రైతుల కష్టాలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల ఉమ్మడి నిర్లక్ష్యమేనని కేటీఆర్ మండిపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం పత్తి రైతులకు శాపంగా మారిందని, దాదాపు 50 లక్షల ఎకరాల పత్తి పంట పండించిన రైతన్నలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉ ంటే కాంగ్రెస్, బీజేపీ

మిగతా 12లో..

# సంపాదకీయం

## అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం

భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలను సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రవాదులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నారు. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దుర్మార్గులుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గంలో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్ది అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరణ కాండకు తెగబడితే సహించాల్సిన ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారేయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రవధకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యూల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్-ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసుకునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఢిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.

# నాలుగో వండర్‌గా రామోజీ ఫిలిం సిటీ

మొదటిపేజీ తరువాయి..

ఆలోచనలను భవిష్యత్ తరాలకి అందించే ప్రయత్నం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రామోజీ ఒక పేరు కాదు, ఒక బ్రాండ్ అని, ఆ బ్రాండ్‌ను అలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

తెలుగుజాతి గర్వించదగిన రామోజీ పేరుతో ఏర్పాటు చేసిన ఈ అవార్డులు అత్యున్నత స్థాయికి చేరుతాయని చంద్రబాబు ఆకాంక్షించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఆదివారం నాడు జరిగిన రామోజీ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామోజీరావు నిర్మించిన వ్యవస్థలు శాశ్వతంగా, చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం రామోజీ దేన్నైనా వదులుకున్నారని, తన జీవితంలో ఫలానా పని చేసిపెట్టాలని ఆయన ఎవరిని అడిగింది లేదని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఫోన్ చేస్తే రామోజీరావు ఎవరూ ఏ పని అయినా చేసేవారని తెలిపారు. రామోజీ ఒక పోరాటయోధునిగా మిగిలిపోయారని, నికార్సైన జర్నలిజంతో ఆయన తెలుగుజాతికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఎక్కడ అవినీతి, దోపిడీ, అన్యాయం జరిగినా ప్రజల పక్షానే నిలబడ్డారని, ప్రతిపక్షం లేకపోతే ప్రజల పక్షాన ప్రతిపక్షంగా నిలబడ్డారని చంద్రబాబు పేర్కొన్నారు. సామాజిక సేవలోనూ రామోజీకి తిరుగులేదని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. లాతూర్ భూకంపం అయినా, హుద్ హుద్ తుఫాన్ అయినా, సునామీ అయినా తమ సంస్థల ద్వారా ప్రభావిత ప్రాంతాలను ఆయన ఆదుకున్నారని తెలిపారు. తెలుగుభాషకు రామోజీ రావు చేసిన సేవకు కొలమానం లేదని, తెలుగు భాషను కాపాడుకోవడానికి ముఖ్యమంత్రిగా ఏం చేయాలో అదంతా చేస్తామని హామీ ఇచ్చారు. సరికొత్త తెలుగు పదాలను సృష్టించి కొత్త డిక్షనరీని రూపొందించడంలో రామోజీ రావు పాత్ర అద్భుతమని చంద్రబాబు కొనియాడారు. రామోజీ ఎక్సెలెన్స్ అవార్డులు అందుకున్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈనాడు ద్వారా సుశిక్షితులైన జర్నలిస్టుల ద్వారా రామోజీ నికార్సైన జర్నలిజం చేశారని, రామోజీరావు లాంటి వారు 10 మంది ఉంటే సమాజాన్ని మార్చవచ్చని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.50 ఏళ్ల తర్వాత ఏం చేయాలో రామోజీ ఆలోచించి ఫిల్మ్ సిటీ లాంటి అద్భుతమైన ప్రాజెక్టులు చేపట్టారని చంద్రబాబు అన్నారు. రామోజీపై ఎంత ఒత్తిడి వచ్చినా వెనక్కి తగ్గని వ్యక్తి ఆయనని, ప్రభుత్వాలతో పోరాడి మనుగడ సాధించారని తెలిపారు. ఈనాడు ఒక విశ్వవిద్యాలయం లాంటిదని, ఇక్కడ నేర్చుకున్న వారే దేశ విదేశాల్లో పత్రికా రంగంలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడాలనే స్ఫూర్తిని ఆయన పెట్టిన న్యూస్ మీడియా ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు.రామోజీరావు మీడియా ద్వారా దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. రామోజీ నిబద్ధత కలిగిన వ్యక్తి అని, ఎప్పుడూ అధికారాన్ని కోరుకోలేదన్నారు. రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ.. తన పత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేశారని రామోజీరావు సేవల్ని కొనియాడారు. 'రామోజీరావు ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు. స్వప్రయోజనాల కోసం రామోజీరావు ఎప్పుడూ తన పత్రికను వాడుకోలేదు. ఆయన వారసత్వాన్ని అలాగే కొనసాగిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఎన్నో సమస్యలపై మీడియా అధినేతగా ప్రజల పక్షాన నిలిచి పోరాం చేశారని' అన్నారు. ఈ సందర్భంగా రామోజీ ఫౌండేషన్ రూపొందించిన డిక్షనరీని మాజీ సీజేఐ రమణ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు.రామోజీరావు జయంతిని పురస్కరించుకొని రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ సీజేఐ ఎన్వీ రమణ, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాగా రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన, సమాజహితమే లక్ష్యంగా శ్రమిస్తున్న ఏడుగురికి ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితరులు పాల్గొన్నారు. తీవ్ర కరవుతో అల్లాడిన ప్రజల పాలిట ఆమె వరప్రదాయిని. ఆకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చెక్‌డ్యామ్‌లు నిర్మించి ఎంతో మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన స్ఫూర్తి ప్రదాత. ఆమె ఎవరో కాదు ప్రజలంతా ఎంతో ఆప్యాయంగా 'వాటర్ మదర్ ఆఫ్ ఇండియా'గా పిలుచుకొనే పర్యావరణ వేత్త, ముంబయి వాసి అమ్లా అశోక్ రూయా. చిన్నప్పట్నుంచే సామాజిక సమస్యలపై స్పందించే గుణం ఉన్న ఆమె 1999, 2003లో రాజస్థాన్‌లో వచ్చిన తీవ్ర కరవు పరిస్థితులను చూసి చలించిపోయారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి దాన్ని తెలివిగా వినియోగించేలా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచడం ద్వారా నీటి కొరతను అధిగమించేందుకు బాటలు వేశారు. 12000 గ్రామాల్లో 18 లక్షల ప్రజలను స్వయం సమృద్ధి సాధించడంలో ఆమె విశేష కృషిచేశారు. రాజస్థాన్‌తో పాటు మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ వంటి ప్రాంతాల్లో స్థానిక రైతుల సహకారంతో వందల చెక్‌డ్యామ్‌లు, ఇతర నీటి వనరులను నిర్మించారు. చదువుకోవాలన్న తన తపనకు వైకల్యమే అడ్డంకిగా మారినా వెనుకడుగు వేయలేదు. ఆయన జ్ఞానానికి ప్రపంచస్థాయి కంపెనీలు ఆహ్వానం పలికినా దేశ సేవకే జైకొట్టారు. ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు పారిశ్రామికవేత్త శ్రీకాంత్ బొల్లా. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఈయన చదువుకునే సమయంలో ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొన్నారు. పట్టుదలతో అమెరికాలోని మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బ్రెయిన్ కాగ్నిటివ్ సైన్స్‌లో చేరిన తొలి అంధుడిగా శ్రీకాంత్ రికార్డు సృష్టించారు. తర్వాత ప్రపంచస్థాయి సంస్థల ఉద్యోగ అవకాశాలను వద్దనుకొని 2012లో హైదరాబాద్ కేంద్రంగా బొల్లాంట్ ఇండస్ట్రీస్‌ను స్థాపించారు. దీని ద్వారా 2500 మంది దివ్యాంగులకు ఉపాధి కల్పించారు. మరో 3000 మంది దివ్యాంగులకు ఉచితంగా చదువు చెప్పిస్తున్నారు. బాలీవుడ్‌లో రాజ్‌కుమార్ రావ్ హీరోగా 'శ్రీకాంత్' బయోపిక్ తెరకెక్కింది. భారత్‌లోని మిగతా ప్రాంతాలతో కశ్మీర్‌ను అనుసంధానించేందుకు చినాబ్ నదిపై నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం రైల్వే ఆర్చ్ వంతెన. ఇటీవల ప్రారంభమైన ఈ ప్రాజెక్టుకు గాలి మాధవీలత కన్సల్టెంట్‌గా వ్యవహరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను దాటుకుని తన బృందంతో కలిసి 17 ఏళ్ల పాటు ఈ ప్రాజెక్ట్ కోసం కష్టపడ్డారు. ప్రకాశం జిల్లా ఏడుగుండ్లపాడుకు చెందిన మాధవీలత ఇంటర్ వరకూ ప్రభుత్వ స్కూలు, కాలేజీల్లోనే చదివారు. జేఎన్‌టీయూ కాకినాడలో ఇంజినీరింగ్, వరంగల్ నిట్‌లో ఎంటెక్, మద్రాస్ ఐఐటీలో పీహెచ్‌డీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో రాక్ మెకానిక్స్‌లో పోస్ట్ డాక్టొరల్ ఫెలోషిప్ చేశారు. గువాహటి ఐఐటీలో ఏడాదిపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేశాక బెంగళూరు ఐఐఎస్‌సీలో చేరారు. ఈ వంతెన నిర్మాణ బాధ్యతను నార్తర్న్ రైల్వే ఆఫ్కాన్స్ సంస్థకు ఇచ్చింది. ఆ సంస్థకు జియో టెక్నికల్ కన్సల్టెంట్‌గా ఉన్న మాధవీలతకు ప్రాజెక్టులో పనిచేసే అవకాశం వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తి చేసే క్రమంలో కుటుంబానికి సైతం దూరంగా ఉన్నారు. తను పడిన కష్టం ఇంకొకరు పడకూడదని కోరుకొనే గొప్ప మనసు ఆకాశ్ టాండన్‌ది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చిన్నప్పుడు చదువు విషయంలో ఎన్నో కష్టాలు పడ్డారు. దీంతో తనలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదని వీధి బాలల కోసం 'పెహచాన్ - ది స్ట్రీట్ స్కూల్' అనే వినూత్న పాఠశాలను స్థాపించి ఓ నిశ్శబ్ద విప్లవాన్నే తీసుకొచ్చారు. దిల్లీ ఫుట్‌పాత్‌పై కేవలం ఐదుగురు వాలంటీర్లతో మొదలైన ఈ స్ట్రీట్ స్కూల్‌లో ప్రస్తుతం 10 సెంటర్లలో 1600 మంది చిన్నారులు ఉన్నారు. దాదాపు 5000 మందికి పైగా వీధిబాలల జీవితాల్లో అక్షరజ్యోతులు వెలిగించిందీ 'పెహచాన్' సంస్థ. బీటెక్ గ్రాడ్యుయేట్ అయిన ఆకాశ్ వృత్తిరీత్యా డిజిటల్ మార్కెటర్ కాగా ప్రవృత్తిపరంగా సామాజిక కార్యకర్త. 'పెహచాన్' ద్వారా విద్య, సాధికారత కల్పించే లక్ష్యంతో ఐఐటీ, ఐఐఎం వంటి ప్రఖ్యాత విద్యాసంస్థల నుంచి వచ్చిన వాళ్లతో పాఠాలు చెప్పిస్తున్నారు. పిల్లలకు కంప్యూటర్ కోర్సులూ, వెర్బల్ ఇంగ్లిష్, పాటలూ, వాయిద్య సంగీతమూ, చిత్ర లేఖనాలూ, యోగా ఇవన్నీ ఉచితంగా నేర్పిస్తున్నారు. ఆదివాసీ కుటుంబంలో పుట్టి ఆదికవి నన్నయ్య వర్సిటీకి వైస్ ఛాన్సలర్ స్థాయికి ఎదిగారు సాతుపాటి ప్రసన్న శ్రీ. బాపట్ల జిల్లా స్టూవర్టుపురంలో జన్మించిన ఈమె కుటుంబం ఉద్యోగరీత్యా విజయవాడలో స్థిరపడింది. ఉన్నత విద్య పూర్తయిన తర్వాత తిరుపతి పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో సహాయ ఆచార్యురాలుగా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత అంచలంచెలుగా ఆచార్యురాలిగా ఎదిగారు. విశాఖ ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఆచార్యురాలిగా 2 దశాబ్దాలకు పైగా పని చేశారు. గిరిజనుల జీవన స్థితిగతులు, భాషలపై చేసిన పరిశోధనలకు గుర్తింపుగా 2022లో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. 19 ఆదివాసీ భాషలకు అక్షరాలు రాసి అమెరికాలో ప్రతిష్ఠాత ఎన్‌డేంజరెడ్ పురస్కారాన్ని స్వీకరించారు. గ్రామీణ భారతావనికి అద్దంపట్టిన అక్షర యోధుడు, వ్యవసాయ రంగ సంక్షోభంపై కలమెత్తిన వీరుడు ఆయనే జయదీప్ హార్దికర్. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో జన్మించిన ఆయన విదర్భలోని రైతుల ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభంపై విస్తృతంగా రిపోర్టింగ్ చేసి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. దాదాపు 25 ఏళ్ల సుదీర్ఘ పాత్రికేయ జీవితంలో ఆయన అనేక వార్తాపత్రికల్లో పనిచేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారు. ప్రభుత్వాల నుంచి రైతులకు సాయం అందేందుకు కృషిచేశారు. ప్రఖ్యాత జర్నలిస్టు పి.సాయినాథ్ స్థాపించిన పీపుల్ ఆర్కైవ్ ఆఫ్ రూరల్ ఇండియా (%ూూా=×%)లో కీలక సభ్యుడిగా ఉన్నారు. రామ్‌రావ్: ది స్టోరీ ఆఫ్ ఇండియాస్ ఫార్మ్ క్రైసిస్, ఎ విలేజ్ అవైట్స్ డూమ్స్‌డే అనే పుస్తకాలను హార్దికర్ రచించారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకుని రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు-2025 ప్రదానోత్సవం గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుక హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో అట్టహాసంగా జరిగింది.

## తెరుచుకున్న శబరిమల అయ్యప్ప ఆలయం..

మొదటిపేజీ తరువాయి..

తలుపులు తెరిచి తొలి పూజలు నిర్వహించారు. దీంతో మండలం రోజుల పాటు జరిగే అయ్యప్ప దీక్షల పూజా కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. మండల పూజల సీజన్ సందర్భంగా శబరిమలకు వచ్చే భక్తుల కోసం కేరళ ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పటిష్ఠమైన చర్యలు తీసుకుంది. పంపా బేస్ నుంచి సన్నిధానం వరకు ట్రెక్కింగ్ మార్గంలో పలుచోట్ల తాత్కాలిక వైద్య కేంద్రాలు, ఆక్సిజన్ సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రొఫెసర్ల నుంచి పీజీ విద్యార్థుల వరకు వైద్య సిబ్బందిని 24 గంటలూ అందుబాటులో ఉంచారు. శబరిమల చరిత్రలోనే తొలిసారిగా పంపా, సన్నిధానం వద్ద ఆపరేషన్ థియేటర్లను కూడా ప్రారంభించారు. పథనంతిట్ట జనరల్ ఆసుపత్రిలో అత్యవసర కార్డియాలజీ సేవలను సిద్ధం చేశారు. తెలుగు, తమిళం, కన్నడ సహా పలు భాషల్లో సూచిక బోర్డులను ఏర్పాటు చేసి, భక్తులకు అవగాహన కల్పిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు 04735 203232 హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రకటించారు. యాత్రకు వచ్చే భక్తులు కొన్ని జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం సూచించింది. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తమ వైద్య రికార్డులను వెంట తెచ్చుకోవాలని తెలిపింది. కొండ ఎక్కేటప్పుడు నెమ్మదిగా, విశ్రాంతి తీసుకుంటూ ప్రయాణించాలని, ఛాతీ నొప్పి లేదా శ్వాస ఇబ్బందులు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని స్పష్టం చేసింది. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, పరిశుభ్రత పాటించాలని సూచించింది.

## ఫిరాయింపులపై నేడు సుప్రీంలో విచారణ

మొదటిపేజీ తరువాయి..

స్పీకర్‌కు అక్టోబర్ 31 వరకు సర్వోన్నత న్యాయస్థానం గడువు విధించిన విషయం తెలిసిందే. అయితే ఆ గడువు ముగియడంతో, మరో 8 వారాల సమయం కావాలని స్పీకర్ కార్యాలయం కోర్టును అభ్యర్థించింది. అసెంబ్లీ కార్యక్రమాలు, అంతర్జాతీయ సదస్సులు, విదేశీ పర్యటనల కారణంగా స్పీకర్ బిజీగా ఉన్నారని, అందుకే విచారణ పూర్తి చేయలేకపోయారని స్పీకర్ కార్యాలయం తన అభ్యర్థనలో పేర్కొంది. అయితే, స్పీకర్ ఉద్దేశపూర్వకంగానే విచారణలో జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఆ 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లన్నింటినీ కలిపి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ అంజారియాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించనుంది. ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి వంటి వారిని స్పీకర్ ఇంతవరకు విచారించలేదన్న అంశాన్ని బీఆర్ఎస్ ప్రస్తావించే అవకాశం ఉంది. ఈ నెల 24న సీజేఐ జస్టిస్ గవాయి పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ కేసుపై ఆయనే తుది నిర్ణయం తీసుకుంటారా? లేక మరో ధర్మాసనానికి బదిలీ చేస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## వణికిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

ఐదారు జిల్లాలు మినహాయించి రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఈ ఏడాది మాత్రం చలి తీవ్రత ఆరంభంలోనే ఎక్కువగా ఉంటున్నదని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఆ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలలోపే నమోదయ్యాయి. ముఖ్యంగా కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, రాజన్నసిరిసిల్ల, ఆదిలాబాద్ జిల్లాల్లో చాలా చోట్ల 10 నుంచి 8 డిగ్రీలకు పడిపోయాయి. హైదరాబాద్ సిటీలోనూ చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. అత్యల్పంగా హెచ్‌సీయూ వద్ద 11.8 డిగ్రీల మేర రాత్రి ఉష్ణోగ్రత రికార్డయింది. బీహెచ్ఈఎల్‌లో 12.5, రాజేంద్రనగర్ 12.9, గచ్చిబౌలిలో 13.3, వెస్ట్ మారేడుపల్లి 13.6, ఆదర్శనగర్ 12, శివరాంపల్లి 12.8, మచ్చబొల్లారం 14, కుత్బుల్లాపూర్‌లో 14 డిగ్రీల చొప్పున రాత్రి ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

# స్థానిక సంస్థల ఎన్నికలపై అనిశ్చితి

మొదటిపేజీ తరువాయి..

ప్రాధాన్యంగా తీసుకుని, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలను పరిశీలిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులు కారణంగా ఈ ఎన్నికలు వరుసగా వాయిదా పడుతున్న సంగతి తెలిసిందే. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న రిజర్వేషన్ల అంశం త్వరగా పరిష్కారం అయ్యేలా కనిపించకపోవడంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించినా పరిస్థితులు అనుకూలంగా మారలేదు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలతో వచ్చిన ఉత్సాహం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోల్లాసం నింపింది. ఈ విజయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పునరావృతం చేయాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలు జరగకపోవడంతో వేల కోట్లు విలువైన కేంద్ర నిధులు వాడుకోలేని పరిస్థితి నెలకొన్నది. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. అందుకే ఎన్నికల ద్వారా పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే కాకుండా, పార్టీ బలపరిచే అవకాశం కూడా కనిపిస్తున్నదని సర్కిల్‌లు భావిస్తున్నాయి. సెప్టెంబర్ 29న బీసీ రిజర్వేషన్లను 42 శాతంగా నిర్ణయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు హైకోర్టు, రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీఓ%-%9పై స్టే విధించడంతో పరిస్థితి మారిపోయింది. హైకోర్టు తీర్పులకు అనుగుణంగా ఎన్నికల నోటిఫికేషన్‌ను అదే రోజున సస్పెండ్ చేసింది. ఇప్పుడు కేబినెట్ నిర్ణయం అనంతరం కొత్త షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎన్నికల తేదీలను ప్రకటించే అధికారం రాష్ట్ర ఎన్నికల సంఘానిదే అయినప్పటికీ, పరిపాలనా ఆర్థిక విషయాల్లో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉ ఒటుంది. అందుకే రేపటి కేబినెట్ నిర్ణయమే స్థానిక ఎన్నికల ప్రక్రియకు 'ఫైనల్ కీ' కానుంది. ఈ నెల 17న జరిగే కేబినెట్‌లో స్థానిక ఎన్నికల నిర్వహణే ప్రధాన



అజెండాగా ఉండనుందని, బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులు, ప్రత్యామ్నాయ మార్గాలు, కోర్టుల సూచనలపై చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ మొదటి వారంలో జరిగే ప్రజా ప్రభుత్వ విజయోత్సవాలు, తెలంగాణ రైజింగ్ 2047 కార్యక్రమాల తరువాత ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలా? లేక ముందే షెడ్యూల్ ప్రకటించాలా? అనే విషయంపై కూడా కేబినెట్‌లోనే తుది నిర్ణయం వెలువడనుంది.

## ప్రభుత్వ వసతి గృహాల్లో వాటర్ హీటర్లు ఏర్పాటు చేసి దుప్పట్లు పంపిణీ చేయాలి

– ప్రభుత్వ జూనియర్ కళాశాల జనరల్ సెక్రెటరీ కీర్తన్



**సిర్పూర్(టి) నవంబర్ 17, ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురం భీం స్టడీ సెంటర్ హాల్ లో ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూని యన్ (పి.ఎస్.యూ)ఆధ్వర్యంలో విద్యార్థులసమస్యలపై చర్చ కార్య క్రమంనిర్వహించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్య క్రమానికి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. చలికాలం దృష్ట్యా అధికారులు తక్షణమే విద్యార్థుల కు దుప్పట్లు పంపిణీ చేసి,సోలార్ వాటర్ హీటర్ల ఏర్పాటు చేయాల ని,పాడైన కిటికీలు తలుపుల మర మ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహా లు సమస్యలకు నిలయాలు మారాయని అన్నారు.తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించా లని కోరారు.అనంతరం విద్యార్థు ల సమస్యలపై పోరాడడం కోసం ఆసిఫాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీని ఎన్ను కున్నారు.కళాశాల అధ్యక్షులు మడె మహేష్, ప్రధాన కార్యదర్శిగా యల్. కీర్తన్,ఉపాధ్యక్షులుగా తొడసం రవి, బి.సాయి చరణ్ సహాయ కార్యదర్శులు: పి.దీపక్, నితిన్,కోశాధికారులుగా అంజి, రత్నాకర్ సభ్యులుగా కర్పెత శివకుమార్,శేఖర్, పవన్ లను ఎన్నుకున్నారు.

## వాట్సాప్ ట్రేడింగ్ సైబర్ మోసం కేసులో పూణే అహ్మదాబాద్‌లో ఇద్దరు కీలక నిందితుల అరెస్టు

– రూ" 76.50 లక్షల పెట్టుబడి మోసం బట్టబయలు చేసిన కాగజ్నగర్ పోలీసులు

– ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడి యా సమావేశంలో వివరాలు వెల్లడించిన కాగజ్నగర్ డిఎస్పి వహీద్ ఉద్దీన్

**సిర్పూర్ (టి) నవంబర్ 16, ప్రజాజ్యోతి ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియోజకవర్గంలోని కాగజ్నగర్ డీఎస్పీ వహీద్ ఉద్దీన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పట్టణ పరిధిలో2025 మే22 నుం డి జూన్17 వరకు గుర్తు తెలియ ని మోసగాళ్లు టెలిగ్రామ్,వాట్సాప్ గ్రూపులో సృష్టించి పెట్టుబడును పెడితే అధిక లాభాలు వస్తాయని ఫేక్ ట్రేడింగ్ స్క్రీన్ షాట్లు తప్పు డు హామీలతో బాధితురాలిని నమ్మబలికి తప్పుదారి పట్టించి, వివిధ బ్యాంకు ఖాతాలకు మొ త్తంగా రూ. 76,50,000/- జమ చేయించారు. తరువాత మోస గాళ్లు బాధితురాలిని గ్రూపుల నుండి తొలగించి,మొత్తం గ్రూపు సమాచారాన్ని కూడా డిలీట్ చేసారు.ఈ ఘటనపై బాధితురాలు కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా,అట్టి ఫిర్యాదు మేరకు టౌన్ ఇన్స్పెక్టర్ కె.ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని అన్నారు. దర్యాప్తు లో బాగంగా ఏ 1, ఏ2లను ఇంతకు ముందే అరెస్ట్ చేయగా, వారి ఇచ్చిన వివరాల ఆధారంగా ఇతర నిందితులను గుర్తించామని అన్నారు.ఏ3) సంతోష్ కుశాల్ చంద్ తౌవర్ తండ్రి పేరు కుశాల్ చంద్ తౌవర్, వయసు 51 సం.లు, వృత్తి ప్రై వేట్ జాబ్ మరియు మెడికల్ షాప్ ( భైరవ్ అల్ ఫార్మసి, షాప్ నం. 365, శివాజీ నగర్, పూణే), నివాసం ఇ. నం. %జు% 7/2, అపార్ ఇండియా నగర్, బిబ్వేవాడి, పూణె సిటీ, మహారాష్ట్ర,ప్రస్తుతం అమిత్ అపార్ట్మెంట్, ఫ్లాట్ నం. 13, సర్వే నం. 16/1/16, ఆనంద్ హాస్పిటల్ లైన్ అంబేగాం, పథర్, పూణే,మహారాష్ట్ర,ఇతను బ్యాంక్ నందు లోన్ ఇప్పిస్తుంటాడుఅందు వల్ల బ్యాంక్ అకౌంటు హోల్డర్స్ తో పరిచయాలు ఎక్కువగావుండటం వల్ల వాళ్ళతో మాట్లాడి వారిని ఒప్పించడానికి మద్యవర్తిగా ఉం డి, హర్షత్ టపాడియా మరియు ధనాజీతో కలిసి సైబర్ మోసాలు చేయాలనే యత్నంలో పాల్గొన్న ట్లు, మేధా దేశ్‌పాండే పేరుతో అక్సిస్ బ్యాంక్‌లో ఖాతా తెరిపించి మోసపూరిత స్టాక్ ట్రేడింగ్ లావా దేవీలు జరిపినట్లుఒప్పుకున్నాడు. అతన్ని పూణేలో అరెస్ట్ చేసి,చట్ట పరమైనప్రక్రియల అనంతరం కాగ జ్‌నగర్‌కు తరలించామని అన్నా రు.ఏ4) పటేల్ దవల్ కుమార్ గం డాలాల్ తండ్రి పేరు.గండా లాల్ శంకర్ దాస్ పటేల్, వయసు: 24 సంవత్సరాలు,వృత్తి హోవెల్



సర్వీ స్ సెంటర్,ఎలక్ట్రీషియన్ పని, నివాసం: ఏ -511, రాధే గోవింద గ్యాలక్షి,ముందు గోవర్ధన గ్యాలక్షి బంగ్లా,శాల్బి హాస్పిటల్ దగ్గర , అహ్మదాబాద్ సిటీ, గుజరాత్ రాష్ట్రంమరో నిందితుడు పటేల్ దవల్ కుమార్ గండాలాల్ (24), ఎలక్ట్రీషియన్, నివాసం అహ్మదా బాద్.ఇతన్ని అహ్మదాబాద్‌లో పట్టుకుని కాగజ్‌నగర్‌కు తరలిం చామని ఇతను జయ్ పటేల్, అశోక్ కుమార్,జిగర్ పటేల్‌లతో కలిసి "సోమనాథ్ ఎంటర్‌ప్రైజెస్" పేరిట నకిలీ వ్యాపార పత్రాలు, ఫోటోలు సృష్టించి, ఆక్సిస్ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ మరియు బంధన్ బ్యాంక్ కరెంట్ అకౌంట్ తెరిపించి, వాటిని మోసపూరిత లావాదేవీల కోసం ఉపయోగించినట్లు ఒప్పు కున్నాడు.ఈముద్దాయిలను పట్టు కునేందుకు కాగజ్ నగర్ టౌన్ ఎస్ఐలు సుధాకర్,ప్రశాంత్ , యాదగిరి సిబ్బంది సంపత్, నౌషాద్,రవిచంద్ర మరియు పఠాన్ శమీనబీలను బృందాలుగా ఏర్పా టు చేసి పూణే మరియు అహ్మదా బాద్‌కు పంపించామని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృ షి చేసిన సీఐ,ఎస్ఐలను మరి యు పోలీస్ సిబ్బందిని డిఎస్పి వహీదోద్దీన్ అభినందించారు. టెలిగ్రామ్ వాట్సాప్ గ్రూప్ ట్రేడింగ్ గ్రూప్ లలో పెట్టుబడులు పెట్టించి నమ్మించి మోసం చేసిన ఈ నింది తుల పై సి.ఆర్ నెంబర్ :184/ 20 25 యు/సెక్ 318(4),338 బిఎన్ ఎస్ సెక్ 66 డి యాక్ట్ ప్రకారంకేసు నమోదు చేశామని అన్నారు. రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు.

## పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి బీసీ ప్రజలకు న్యాయం చేయాలి

మంచిర్యాలలో బీసీ జెఏసి ఆధ్వర్యంలో రన్ ఫర్ బీసీ జస్టిస్




**మంచిర్యాల, 16, నవంబర్ (ప్రజాజ్యోతి) :** పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి బీసీ ప్రజలకు న్యాయం చేయాలని మంచిర్యాలలో బీసీ జెఏసి నాయకులు డిమాండ్ చేశారు . బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కేంద్ర%ళి% లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాటశాల క్రీడా మైదానం నుంచి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ బీసీ జెస్టిస్ ను ఆదివారం నిర్వహించారు . ఈ సందర్భంగా బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కో - ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్, జాతీయబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీసీజేఏసీ జిల్లా నాయకులు డా. నిలకటేశ్వర్ గౌడ్ లు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు నిబంధనలకు అనుకూలంగా బీసీ రిజర్వేషన్లకు రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను తీసుకొని రావడం జరిగిందని, కానీ కొంతమంది అగ్రకుల నాయకులు బీసీల రిజర్వేషన్లను సహించలేక తెలంగాణ హైకోర్టుకు పోవడం జరిగింది. కావున బీసీలకు రావలసిన రిజర్వేషన్లను అడ్డుకోవడం మూలంగా స్థానిక సంస్థలలో బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ లు రాకుండా పోవడం వల్ల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం లో ఆందోళన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు . ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్ పైన చిత్తశుద్ధిగా వ్యవహరించాలని, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం , ముఖ్యంగా ఎన్డీఏ ప్రభుత్వానికి పెద్దన్న పాత్ర పోషిస్తున్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి మద్దతుగా పార్లమెంటులో చట్ట సవరణ చేసి, 9 షెడ్యూల్లో పెట్టి బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లను అందించాలని బీసీ జేఏసీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బీసీ ప్రజలు పార్లమెంట్ ముట్టడికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం , అఖిలపక్ష కమిటీని ఎన్డీఏ ప్రభుత్వం నడిపిస్తున్న బీసీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గరికి తీసుకుపోవాలని బీసీ జేఏసీ కోరడం జరిగిందని, దశాబ్దాల కాలంగా జరుగుతున్న బీసీ రిజర్వేషన్ పోరాటం తుది దశకు చేరిందని, ఈ పోరాటాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుర్తించాలని లేనిపక్షంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ప్రజలందరి చేత తెలంగాణ ఉద్యమ తరహాలో ఉద్యమాలను చేయడానికి బీసీ జేఏసీ సిద్ధంగా ఉందన్నారు . బీసీ జేఏసీ జిల్లా నాయకులు డా. రఘునందన్, ముకేశ్ గౌడ్, కర్రే లచ్చన్న కొండిళ్ల శ్రీనివాస్,కట్కోజుల రమణ , వైద్య భాస్కర్, దుర్గం రాజేశం గౌడ్, వేముల మల్లేష్, గుండు రాజన్న యోగనంద రావు, ఎండీ కలిమ్,బీసీ విద్యార్థి సంఘం నాయకులు పురెళ్ల నితీష్, బీసీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి అయిన పనులకు టెండర్లకు పిలిచిన టెండర్లను వెంటనే రద్దు చేయాలి

మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

**మంచిర్యాల, 16, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో పూర్తి అయిన పనులకు తిరిగి టెండర్లకు పిలవడం జరిగిందని, వెంటనే ఆ టెండర్లను వెంటనే రద్దు చేయాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు డిమాండ్ చేశారు.ఈ మేరకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు, అదేవిధంగా కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రాలను అందజేశారు. మంచిర్యాల కార్పొరేషన్ ఏర్పాటు అయినప్పటి నుంచి నియమ, నిబంధనలు అన్నీ కూడా పక్కకు పెట్టి ఇష్టానుసారంగా రాజకీయ జోక్యంతో వారి వ్యక్తులకు లబ్ది పొందే విధంగా, టెండర్ లేకుండా నాణ్యతలేని పనులు చేసుకుంటూ పనులు పూర్తయిన తర్వాత రాజకీయ ఒత్తిళ్లతో టెండర్లను పిలుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆ వినతి పత్రంలో ఆరోపించారు. ఈనెల 15న కొన్ని పనులకు టెండర్లను పిలవడం జరిగిందని, అదే రోజే టెండర్ లో పాల్గొనడానికి ఆఖరి రోజని, కానీ విచిత్రమైన ఏమిటంటే ఈ పనులన్నీ అనగా బైపాస్ రోడ్ లో ఉన్న ప్రైవేటు వెంచర్లో కేవలం మూడు ఇల్లు మాత్రమే ఉన్న ప్రైవేట్ వెంచర్ల వేయడం జరిగిందని, ఈ టెండర్లలో అవకతవకలు జరుగుతున్నాయి అనడానికి ఇది తాజా ఉదాహరణ అని ఆయన తెలిపారు. కేవలం ఐదు రోజుల సమయం ఇచ్చి పూర్తిగా అవినీతికి పాల్పడుతూ, వారు ఎంచుకున్న వ్యక్తులకే టెండర్ వచ్చే విధంగా చేయడం జరుగుతుందని, ఎప్పుడో మొదలుపెట్టి వాటిని పూర్తి చేయడం జరిగిందని, ప్రత్యేక అనుమతి తీసుకోలేదని, ఎమర్జెన్సీ పనులు కావని, పూర్తిగా వర్కులకు టెండర్లను పిలుస్తున్నారని ఆయన అన్నారు. ఈ విధంగా ప్రభుత్వ సొమ్మును ఇష్టానుసారంగా దుర్వినియోగం చేయడం చట్టరీత్య నేరమని, ఈ టెండర్లను వెంటనే రద్దుచేసి వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఈ పనులకు సంబంధించిన ఆధారాలను, వివిధ పత్రికలో పట్టించిన వాటిని జతపరుస్తున్నామని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు తెలిపారు. అధికారులు ఈ తప్పును సమర్ధించి ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఈ పనులకు కనుక పేమెంట్ చేసినట్లయితే భవిష్యత్తులో వీటిని అప్రూవ్ చేసిన ఇంజనీరింగ్ శాఖ, పేమెంట్ చేసిన అధికారులకు, అలాగే వారికి సహకరించిన



ఇతర అధికారులకు చట్టరీత్యా చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు వెంటనే తమ విన్నపానికి స్పందించి ఈ టెండర్లను రద్దు చేయాలని ఆయన కోరారు. మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు గారి ఆదేశానుసారం బి ఆర్ ఎస్ నాయకులు మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో పూర్తయిన పనుల టెండర్ లని వెంటనే రద్దు చేయాలని కలెక్టర్ కార్యాలయంలో ఎ.ఓ.రాజేశ్వర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గాదె సత్యం, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, మాజీ కౌన్సిలర్లు తోట తిరుపతి,ఎర్ల శంకర్,శ్రీపతి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసుల అవగాహన



**ఖానాపూర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలంటూ ఖానాపూర్ పోలీసులు పట్టణంలో అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రాహుల్ గైక్వాడ్ మహిళా ఎస్సై దూట జ్యోతిమనిలు ప్రజలకు పలు సూచనలు చేశారు సైకిల్ మోటార్లతో పాటు ఇతరత్రా కార్ హెవీ వెహికల్ నడిపేటప్పుడు రోడ్డుపైన రైట్, లెఫ్ట్ సూచనలతో అధిక వేగాన్ని నివారిస్తూ వాహనదారులతోపాటు ఎదుటి వ్యక్తులకు ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా ముసలుకోవాలని పోలీసులు ఆదేశించారు చట్టపరంగా డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా మైనార్టీ తీరని వ్యక్తులు వాహనం నడిపినట్లయితే చట్టరిత్య చర్యలు తీసుకోబడుతుందని ఎస్సైలు రాహుల్ గైక్వాడ్ జ్యోతిమణిలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు వాహనదారులు పాల్గొన్నారు.

## మందమర్రి కేంద్రంగా సిఐటియు మహాసభలు




**కోల్ బెల్ట్ (ఆర్కేపీ), నవంబర్ 16(ప్రజా జ్యోతి) :** రామకృష్ణాపూం "లోని సిఐటియు కార్యాలయంలో జరిగిన మందమర్రి బ్రాంచ్ కార్యకర్తల సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి,అల్లి రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను మందమర్రిలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. యూనియన్‌లు బలహీనపడితే కార్మిక సమస్యలు పెరుగుతాయని, ఐక్య పోరాటాల ద్వారానే పరిష్కారం సాధ్యమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను ఎదుర్కోవడానికి మహాసభలు దోహదపడతాయని, సింగరేణి సమస్యలపై కీలక తీర్మానాలు చేయనున్నట్టు పేర్కొన్నారు. యువ కార్మికులకు ప్రాధాన్యతనిస్తూ త్వరలో మందమర్రి బ్రాంచ్ కొత్త కమిటీ ఏర్పాటు చేయనున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ.ఐలయ్య అన్ని గనుల పిట్ సెక్రటరీలు బ్రాంచ్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## ఆలయ పున : ప్రతిష్టాపన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**నిర్మల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ దేవాలయం, మరియు పెద్ద పోచమ్మ దేవాలయాల పునః ప్రతిష్టాపన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కల రమణ రెడ్డి, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు, విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై అవగాహన

– రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించాలి






**నిర్మల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల సూచనల మేరకు ఈరోజు డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్లపై ప్రయాణిస్తున్న వాహన దారులకు, ప్రజలకు నిర్మల్ పోలీసులు తెలియజేస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు పాటిస్తూ, ఇతర వాహనదారుల నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాల నుండి మనలను మనం ఎలా కాపాడుకోవాలనే జాగ్రత్తల గురించి చాలా స్పష్టంగా తెలియ జేశారు.తప్పు దారిలో వచ్చే డ్రైవింగ్ వాహనాలను ముందుగానే గుర్తించాలని,మొబైల్ ఉపయోగించే డ్రైవర్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరిచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అంతే కాకుండా సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు పాటించాలని,ఎవరైనా వాహన దారులు అకస్మిక బ్రేకులు వేసినప్పుడు వారికి దూరంగా ఉండేందుకు అవసరమైన దూరం పాటించాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్. హెచ్. ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.


## సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

– సారు గమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** తరతరాల నుంచి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను నేటితరం తుచా తప్పక ఇంకా గ్రామాల్లో ఒక్కరూ కొనసాగించడం అభినందనీయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. తాతలు తండ్రుల నుంచి వస్తున్న ఆచారాలను సాంప్రదాయాలను మనం కొనసాగిస్తే భవిష్యత్తు తరాలు కూడా కొనసాగిస్తారని అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఖానాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతన సార్గమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గత శనివారం,ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన గ్రామ పండుగ అయిన సార గమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ పాల్గొని దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవత అయిన సార్గమ్మ ఆశీస్సులు పట్టణ ప్రజలందరిపై ఉండి సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలనీ ఆ దేవతను కోరుకున్నట్లు ఎమ్మెల్యేబొజ్జు తెలిపారు.

## ఉదయపు నడకలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఉద యపు నడకలో ప్రజా సమ స్యల్ని తెలుసుకుంటూ ఆదివా రం ఐదో వార్డులో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పర్యటించారు పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీ పరిస్థితులను సమీక్షించారు ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రజలు పలు సమస్యల్ని ఎమ్మెల్యే కు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వాడల పరిస్థితులను పూర్తిగా అవగతం చేసుకున్నానని తప్పకుండా ప్రతి వాడలో గల సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ముందుంటానని అన్నారు ఆయన వెంట ఆయన వెంటవెంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజుర సత్యం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ పరిమి లత సురేష్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ జన్నారపు శంకర్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా, తుమ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 50 సంవత్సరాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





**ఖానాపూర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 50 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది 1974,75 సంవత్సరపు బ్యాచ్ ఎస్ఎస్ స్సి విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల భవనంలో పాత జ్ఞాపకాలను నెమరేసుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు ఎక్కడెక్కడో స్థిరపడి పెండ్లిలు చేసుకొని ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొంది పిల్లల పెళ్లిళ్లతో పాటు తాతలు నానమ్మలు అమ్మమ్మలైనా తమకు విద్యాబోధించిన గురువులు కనబడటంతో ఆనంద భాష్పాలను రాల్చారు గురువులు పిసదయ్య ఆర్ విఠల్ దేవన్న నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కార్యాల వెంకటేశ్వర్లు చిలుకూరి విజేందర్ ఎల్ రాజన్న ఏనుగు అశోక్ రెడ్డి సాబిక్ చైతన్య చంద్రశేఖర్ అంకం నరహరి విద్యాసాగర్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంలో పెళ్లి..!

– హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):** వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాధాశ్రమంలో ఆదివారం జరిగిన వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. 2004 సంవత్సరం మాధవి అనే అమ్మాయి అనాధగా ఆశ్రమంలో చేరింది. ఈ క్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు అమ్మాయికి జటప్రోలు గోపులాపురం గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి తో వివాహం నిర్వహించారు. ఆదివారం అనాధాశ్రమంలో నిర్వహించిన ఈ వివాహానికి ముఖ్య అతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనాధలను చేరదీసి వారి బాగోగులు చూసుకుంటూ భవిష్యత్తు బాగును కోరి వివాహం జరిపిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే

– తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనాధాశ్రమానికి రూ .6 లక్షల విలువగల వాహన వితరణ

– ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అన్నదాశ్రమ నిర్వాహకులు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. చిట్యాల చేయూత అనాధాశ్రమానికి తమ తల్లిదండ్రులు సాయి రెడ్డి, వెంకటమ్మ జ్ఞాపకార్థం రూ 6 లక్షల విలువ గల వాహనాన్ని అందించారు. కన్నతల్లిదండ్రులను సరిగా చూసుకొని ఈరోజుల్లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆశ్రమానికి వాహనాన్ని అందించి ఎమ్మెల్యే తన గొప్ప మనసును చాటుకున్నారని చేయూత అనాధాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి వాపోయారు. చేయూత అనాధాశ్రమం నుంచి గ్రామాలలోని అనాధ వృద్ధులకు భోజనాన్ని అందించేందుకు ఈ వాహనాన్ని ఉపయోగించినట్లు నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. మానవత్వం గల ఇలాంటి గొప్ప నాయకులు కలకాలం ప్రజాసేవలోనే ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెలవు దినము అయిన డ్యూటీలో ఉన్న ఏవో ఏఈఓ

– పంట పొలాలను పరిశీలించిన
వ్యవసాయ మండల ఏవో చిన్న హుస్సేన్ ఏఈఓ రాధా





**కొల్లాపూర్ నవంబర్ 16 ప్రజా జ్యోతి.** చెన్నంపల్లి సోమశిల రామాపురం గ్రామ శివారులలో మొక్కజొన్న పంటలు వేసిన రైతుల భూములను పరిశీలించిన మండల ఏవో చిన్న హుస్సేన్. మొక్కజొన్న లేదా ఇతర పంటలు వేసి ఉండి రైతుల పొలాలను ఆదివారము రోజు ఉదయం 8 గంటలకు మోకాపైకి వెళ్లిన వ్యవసాయ అధికారులు. కొల్లాపూర్ మండల వ్యవసాయ అధికారి ఏవో చిన్న హుస్సేన్ మరియు ఏ.ఈ.ఓ రాధ మరియు ఇతర 8 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు భూమి యొక్క సర్వే నెంబర్ దగ్గరకు వచ్చి వారు సాగు చేసిన పంటను పరిశీలించిన అధికారులు రైతులతో కలిసి పొలాలను పరిశీలించారు. వ్యవసాయ రైతుల పేర్లు ధరణిలో లేకున్నా ఆన్లైన్లో చేయడానికి వీలు లేనప్పటికీ గవర్నమెంట్ వారు ఇలాంటి డాటాను నాన్ డిజిటల్ సైన్ లో అప్లై చేసుకోవడానికి కేవలంఈ ఒక్కరోజు సమయం మాత్రం గవర్నమెంట్ ఇచ్చినది. రైతు భూములను సర్వేలు చేసి వారి దగ్గర ఉన్న డాక్యుమెంట్స్ తీసుకొని ఆన్లైన్ ఆపిల్ చేస్తున్నాము ఈరోజు సెలవు దినం అయినా రైతులను ఉద్దేశించి ఫీల్డ్ మోకాపైకి వెళ్లి రైతు భూములను సర్వే లో వీళ్ళు విజిట్ చేసి పంట నమోదు చేసిన వారికి 24 గంటల తర్వాత ఆన్లైన్లో అప్డేట్ అవుతుంది రైతులు గవర్నమెంట్ మద్దతు ధరకు మొక్కజొన్న పంటను అమ్ముకోవచ్చు అని మండల ఏఓ చిన్న హుస్సేన్ యాదవ్ రైతులకు సందర్శించారు. కార్యక్రమంలో రాముడు లతీఫ్ సుధారాణి సలేశ్వరం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నంబావి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి







**చిన్నంబావి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని బీఆర్ఎస్ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన ఆ కష్టంలో వారికి తోడుగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన చిన్నంబావి మండల పరిధిలోని పలు గ్రామాలను సందర్శించి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. గడ్డ బసాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ రెడ్డి రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, వారి ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తదుపరి బెక్కెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విష్ణుని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన వెంకటస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని మరోసారి స్పష్టం చేశారు.

# కాలం చెరపలేనిది కమ్యూనిస్టు చరిత్ర

– సమాజ మార్పు కోసమే పోరాటం ఎమ్మెల్సీ సత్యం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):** దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ.అంతరాలు లేని సమాజం కోసం పోరాడుతోందని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల ప్రచార జాత ఆదివారం మఖ్తల్ పట్టణంకి చేరుకొంది. సిపిఐ నారాయణపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలమాలలు కూడలి వేసిన బస్టాండ్ సమీపంలో కళా ప్రదర్శన నిర్వహించి బస్సు జాతకు ఘనస్వాగతం పలికారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి.నర్సింహులు అధ్యక్షతన సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ బిజెపి దేశ సంపదను ఆదాని అంబానీలకు కట్టబెడుతూ సమాజంలో ఆర్థిక సమాన తలను మరింత పెంచుతుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తుందన్నారు. మతపరమైన చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందుతుందని దీనికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. సమాజంలో అంతరాలు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ మాట్లాడుతూ ఈ నారాయణపేట జిల్లా వలస కరువుకాటలతో అల్లాడుతున్నది. జిల్లాగా సాగునీటి ప్రాజెక్టులు సంతృప్తితో ఉన్నాయి పరిపాలిస్తున్న పాలకుడు ఈ ప్రాంతాన్ని వెనుకబడి చేసినారు ప్రజలు ఇకనైనా మేలుకొని ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న పోరాటాలకు రావాలని అభివృద్ధి దశ నడపెందుకు ప్రజలందరూ తోడుపడాలని. కమ్యూనిస్టు పార్టీ ఏమిచ్చిందని కొందరు. ప్రశ్నిస్తుంటారని ప్రజలకు ప్రశ్నించటం, పోరాడటం పరిష్కారం సాధించటం నేర్పింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఎవరికి కష్టం వచ్చినా అన్యాయం జరిగిన వారి పక్షాన నిలబడి సిపిఐ పోరాడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ని బలోపేతం చేయాలన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే వందేళ్ళ ముగింపు ఉత్సవాల్లో పార్టీ శ్రేణులు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి నరసింహులు నారాయణపేట జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.సంతోష్,వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్,వెంకటయ్య. అబ్రహం భరత్ నరసింహ శెట్టి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చెన్నయ్య శివప్ప,సరోజమ్మ నారాయణమ్మ,అంజి,కొండన్న,పార్టీ మీది నరసింహ,నాగరాజు,మల్లేష్,మత్స్య కార్మిక సంఘం పంచదేవుపాడు గ్రామం రంగప్ప యాదవ్,మల్లేష్,యాదవ్,కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసం పోరాడేదే జర్నలిజం

- జర్నలిస్టులకు 15వేల వేతనాలు ఇవ్వాలి
- జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి
- జర్నలిస్టులకు కార్పొరేట్ విద్య వైద్యంను ఉచితంగా అందించాలి
- జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలి
- జర్నలిస్టు అంటే నిరంతర శ్రామికుడు ప్రజల శ్రేయోభిలాషి
- బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్








**కొల్లాపూర్ నవంబర్ 16 ప్రజా జ్యోతి.** ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్న ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ప్రెస్ డే జాతీయ పత్రిక దినోత్సవ%శీ% శుభాకాంక్షలు తెలిపిన బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.మండల స్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులకు ప్రతి నెల 15 వేల గౌరవ వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే రిపోర్టులందరికీ కార్పొరేట్ స్కూల్స్, హాస్పటలల్లో విద్య,వైద్యాన్ని ఉచితంగా అందించాలి ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి,ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము మంత్రి పోవులెట్టి శ్రీనివాసరెడ్డి విలేకరులపై దృష్టి పెట్టాలి ప్రజా సమస్యలపై అధికార పాలకులపై వార్తలు రాసే క్రమంలో జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయన్నారు జర్నలిస్టులపై దాడులు అరికట్టడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలన్నారు. జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఉంటేనే జర్నలిస్టు లేకుంటే జర్నలిస్టు కాదా అనే సందేహాలకు విరామం పెట్టండి జర్నలిస్టుగా ఏ సమస్త పత్రికలో పనిచేసిన ఆ పత్రిక ఆర్ఎన్ఐ తో ముడిపడి కేంద్రం పర్మిషన్తో కూడి ఉన్న పత్రిక పనిచేస్తున్న జర్నలిస్టు ఆ సంస్థ నుండి ఐడి కార్డు ఉన్న ప్రతి జర్నలిస్టు భారత రాజ్యాంగబద్ధంగా వారికి పర్మిషన్ ఉన్నట్లే. జర్నలిస్టు ఉదయం లేసి ఇంటి దగ్గర పెళ్ళాం బిడ్డలకి తిండి తిప్పలు లేకపోయినా ప్రజల కష్టాల పైన వార్తా ప్రభుత్వాలకు తెలియపరచాల అనే తపనతో బండిలో పెట్రోల్ లేకపోయినా అప్పో చేసి బండ్లో పెట్రోల్ పోసుకొని వార్తలు సేకరించడానికి మండల గ్రామాలు తిరిగి సాయంకాలము ఇంటికి చేరుకుంటారు ఈ విషయాన్ని సమాజములో ఉన్న మేధావులు ప్రజా ప్రతినిధులు వ్యాపారవేతలు అధికారులు అర్థం చేసుకోవాలి.జర్నలిస్టు అంటే జపించేవాడు కాదు ప్రజల మనిషి జనహితుడు సమాజం గుర్తించుకోవాలి 30 సం కిందట జర్నలిస్టు అని అంటే వ్యవస్థలో జరుగుతున్న వాటిపైన సమాచారం ప్రభుత్వాలకు అందించడానికి వారు పడిన కష్టాలు ఒడిదుడుకులు ఎన్నో ఎదురుతున్నారు నాటి నుండి నేటి వరకు వ్యవస్థలలో నలుగురిలో నలిగిపోతున్న నాలుగు స్తంభం విలేఖరి సొసైటీలో ఉన్నది ఉన్నట్లుగా రాస్తే రిమార్కులు ఒకవేళ అధికారులకు ప్రజా ప్రతినిధుల కు వత్తాసుగా పలికి చెక్కభజన వార్తలు రాస్తే రీమార్కులు ఇలా ఎన్నో అవమానాలు ఎదుర్కొని కుటుంబ పోషణ భారం పైన పడి అక్కడ కుటుంబాన్ని ఎదుర్కొంటూ ఇక్కడ సొసైటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలు ఎదుర్కొని వార్తలు సేకరించి ప్రభుత్వానికి ప్రజలకు చేరదీసే పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుకు. చివరికి వీళ్లకు చేసే మర్యాద టి బిస్కెట్ సమోసాతో బ్రేకప్ లు మీటింగులు ఇది సొసైటీలో విలేకరులకు ఉన్న గౌరవ వేతనం ప్రభుత్వ పరంగా గాని పత్రిక సమస్త పరంగా గాని ఒక్క రూపాయి జీతం లేకున్నా వాళ్లు సొసైటీలో జరుగుతున్న వాటిపైన వర్ణించి రాసి వార్తలను ప్రభుత్వానికి చేరదీసిన జర్నలిస్టులను వ్యవస్థలో వార్తలు రాయించుకున్న యజమానులే మళ్లీ విమర్శలు చేస్తూ ఉంటారు. అవనీతి అక్రమాలు బయట పెడితే అత్యలు బెదిరింపులు కేసులు ప్రభుత్వము గాడి తప్పితే ప్రభుత్వం పైన ప్రశ్నించే హక్కు ప్రజల తరపున బాధ్యత జర్నలిస్టులకు మాత్రమే ఉంటుంది భారత రాజ్యాంగం ప్రకారం వారికిఆ హక్కు కల్పించింది ప్రతి జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు కల్పించాలి బిసి చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్.

# కళ్యాణం సామూహిక.. వివాహాల రమణీయం

– 65 జంటలు ఒకటైన వేల
– ఆశీర్వదించిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దంపతులు
– సామూహిక వివాహాలు జరిపించిన అప్ప శివకు అభినందనలు



**నాగర్ కర్నూల్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలో మున్సిపల్ కౌన్సిలర్ అప్ప శివ ఆధ్వర్యంలో 65 జంటలకు సామూహిక వివాహాలు వేద మంత్రాల మధ్య రమనీయంగా కమనీయంగా ఆదివారం జరిపించారు. ఈ సామూహిక వివాహాలకు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 65 జంటలకు సొంత ఖర్చుతో.. బంగారం మెట్టలు ఇచ్చి పట్టు వస్త్రాలతో పాటు సామాన్లు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్, ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ మాధవరెడ్డి,మార్కెట్ చైర్మన్ అంతటి శివ,మాజీ మున్సిపల్ చైర్మన్ కే తులసీరామ్, అచ్చంపేట మున్సిపల్ కౌన్సిలర్లు, సామూహిక వివాహాల దాత అప్ప శివ కుటుంబ సభ్యులు,మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్, పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకున్న ప్రిన్స్ మహేష్ సోదరి



**అచ్చంపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా రంగాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రాన్ని సినీ హీరో మహేష్ బాబు సోదరి ఆలయం వద్ద దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించారు. మహేష్ బాబు సోదరి వెంట కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దట్టమైన అడవుల్లో ఉమామహేశ్వర క్షేత్రం ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నదని ఆమె ప్రశంసించారు.

# బీసీలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం అమలు చేయాలి

– రిజర్వేషన్లు ఎవరి బిక్ష కాదు బీసీల జన్మ హక్కు
– బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ పరంగా కల్పించాలి
– బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ
– కల్వకుర్తిలో పెద్దఎత్తున బీసీల న్యాయ సాధన దీక్ష



**కల్వకుర్తి నవంబర్ 16( ప్రజా జ్యోతి ):** బీసీలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ,బీసీ సంక్షేమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ ప్రజాపతి, లు బీసీల న్యాయ సాధన దీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీల న్యాయ సాధన దీక్షకు కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్,బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్,కల్వకుర్తి బీసీ సంఘాల జేఏసీ నాయకులు సదానందంగౌడ్, మేకల రాజేందర్,లతో పాటు పలు విద్యార్థి సంఘాల నాయకులు,వివిధ కళాశాలల విద్యార్థులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లకు పార్టీ పరంగా కాకుండా రాజ్యాంగ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎవరి బిక్ష కాదని అది బీసీల జన్మహక్కు అని రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న 42 శాతం బీసీ బిల్లును తక్షణమే ఆమోదించాలని అన్నారు.న్యాయబద్ధంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని లేనిపక్షంలో బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బీసీ సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చుక్కాపురం అనిల్,బీసీ విద్యార్థి సంఘం కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు రాజు,నాయకులు గడ్డమీద వెంకటయ్య,దారమోని గణేష్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా విద్యుత్ మరమ్మత్తు పనులు



**ఏటూర్ నాగారం నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా విద్యుత్ లైన్ విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడడంతో మంత్రివర్యులు దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లి. సీతక్క ఆదేశాల మేరకు మండల పార్టీ నాయకుల సహకారంతో ఏటూరునాగారం మండలకేంద్రంలోని 1వ 10వ 12వ వార్డుల పరిధిలోని ఓడగూడెం, పద్మశాలి వాడ, మసనపల్లి ,కాపువాడలలో గత కొన్నేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో విద్యుత్ శాఖ ఏ ఈ.అశోక్ దృష్టికి తీసుకెళ్లి కాంగ్రెస్ మండలపార్టీ నాయకుడు రంజిత్ కుమార్. దగ్గరుండి మరి విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులు ముమ్మరంగా చేయించడం జరిగింది. ఆయన సేవలను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు గంపల శివకుమార్. పడిదల హనుమంతు. మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోండి

**- త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం - ప్రబోధా సేవ సమితి కమిటీ సభ్యులు**





**నడికుడ నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా నడికుడ మండలం వరికోలు నార్లాపూర్ గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని సర్వ మానవాళికి సంబంధించిన జ్ఞానం భగవద్గీత లో ఉందన్నారు. సర్వ మతాలకు సమన్వయపరిచే త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలను అందరూ చదివి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవాలని పేర్కొన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత లోని అంశాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవడంతో పాటు వాటిని అనుసరించాలని కోరారు. భగవద్గీత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, శ్రీరామోజు రమేష్ చారి, దాసరి గోపికృష్ణ, ఎలగం రామస్వామి,కండె కుమారస్వామి,రావుల రాహుల్ చారి, శ్రీ రామోజు అభిరామ్ చారి, శ్రీ రామోజు సిద్ధార్థ్ చారి, బోయినపల్లి సంతోష్, బాణాల రవీందర్, శ్రీదేవి, నక్షత్ర, సరిత, చంద్రమ్మ, జ్యోతి, ప్రియాంక, రాధిక, సుమలత, ఆశ్రిత, అద్వితీయ, జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్‌లో 5025 కేసులు పరిస్కారం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16, (ప్రజాజ్యోతి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 5025 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 89 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1011, ఈ పెట్టి కేసులు -1281, డ్రంకెన్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ చట్టం కేసులు-2533, సైబర్ కేసులు -200 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 89,43,506 రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నాల్గవ క్రీడా పాఠశాల ప్రారంభం

**- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి**
**- క్రీడలు మానసిక,శారీరక ధృఢత్వాన్ని పెంచుకోవాలి**
**- ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యేలు శ్రీహరి, నాయిని, నాగరాజు**






**హనుమకొండ 16 నవంబర్ (ప్రజాజ్యోతి) :** హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో4వ క్రీడా పాఠశాలను ప్రారంభించిన మంత్రి శ్రీహరి, పాల్గొన్న ఎమ్మెల్యేలు కడియం, నాయిని, నాగరాజు తెలంగాణ క్రీడా ప్రాధికారత సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ లో 4వ క్రీడా పాఠశాలను ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మత్య, క్రీడా మరియు యువజన సర్వీసులు, పశు సంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ వాకటి శ్రీహరి , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనరెడ్డి తొ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం మంత్రివర్యులు శ్రీ వాకటి శ్రీహరి గారిని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఘనంగా శాలువాతో సన్మానించారు. తదనంతరం ములుగు రోడ్ లోని విజయ డైరీ యూనిట్ను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు.అదేవిధంగా హన్మకొండ ఐ డి ఓ సి ప్రాంగణంలోని విజయ డైరీ షాప్ను రిబ్బన్ కట్ చేసే ప్రారంభించిన మంత్రి శ్రీహరి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రేపల్లె రంగనాథ్ జన్మదిన సందర్భంగా వారి నివాసానికి ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ.. క్రీడారంగ బలోపేతంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఓరుగల్లులో క్రీడారంగ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వర్ధన్నపేట నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలని కోరగా మంజూరు చేస్తానని మంత్రి చెప్పారని, మంత్రి శ్రీహరికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపు తున్నానని ఎమ్మెల్యే అన్నారు.తాను చిన్నప్పుడు ఇదే స్టేడియంలో హాకీ ఆడే వాడినని, స్టేడియం కి వస్తే తన బాల్య జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని, వరంగల్ నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఎన్నో పథకాలు సాధించారని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు మానసిక, శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే అన్నారు.నేటి సమాజంలోని యువత చెడు వ్యసనాలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ విద్య, క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు.పారా అథ్లెట్ దీప్తి జీవాంజీకి 500 గజాల స్థలం వెంటనే కేటాయించి క్రీడాకారులను ప్రోత్సహించేలా చూడాలని మంత్రి వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, రాష్ట్ర క్రీడల శాఖ విసి అండ్ ఎం డి సుమ బాలదేవి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఇతర క్రీడా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడా పాఠశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి శ్రీహరితో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభోత్సవంలో కుడా చైర్మన్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి) :** పాఠశాల విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం హనుమకొండ జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్‌ను మంజూరు చేసిన సందర్భంగా తాత్కాలికంగా హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ స్కూల్ ను పశుసంవర్ధక, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర క్రీడల సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం జెఎన్ఎస్‌లోని బాలుర హాస్టల్‌లో విద్యార్థులకు సరిపడా రూమ్స్, టాయిలెట్స్, వాటర్ ఫెసిలిటి, బెడ్స్ వంటి సౌకర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల శివారులో కుడా కి చెందిన 20ఎకరాల భూమిలో స్పోర్ట్స్ స్కూల్ శాశ్వత బిల్డింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రికి వివరించారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కే.ఆర్.నాగరాజు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గార్లు మరియు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, బల్దియా కమిషనర్, మేయర్ శ్రీమతి చాహత్ బాజపేయ్, గుండు సుధారాణి గార్లు, కమిటీ సభ్యులు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, హనుమకొండ డివై ఎస్ వో అశోక్ కుమార్, వెంకటేశ్వర్ రావు, రవి కుమార్, జిమ్నాస్టిక్ కోచ్ దేవిక, రెజ్లింగ్ కోచ్ జైపాల్‌లు పాల్గొన్నారు. 2025-2026 సంవత్సరానికి గాను 40మంది బాలురు 40మంది బాలికలను కౌన్సిలింగ్ ద్వారా ఎంపిక చేసి 11 క్రీడలైన అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్, రేజ్లింగ్, హ్యాండ్ బాల్, వాలిబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, టెన్నిస్, క్రికెట్ క్రీడల్లో శిక్షణ ఇస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# చేపల ఉత్పత్తిలో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్

**- చేప పిల్లలు, రొయ్యల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తాం**
**- మత్స్య కారుల సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం**
**- మంత్రి వాకిటి శ్రీహరి**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి) :** మత్స్యకారుల సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అబివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లో శాసన సభ్యులు కడియం శ్రీహరి,రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయికుమార్, రాష్ట్ర తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ బొర్రాజ్ఞానేశ్వర్,తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మత్స శాఖ సంచాలకులు నిఖిల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, లతో కలసి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై 12 లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. మత్స్య కారుల సంక్షేమమే ధ్యేయంగా ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల చెరువుల్లో 84 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలు వదలేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా ఉండేలా చెరువుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మత్స్య సంపద మరింత అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మత్స్య శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.123 కోట్లు కేటాయించారని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో చేప పిల్లల, రొయ్యల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తామని చేస్తానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో మత్స్య పరిశ్రమపై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ధర్మసాగర్ చెరువు రిజర్వాయర్ లా కాకుండా పర్యాటక కేంద్రంగా చేపల రకాలను బట్టి ఏ చేపలను ఏ నిష్పత్తిలో విడుదల చేయాలో అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రొయ్య పిల్లల పెంపకానికి కృషి చేస్తామని, మత్స్యకారులు జీవితాలు బాగుపడేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మత్స్యకారులు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని, పిల్లలలకు మంచి విద్యాబుద్ధులు చెప్పించాలని సూచించారు. విద్యతోనే మంచి స్థాయికి చేరుకుంటామని అన్నారు.చేప పిల్లల పంపిణీ పారదర్శకంగా జరిగేలా ఏ చేప దాని సైజ్ అవి ఎన్ని చేప పిల్లలు అని తెలిపేలా చెరువుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మత్స్య సంపదపై రాష్ట్రంలో 5 లక్షల మంది మత్స్య కారుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారి అభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు చెప్పారు. చేపల ఉత్పత్తి కేంద్రాలు గణనీయంగా పెంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక సదుపాయాలతో ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మత్స్య కారులకు కోటి 40 లక్షలతో బీమా ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. మత్స్య కార సహకార సంఘాల్లో మత్స్యకారులకు సభ్యత్వం కల్పిస్తామని అన్నారు. మత్స్య కారులకు చేపల విక్రయానికి మొబైల్ వాహనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్ రిజర్వాయర్లో రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా చేప పిల్లల విడుదల కార్యక్రమం ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సాగునీటి పారుదల శాఖ అధికారులు తూముల ద్వారా నీళ్లు వదిలిపెట్టినపుడు చిన్న చిన్న చేప పిల్లలు అన్ని కూడా కొట్టుకపోతున్నాయి. తద్వారా వారికి రావాల్సిన దిగుబడి రావడం లేదన్నారు. కాబట్టి సాగునీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే ఐరన్ తో చేసిన గ్రిల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. మత్స్య సహకార సంఘంలో 560 మంది వరకు సభ్యులు ఉన్నారని, ఇంకా 160 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. సంఘంలో సభ్యత్వ అర్హతల ప్రకారం ఒక చెరువు విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని ఇవ్వాలన్నారు. మత్స్యకారులు ప్రమాదవశాత్తు చనిపోతే ఎవరికైతే సభ్యత్వం ఉన్నదో వాళ్లకు ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. చేపల ఉత్పత్తి లో దేవాదుల ఎత్తిపోతల పథకం కింద 7 రిజర్వాయర్లు ఉన్నాయని, దాదాపు 7 రిజర్వాయర్ లో కూడా 365 రోజులు నీళ్లుంటాయి.. చేపల పెంపకానికి ఇవన్నీ చాలా అనువైన రిజర్వాయర్లు అని, ఒక్కొక్క రిజర్వాయర్లో 12 లక్షలు, పెంచే అవకాశం ఉందన్నారు. రెండు రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపక కేంద్రాలను మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాలకు, ముదిరాజ్ కుటుంబాలకు, గంగపుత్ర కుటుంబాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్లో రూ. 123 కోట్ల రూపాయలను కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా ఒక అద్భుతమైనటువంటి స్వర్ణ యుగాన్ని ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ సంచాలకులు నిఖిల మాట్లాడుతూ వ్యాప్తంగా 122 కోట్లతో 26వేలకు పైగా చేప పిల్లల్ని ఆమని దీని ద్వారా వదులుతున్నామని దీని ద్వారా నాలుగు నుండి ఐదు లక్షల మంది మస్య కుటుంబాలకు ఆదాయం చేగురుతుందన్నారు. చేపల పిల్లలను చెరువులో అధికారులు వదిలే సమయంలో సమయంలో సొసైటీ సభ్యులు చేపల సైజు, సంఖ్యను పరిశీలించాలన్నారు. తదుపరి ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో 830 చెరువులు కుంటలు ఉన్నాయని అన్నారు. చెరువుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని మొదలుపెట్టామని పేర్కొన్నారు. మనకున్న అన్ని చెరువులలో ధర్మసాగర్ రిజర్వాయర్ అత్యంత పెద్దదని, ఈరోజు చెరువులో 12 లక్షల చేప పిల్లల్ని వదులుతున్నామన్నారు. దానికి సుమారుగా రూ.25 లక్షలు వరకు ఖర్చు పెడుతున్నామని అన్నారు. ఇదే ధర్మసాగర్ చెరువులో గతేడాది 6 లక్షల చేప పిల్లలని వదలాగా 250 టన్నుల వరకు దిగుబడి వచ్చిందని, దాని ద్వారా రూ. 25-30 లక్షల వరకు మత్స్యకారులు ఆదాయం పొందారని తెలిపారు. మత్స్యకారులు, ఇరిగేషన్ అధికారులు చెరువులో నీటి సామర్థ్యం ఎక్కువగా ఉన్నప్పుడు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, డీడి హనుమంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, చీఫ్ ప్రొమోటర్ మల్లేశం, సోమయ్య,తహశీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్ మత్స్య సహకార సంఘాల సభ్యులు, ,తదితరులు పాల్గొన్నారు.

## ఊకల్లు పల్లె దవాఖానకు ఫర్నిచర్ అందించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 16 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఊక్కలు గ్రామంలో శనివారం పల్లె దవాఖానా సిబ్బంది వినతి మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి పల్లె దవాకర్లకు 6 కుర్చీలు 1 టేబుల్ ను అందించారు. సిబ్బంది ఆయనకు ఫర్నిచర్ అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో డిఆర్ఎస్ ముఖ్య నాయకులు గిద్దె భారతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆమె ఇంటికి వెళ్లి అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకొని తొందరగా రికవరీ కావడానికి మంచి మందులను వాడాలని సూచించారు. ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం రాయపర్తి చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, కృష్ణ మూర్తి పూజారి ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, చందు లక్ష్మన్, స్థానిక నాయకులు అయిన ఉపేందర్ రెడ్డి, పాము మనోహర్, సదా శ్రీనివాస్, పోలేపక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదు**
**- టీఎస్ జేయు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం**
**- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**
**- టి.ఎస్.జే.యు ఆధ్వర్యంలో ఉచిత వైద్య, నేత్ర పరీక్ష మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు**





**వరంగల్ సిటీ, నవంబర్ 16(ప్రజాజ్యోతి) :** సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, జర్నలిస్టుల స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఆదివారం నగరంలోని 22వ డివిజన్ పరిధి వాసవి కాలనీలో గల ఇన్నర్ వీల్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని (నేషనల్ ప్రెస్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య, నేత్ర పరీక్ష మరియు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టి.ఎస్.జే.యు) వరంగల్ జిల్లా బాధ్యులకు అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా స్వేచ్ఛకు, పరిధికి భంగం కలిగించేలా ఎవరూ కూడా ప్రవర్తించకూడదని అన్నారు. అలాగే సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికి తీసి సమాజాభివృద్ధికి ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టు వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. వృత్తి బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ జర్నలిస్టులందరికీ నేషనల్ ప్రెస్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎస్ జేయు వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కందికొండ మోహన్, ఆవునూరి కుమారస్వామి మాట్లాడుతూ టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి అనిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో టీఎస్ జేయు అన్నివేళలా ముందుంటుందని, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్లకు అతీతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జర్నలిస్టులందరికీ టీఎస్ జేయు పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలి స్టులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బీజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ షుకూర్, ఏజే మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ రమేశ్, ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు, వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గజ్జె గోవర్ధన్, టీఎస్ జె యు రాష్ట్ర నాయకులు నాగరాజు, నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, గంగరాజు, కృష్ణ, కోశాధికారి సత్యం, కార్యవర్గ సభ్యులు అవినాష్, శ్రీహరి, సురేష్, రాజు, అశోక్, డా.దయాకర్ వైద్య బృందం, ఎంజీఎం బ్లడ్ బ్యాంకు సిబ్బంది, శరత్ ఐ హాస్పిటల్ సిబ్బంది మరియు జర్నలిస్టులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు

**- మృతుడి కుటుంబ సభ్యులకు ఓదార్పు**
**- రాష్ట్ర కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య**



**ఏటూర్ నాగారం నవంబర్ 16 ప్రజాజ్యోతి :** అధైర్య పడవద్దు అంటూ మృతుడు కుటుంబ సభ్యులను ఆదివారం మండలంలోని, రోహీర్ గ్రామానికి చెందిన డొంగిరి నరేష్ ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పరామర్శించి,మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న,మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మండల నాయకులు గంపల శివకుమార్ .మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,మండల యూత్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముస్తఫా,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్ శ్రావణ్,రిజ్వాన్,గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య, జోడే నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా వాటర్ ట్యాంకులు

### ప్రజల డబ్బు వృథా

మునగాల అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):
గ్రామాల అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయులు ఖర్చు పెట్టి నిర్మించిన వాటర్ ట్యాంకులు ఇప్పుడు నిరుపయోగంగా నిలిచిపోయాయి. చాలాచోట్ల ఇవి ఏళ్లుగా ఒక్క చుక్క నీళ్లు కూడా ఎక్కించకుండానే పాడైపోతున్నాయి. ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించినా, సరైన నిర్వహణ లేకపోవడం, పంచాయతీల నిర్లక్ష్యం, విద్యుత్ బిల్లుల సమస్య, పైపులైన్ రచనలో లోపాలు ఇవన్నీ కలిసి ఈ ట్యాంకులను 'కనిపించే అభివృద్ధి'గా మార్చేశాయి. మండలంలోని పలు గ్రామాల్లో పరిస్థితి ఇదే. ఎత్తైన



ప్రదేశాల్లో నిర్మించిన ట్యాంకులు మరమ్మతులు చేయకపోవడంతో చీలికలు వస్తున్నాయి. కొన్నిచోట్ల ఇంజనీరింగ్ లోపాల వల్ల ప్రారంభం నుంచే ఇవి పనిచేయలేదు. స్వచ్ఛమైన నీరు అందాలనే ఆశతో ప్రజలు ఎదురు చూశారు. కానీ అధికారులు ఆ పనిని సక్రమంగా పర్యవేక్షించకపోవడంతో, కోట్ల రూపాయల ప్రజాధనం వృథాగా మారింది. ట్యాంక్ కట్టారు కానీ ఎన్నడూ పని చేయలేదు. ఎవరిని అడిగినా బాధ్యతగా పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అధికారులు ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను ఎలా వినియోగిస్తున్నారో పారదర్శకంగా తెలియజేయాలని, పనులు పూర్తి అయిన తర్వాత పర్యవేక్షణ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పరిష్కరించి, ట్యాంకులను ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులకు కోరుకుంటున్నారు.

## వెంపటి లో ఘనంగా పడిపూజ మహోత్సవం

తుంగతుర్తి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని వెంపటి గ్రామం ఆదివారం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది. గురు స్వామి రచ్చ చంద్రమౌళి ఆధ్వర్యంలో..అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని రకరకాల





పూలతో,పండ్లతో అలంకరించారు. గ్రామమంతా భక్తి భావంతో, అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. వందల సంఖ్యలో అయ్యప్ప స్వాములు పూజకు హాజరై అయ్యప్ప స్వామికి భజనలతో కీర్తనలతో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు చిర్ర దామోదర్, దేవరపు రమేష్,మురళి, చిర్ర నరేష్, సంపత్, వీరయ్య, వరుణ్, శ్రీనివాస్, శివ స్వాములు రేగటి లింగయ్య, నరసయ్య వేణు, సాంబయ్య, శంకర్, మల్లయ్య, వెంకన్న, అంజయ్య, మహేష్, పుల్లూరు వెంకన్న, వెంకన్న, రాము, వీరస్వామి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అయ్యప్ప, శివ స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గీత కార్మికుడికి ఎక్స్గ్రేషన్ అందించాలి

ఆలేరు, నవంబర్ 16 (ప్రజా జ్యోతి ):




యాదాద్రి భువనగిరి జిల్లాలోని గీత కార్మికులు వృత్తి ప్రమాదంలో గాయపడిన మృతి చెందిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషన్ అందించాలని గౌడ సంఘం డైరెక్టర్ బండి రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తుర్పు గూడెం గ్రామంలో ప్రజా జ్యోతి విలేకరుతో మాట్లాడుతూ ప్రతి గీత కార్మికునికి సేఫ్టీ మొకులు టీవీఎస్ వాహనాలు గీత కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

**మిర్యాలగూడ, నవంబర్ 16,( ప్రజాజ్యోతి ):**
ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మరణించిన సంఘటన మిర్యాలగూడ పట్టణం లో ఆదివారం చోటు చేసుకుంది పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని సుందనగర్ కు చెందిన జిల్లా నరేందర్ (42) అనే యువకుడు ఆదివారం ఉదయం తెలిసిన వ్యక్తి



ఇంటి దగ్గర ప్లగ్ లో వైరు పెడుతుండ గా విద్యుత్ ఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.వెంటనే అతడిని ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించగా అక్కడి వైద్యులు అతడిని పరీక్షించి అప్పటికే అతను మరణించినట్లుధ్రువీకరించడం జరిగిందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం నరేందర్ భౌతిక కాయాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతనిని కాపాడపోయిన మరో వ్యక్తి కి సైతం కరెంట్ షాక్ తగిలినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# సమాజ చైతన్యానికి కమ్మ కులస్తులు బాసటగా నిలవాలి

**కార్తీక మాస వనభోజనాలు ఐక్యతకు, సమానత్వానికి నెలవులు**

**కోదాడ ప్రాంత అభివృద్ధికి సహకారం అందిస్తాం**

**మంత్రి తుమ్మల తనయుడు తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్**

**ఘనంగా కాకతీయ కమ్మ సంక్షేమ సంఘ కార్తీక మాస వనభోజనాలు**

**వనభోజనాలకు తరలివచ్చిన వేలాదిమంది కమ్మ కులస్తులు**





కోదాడ టౌన్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):
సమాజ చైతన్యానికి కమ్మ కులస్తులు బాసటగా నిలవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ తొండాపు దశరథ జనార్దన్ రావులు అన్నారు. ఆదివారం కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట ఎర్నేని బాబు మామిడి తోటలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోజన వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కమ్మ కులస్తులు అన్ని రంగాల్లో రాణించి కమ్మ కులానికి వన్నె తేవాలన్నారు. అనాదిగా కమ్మ కులస్తులు సమాజంలో మార్గదర్శకంగా గౌరవ సూచకంగా వ్యవహరిస్తున్నారని అదే స్ఫూర్తిని భవిష్యత్ తరాలు కూడా పాటించాలన్నారు. కోదాడ ప్రాంతా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్తీక మాసంలో మహిళలు చేసిన నోములు, వ్రతాలు, ఉపవాసాల పుణ్యఫలాలు అందరికీ కలగాలన్నారు. వనభోజన మహోత్సవాలు కమ్మ కులస్తుల ఐక్యతకు సమానత్వానికి నెలవులన్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు సామాజిక వర్గంలో ఉన్న నిరుపేదలకు విద్యా, వైద్య, ఉపాధి






రంగాల్లో అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన్నారు.కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో కార్తీక మాస వనభోజనాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తురన్నారు. ఈ సందర్భంగా తొలుత గోపూజ, ఉసిరి చెట్టుకు పూజలు, శివలింగానికి పాలాభిషేకాలు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అతిథులను శాలువా మెమెంటోళ్ళతో ఘనంగా సత్కరించారు. అధ్యకుడు ఎర్నేని బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావు, డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ రామారావు డాక్టర్ లక్ష్మీప్రసాద్, డి.ఎస్.పి కృష్ణ ప్రసాద్ ముత్తినేని సైదేశ్వరరావు, తొండపు జగన్మోహన్రావు, తొండపు సతీష్, చుండూరు వెంకటేశ్వరరావు, మందలపు శేషు, నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావు, దండా వీరభద్రం, సాదినేని అప్పారావు, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, పోటు కోటేశ్వరరావు, చిట్టి బాబు, సామినేని శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఉప్పుగండ్ల శ్రీనివాస్, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, కొడాలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం అద్భుత నిర్మాణం

**నాగార్జునసాగర్ నవంబర్ 16 ప్రజా జ్యోతి:**
బుద్ధవనం అద్భుత నిర్మాణం అని



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ మనుమడు భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ అన్నరు,ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా లోని నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైనారు.ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం గెస్ట్ హౌస్ లో బస చేశారు.సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనంలో బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి వందనం ఘటించిన అనంతరం బుద్ధ వనములోని బుద్ధ చరితవనం,జాతకవనం,స్థూపవనం, ధ్యానవనం,మహాస్థూపాలను,సందర్శించారు.బుద్ధ వనంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించిన అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ విగ్రహం వద్ద బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధ వనం కండువాళ్ళతో సన్మానం చేసి మెమెంటోలు,బ్రోచర్లను బహూకరించారు. బుద్ధవనం లోని శిల్పాల శైలిని,బుద్ధవనం విశేషాలను వారికి వారు వివరించారు.ఈ సందర్భంగా భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో



బుద్ధవనాన్ని మహా అద్భుతంగా నిర్మించారని కొనియాడారు.బుద్ధవనం బౌద్ధ భిక్షువులకు,బౌద్ధ అభిమానులకు ఎంతో పవిత్రమైన ప్రదేశం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బుద్ధ వనాన్ని పూర్తిస్థాయిలో మరింతగా వేగంగా అభివృద్ధి చేయాలని అన్నారు.వీరితోపాటు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు దేవి ప్రసాద్,కెప్టెన్ ప్రవీణ్ నికాడే,మేజర్ చంద్రకాంత్,లక్ష్మయ్య,సమతా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## త్రైత సిద్ధాంత గ్రంథాలను చదివి జ్ఞానం పొందాలి

### శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర గ్రంథాలు ఆధ్యాత్మికత కు ప్రతీకలు

కోదాడ టౌన్,నవంబర్ 16 (ప్రజా జ్యోతి):
త్రైత సిద్ధాంత గ్రంథాలను చదివి జ్ఞానం పొందాలనీ ప్రబోధ సేవా సమితి కోదాడ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వరావు అన్నారు.



ఆది వారం కోదాడ లో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక మాస వన భోజనాల్లో త్రైతసిద్ధాంత గ్రంథాల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధ నంద యోగీశ్వర 101 అధ్యాత్మిక గ్రంథాలు రచించారని వాటిని అధ్యయనం చేసి మోక్ష మార్గం పొందాలన్నారు. సమాజంలో ధర్మ రక్షణ కు త్రైత సిద్ధాంత గ్రంథాలతో త్రైత సిద్ధాంతవారి ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో జాస్తి శివ రామ కృష్ణ , చల్ల నరసింహారావు, బుద్ధా సిరి, వెంకట నరసింహారావు,సుబ్బారావు, మహేష్, శైలజ, విజయ ఉన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా ఆర్యవైశ్యుల వనమహోత్సవం

తుంగతుర్తి, నవంబర్ 16,(ప్రజా జ్యోతి):
కార్తీకమాసం సందర్భంగా తుంగతుర్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉండి అన్ని రంగాలలో రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం కార్తీక వన మహోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ... "పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. చెట్టు నాటడం కంటే, దాన్ని సంరక్షించడం మరింత ముఖ్యమైనది" అని తెలిపారు. యువతను ఎక్కువగా పర్యావరణ సేవాకార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మండల ఆర్యవైశ్య



మహాసభ సంఘ అధ్యక్షులుగా ఈగ నాగన్న, ప్రధాన కార్యదర్శుల గుండా శ్రీనివాస్, కోశాధికారీ మాశెట్టి వెంకన్న ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మహిళా సంఘం అధ్యక్షులుగా గుమ్మడవెల్లి అరుణ ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి అనూష, కోశాధికారి గోపారపు ఇందిర, యువజన సంఘం నూతన కమిటీలో అధ్యక్షులుగా సంతోష్, ప్రధాన కార్యదర్శిగా రమేష్ కోశాధికారిగా నిరంజన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య ,గుమ్మడవెల్లి సోమయ్య, ఈగ లక్ష్మయ్య ఓరిగంటి శ్రీనివాస్, గోపారపు సత్యనారాయణ, ఓరుగంటి అంతయ్య, గుమ్మడవెల్లి శ్రీను,పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## లాటరీల పేరుతో ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కే.నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 16(ప్రజాజ్యోతి):
సూర్యాపేట జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరి కొంతమంది కలిసి ఒక వ్యవస్థీకృతంగా ఏర్పడి 1000 కట్టు ఫ్లాట్ పట్టు అంటూ




లాటరీ నిర్వహిస్తున్నారని ఇది చట్టపరంగా నేరమని ఎస్పీ తెలిపారు.లాటరీల పేరుతో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని అక్రమ ఆర్థిక లావాదేవీలకు పాల్పడుతున్న మోసగాళ్లపై అధికార యంత్రాంగం కఠిన చర్యలకు సిద్ధమైంది.ఇటీవల కాలంలో ఆన్‌లైన్,ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా 'లాటరీ గెలిచారు', 'బహుమతి పొందాలంటే ముందుగా ఫీజు చెల్లించాలి' వంటి పద్ధతుల్లో భారీ మోసాలు జరుగుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పైన తెలిపిన వివరాల ప్రకారం ఈ రకమైన మోసాల వల్ల అనేక మంది తమ జీవిత సొమ్మును కోల్పోతున్నారు.ప్రజలను మభ్యపెట్టే నకిలీ లాటరీ ప్రకటనలను గుర్తించి చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితులు తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలు లేదా కాల్స్‌కు స్పందించవద్దని హెచ్చరించారు.లాటరీ పేరుతో ఎవరి నుంచి అయినా రూపాయిపైనా డబ్బులు అడగడం చట్ట విరుద్ధమని,ఇలాంటి మోసాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించనున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నమ్మకద్రోహులకు అవకాశమివ్వకూడదని విజ్ఞప్తి చేశారు.

## కానిస్టేబుల్ శీలం కమలాకర్ రోడ్డు ప్రమాదంలో మృతి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 16(ప్రజాజ్యోతి):
కానిస్టేబుల్ కమలాకర్ రోడ్డు ప్రమాదంలో



ప్రాణాలు కోల్పోవడం పోలీసు కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.కర్తవ్య నిబద్ధతతో సహచరుల అభిమానాన్ని సంపాదించిన కమలాకర్ మృతి అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది.కమలాకర్ మరణం



కుటుంబానికి,పోలీసు శాఖకు తీరని లోటు అని ఎస్పీ తెలిపారు.బాధిత కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కమలాకర్ మృతదేహానికి ప్రభుత్వ హాస్పటల్ నందు కులమాలవేసి నివాళులు ఘటించారు జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్,సిఐ లు నాగేశ్వరరావు,వెంకటయ్య,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ తదితరులు హాజరై నివాళులు అర్పించారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం




**కామారెడ్డి ప్రతినిధి నవంబరు 16. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ ఆడిటోరియంలో జాతీయ పాత్రికేయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ ఎస్ హెచ్ఓ నరహరి,రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ని రంతరం కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేని వారిని సన్మానించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని తెలియజేస్తూ, ప్రజలను చైతన్య పరుస్తున్న పాత్రికేయులు నేటి సమాజంలో కీలకపాత్రను పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి రంగ వెంకటేశ్వర్లు గౌడ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్,ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి పర్ష వెంకటరమణ,వ్యాఖ్యాత అంబీర్ మనోహర్ రావ్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ప్రోగ్రాం ప్రోగ్రాం చైర్మన్ పోల బోయిన సత్యం,రొటీరియన్స్ రాజ నరసింహం,నాగభూషణం,నవీన్, విజయ్, పాత్రికేయులు పాల్గొనడం జరిగింది.

# సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితుడు



**సదాశివనగర్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన పుల్లూరి రాజయ్య రెక్క ఆడితే గాని డొక్కాడని నిరుపేద కూలి కుటుంబం. ఇతనికి భార్య లక్ష్మి, ముగ్గురు కూమరులు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. కూలి పనుల రిత్య పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో బండి అదుపుతప్పి కాలు విరిగి హాస్పిటల్ పాలయ్యాడు. ఓ హాస్పిటల్ లో 80 వెల రూపాయలు అప్పు చేసి చికిత్స పొందుతున్నాడు. అప్పు తీర్చేది ఎలా బ్రతుకు బతికేదెలా అంటూ రాజయ్య కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో కన్నీరు మున్నీరు అవుతున్నారు. రాజయ్య తండ్రి చిన్న రాజయ్య ఇతనికి నలుగురు సంతానం కూతుళ్లు ముగ్గురు కూతుళ్ళ పెళ్లిళ్లు చేసి ఉన్న ఎకరం భూమి అమ్మి పెళ్లిళ్లు చేశాడు. రాజయ్య కూలి పనులు నిత్యం చేస్తూ చిన్న పూరిగుడిసెలో ఉంటూ కుటుంబాన్ని పోషించేవాడు. కాలు విరిగి హాస్పిటల్ పాలు అవ్వగా అప్పులు చేసి మా కుటుంబ సభ్యులు ప్రాణాన్ని కాపాడుతున్నారు. ఎవరన్నా నాయందు నా కుటుంబ సభ్యుల యందు దయచేసి సహాయ సహకారాలు అందించాలని వేడుకుంటున్నాడు

# పిడియస్‌యూ కామారెడ్డి టౌన్ నూతన కమిటీ ఎంపిక





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 16. (ప్రజాజ్యోతి)** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు కామారెడ్డి పట్టణ కమిటీ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక అయిందని జిల్లా అధ్యక్షుడు సురేష్ పత్రిక ప్రకటనలో తెలిపాడు జిల్లా కేంద్రంలో ని పిడిఎస్యు స్థానిక కార్యాలయంలో ఈ నూతన కమిటీని ఎన్నికైనట్లు తెలిపారు. కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు: రాకేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి: ప్రవీణ్ పట్టనఉ పాధ్యక్షులు: నితిన్ సహాయ కార్యదర్శులు: అనిల్ కోశాధికారి: శ్రీకాంత్ కమిటీ సభ్యులుగా శ్రీనివాస్ సతీష్ దశరథ్ అనిల్ శ్రీకాంత్ మొత్తం 11 మందితో కామారెడ్డి పట్టణ కమిటీని ఏకగ్రీవంగాఎ ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు జి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రాకేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్లు మాట్లాడుతూ"విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు విద్యార్థులతో మమేకమై ఉద్యమాలు నిర్మిస్తాం. కామారెడ్డి జిల్లాకు యూనివర్సిటీ సాధనతో పాటు, ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి కోసం ప్రగతిశీల శక్తులను ఐక్యం చేస్తాం.విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాల ద్వారా పి.డి.యస్.యూను బలోపేతం చేస్తాం. మతోన్మాదం, ఫాసిజం, దోపిడీ పాలనలపై ఐక్య ఉద్యమాలు కొనసాగిస్తాం." అని పేర్కొన్నారు.

# జీకే తండాలో పెళ్లికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్. 16** ఇందల్వాయి మండల కేంద్రంలోని జీకే తాండ గ్రామపంచాయతీ పరిధిలోని ఓ పెళ్లికి అటెండ్ అయి వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్. మానవత్వం నిలబెట్టుకుంటూ విలువలను నిలబెట్టుకుంటూ. ఆదర్శంగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే నిజామాబాద్ రూరల్ లో ఏ ఆపద వచ్చినా ఏ సమస్య వచ్చినా కష్టం వచ్చినా పిలువగానే నేనున్నానంటూ. వచ్చే వ్యక్తి మాజీ ఎమ్మెల్యే జీకే తండాలో ఒక పేద ఇంటి పెళ్లి ఆహ్వానాన్ని అందుకొని పెళ్లికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు విహా వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మనుషులు మనుషులుగా ఒకరినొకరు ఆదుకొని. మన దగ్గర ఉన్న మంచితనాన్ని పంచుకోవడం వల్లనే అసలు మంచితనం బయటపడుతుందని ఆయన అన్నారు. అనంతరం తండా పెద్దమనుషులు మాట్లాడుతూ గోవర్ధన్ పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటారు అని తాండవాసులు అన్నారు. పేదల పట్ల అపారమైన మమకారం ఆయనలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాశం కుమార్. బంజారా సేవా సమితి జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్. చింతల దాస్. మాక్లూర్ తండా అనిల్ కుమార్. తండా పెద్ద మనుషులు నాయకులు పాల్గొన్నారు

### పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న
# మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 16 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం తూంపల్లి మాజీ సర్పంచ్ బాలమణి మల్లేష్ కుమార్తె, ఆంధ్ర కేసరి స్టాఫ్ రిపోర్టర్ రోండ్ల శ్రీనివాస్ కుమార్తె వివాహానికి హాజరైన తెలంగాణ మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ నూతన దంపతులను ఆశీర్వదించారు. వధూవరులకు సుఖసంతోషాలతో దాంపత్య జీవితం కొనసాగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులను పలకరించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నార బోయిన శ్రీనివాస్, గడ్కోల్ భూషణ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఆయిత ఫిలిప్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఈ జాప్ గోపాల్, హుస్సేన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీనేటి నర్సారెడ్డి, రామడుగు గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, న్యావనంది గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్, మాజీ సర్పంచులు పోడేడ్ల రమేష్ ఎన్నం రాజారెడ్డి, కనక శ్రీనివాస్, గంగ నర్సయ్య, పద్మ దేవేందర్, బాలమణి మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్, రమాకాంత్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలియజేసిన సిపిఎం పార్టీ



**కామారెడ్డి ప్రతినిధిబీ నవంబర్ 16. (ప్రజాజ్యోతి)** సిపిఎం పార్టీ వినతికి స్పందించి సెంట్రల్ లైటింగ్, పట్టణ వీధిలైట్లకు రూ :80 లక్షల కేటాయించి 8 నెలల నుండి పెండింగ్లో ఉన్న సమస్యను 8 రోజుల్లో పరిష్కారానికి కృషిచేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి ఆదివారం ధన్యవాదాలు తెలిపారు.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ నుండి , నరసన్నపల్లి వరకు , టేక్రియాల్ వరకు సెంట్రల్ లైటింగ్ , కామారెడ్డి పట్టణ వీధిలైట్ల కొరకు 10/ 11 /2025 సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్పందించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్ను పిలిపించి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేశారని దాంట్లో భాగంగానే సెంట్రల్ లైటింగ్ , కామారెడ్డి పట్టణంలోనీ స్ట్రీట్ లైట్లకు సంబంధించి ఒక్క పోల్ కూడా బల్బు లేకుండా ఉండకూడదని కలెక్టర్ సూచన చేయడంతో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డిఈ మొత్తం కూడా సెంట్రల్ లైటింగ్ అలాగే స్ట్రీట్ లైట్లు సర్వే చేయించి ఎస్టిమేషన్ తయారు చేయించారని కామారెడ్డి పట్టణానికి మొత్తం కరెంటు వెలుతురు ఇవ్వడానికి అయ్యే ఖర్చు 80 లక్షలు గా తయారు చేశారని తెలిపారు.ఈ ఎస్టిమేషన్కు కలెక్టర్ వెంటనే అప్రూవల్ ఇచ్చి కామారెడ్డి పట్టణ ప్రజలతోపాటు జిల్లా కేంద్రంకు వచ్చే ప్రజలకు ఉదయమే లేసి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నుండి హౌసింగ్ బోర్డ్ వరకు వాకింగ్ చేసే వాకర్స్కు, మహిళలకు పిల్లలకు అందరికీ ఉపయోగపడే నిర్ణయాన్ని వెంటనే తీసుకున్న జిల్లా కలెక్టర్ కి కామారెడ్డి పట్టణ ప్రజల తరఫున హౌసింగ్ బోర్డు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ ఈ నిర్ణయం వల్ల కామారెడ్డి పట్టణం తోపాటు హైవే మీద ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ బృందావన్ కాలనీ జి ఆర్ కాలనీ కౌండిన్య కాలనీ వికాస్ నగర్ లక్ష్మీ నగర్ అలాగే కొత్త బస్టాండ్ ఏరియా మున్సిపల్ ఏరియా అన్ని కూడా వెలుగులతో నిండిపోతాయని తెలిపారు పట్టణంలో ఉన్న అనేక సమస్యలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తామని ఇలాగే పరిష్కారానికి మార్గం చూపించి ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముదాం అరుణ్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక, మోహన్ పటేల్, దశరథ్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 వేలకే 2.10 ఎకరాల భూమి అవకాశమా?

### – బస్వన్నపల్లి రైతు వినూత్న లక్కీడ్రా పద్ధతి రైతుల్లో ఆసక్తి పెంచింది



**రాజంపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన రైతు రాజు ప్రకటించిన లక్కీడ్రా ప్రస్తుతం మండల వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఒక్కో కూపన్ ధరను రూ.10 వేలుగా నిర్ణయించి, 2 ఎకరాలు 10 గుంటల వ్యవసాయ భూమిని డ్రా ద్వారా అందించనున్నట్లు ఆయన తెలిపారు. రైతు రాజు ప్రజా జ్యోతితో మాట్లాడుతూ, "ఆర్థిక ఇబ్బందులు కారణంగా భూమిని విక్రయించాలని నిర్ణయించుకున్నాను. నేరుగా అమ్మకానికి బదులుగా లక్కీడ్రా పద్ధతిలో అందిస్తే మరింత మంది రైతులకు అవకాశం ఏర్పడుతుందని భావించాను" అని చెప్పారు. భూమి బీటీ రోడ్డు పక్కనే ఉండి, పూర్తి సౌకర్యాలు కలిగిన ప్రైం లొకేషన్‌గా ఉండటంతో కొనుగోలుదారుల్లో పెద్ద ఆసక్తి నెలకొంది. అదేవిధంగా ఈ భూమి నల్ల రాయుడు మట్టితో ఉండటం వల్ల రెండు పంటలు సాగు చేసుకునేందుకు పూర్తిగా అనుకూలమని ఆయన తెలిపారు. రైతు రాజు ప్రకారం, మొత్తం 500 కూపన్లు అమ్ముడైన తరువాతే డ్రా నిర్వహించబడుతుంది. రిజిస్ట్రేషన్ ఖర్చులు విజేత భరించాలని స్పష్టం చేశారు. స్థానిక రియల్ ఎస్టేట్ వర్గాల అంచనా ప్రకారం ఈ భూమి మార్కెట్ విలువ సుమారు రూ.35 లక్షలు వరకు ఉండే అవకాశం ఉంది. ఈ లెక్కన లక్కీడ్రా పూర్తయితే రైతు రాజుకు మార్కెట్ విలువకంటే ఎక్కువ లాభం దక్కే అవకాశముంటుందని గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఇదే సమయంలో ప్రజల్లో కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. డ్రా పారదర్శకత ఎలా ఉంటుంది? 500 కూపన్లు ఎప్పుడు పూర్తవుతాయి? డ్రా రద్దైతే రీఫండ్ ఎలా చేస్తారు? వంటి ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అయినా ఈ అనుమానాలను పక్కనపెట్టిన రైతు రాజు మాత్రం ధైర్యంగా వ్యవహరిస్తూ, 2026 సంక్రాంతికల్లా డ్రా నిర్వహిస్తానని ప్రకటించారు. దీంతో బస్వన్నపల్లి లక్కీడ్రా మాత్రమే కాదు, సమీప గ్రామాల్లో కూడా ప్రధాన చర్చవిషయంగా మారింది.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ



**రామారెడ్డి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గొడుగుంబరి తాండ గ్రామం లో మాలోత్ సరోజ కు 60 వేల రూపాయల చెక్కును,రెడ్డి పేట గ్రామ నికి చెందిన వడ్ల లత 60 వేల చెక్కును మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ రెడ్డి నాయక్,మండల ప్రధాన కార్యదర్శి రగోతం రెడ్డి, మాజీ సర్పంచ్ పరమేష్, ఈ చెక్కులను అందజేయడం జరిగింది.

# దేవస్థానం అభివృద్ధి పనులకై విరాళం



**మాచారెడ్డి నవంబర్ 16.(ప్రజా జ్యోతి)** మాచారెడ్డి మండలం కేంద్రం చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానమునకు ఆకుల వంశీకృష్ణారావు -హరిణి దంపతులు హైదరాబాదు వాస్తవ్యులు శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం వద్ద జరుగుచున్న అభివృద్ధి పనులకు తమ వంతు సహాయంగా రూపాయలు 5116/- విరాళముగా ఆలయ అధికారులకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈ ఓ ప్రభురాంచంద్రం,ఆలయ డైరెక్టర్ పాత లక్ష్మిరాజం, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఎన్సిఈఆర్టీ జెండర్

### కన్సర్న్ శిక్షణ శిబిరానికి చిన్న మల్లారెడ్డి ఉపాధ్యాయుడు ఎంపిక



**కామారెడ్డి రూరల్ నవంబర్ 16 ప్రజా జ్యోతి** జాతీయస్థాయిలో ఎన్సిఈఆర్టీ , న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "జెండర్ కన్సర్న్స్ ఇన్ ఎడ్యుకేషన్ %-% ఇన్‌క్లూడింగ్ ట్రాన్స్‌జెండజి జి కన్సర్న్స్ ఇన్ ది లైట్ ఆఫ్ ఎన్ ఈ పి%-%2020" నాలుగు రోజుల ప్రత్యేక శిక్షణా శిబిరానికి, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపిక చేసింది . అందులో చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ పి.ప్రవీణ్ కుమార్ ఒకరుగా ఎంపికయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమం నవంబర్ 18 నుండి 21 వరకు న్యూ ఢిల్లీలోని ఎన్సీఈఆర్టీ ప్రధాన కార్యాలయంలో జరగనుంది. విద్యలో లింగసంబంధ సమస్యలు, సమానత్వ దృక్పథం, ట్రాన్స్‌జెండర్ విద్యార్థులకు సంబంధించిన శిక్షణ అంశాలపై లోతైన అవగాహన కలిగించడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఎన్సిఈఆర్టీ నియమాల ప్రకారం ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రయాణభత్యం మరియు ఉచిత వసతి సదుపాయాలు అందించనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో శిక్షణ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయుని ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సాయిరెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తపరిచారు.

# పాలేపు పరివారం వారి ఆత్మీయ కలయిక




**కమ్మర్‌పల్లి నవంబర్ 16 ప్రజా జ్యోతి.** మానవసంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో,స్వంత రక్త సంబంధాలు సైతం కనుమరుగవ్వుతూ స్వార్థలతో డబ్బు బంధాలతో సమాజం సాగుతున్న తరుణంలో ఏకంగా తమ పరివారం మొత్తమే కలిసి పండుగ వాతావరణం లో కుటుంబ బాంధవ్యాలను నిలబెట్టాలనుకునే వారికి ఆదర్శంగా నిలుస్తుంది ఈ పాలేపు పరివారం వారి ప్రకృతి విడిది. వివరాల్లోకి వెళితే నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో కమ్మర్పల్లి మండలం హాసకొత్తూర్ గ్రామంలోని పాలేపు వంశ పరివారం వారు సృష్టిలో అందమైన ప్రకృతి ఒడిలో సరదాగా ఆదివారం ఆనందంగా గడపడానికి స్థానిక శుక్రవారం దేవీ చెట్టు కిందకి వెళ్ళి తమ పరివారం మహిళలు, పురుషులు, యువతి యువకులు, పిల్లలు కుటుంబ సమేతంగా వంట వార్పు చేసుకొని సహపంక్తి బోజనాలు చేశారు.మహిళలు ఏకరూప చీరలు కట్టుకొని, వదినా, మరదళ్ల గాజులు అంటూ ఒకరినొకరు వేసుకొని ఆప్యాయంగా సరదాగా గడిపారు. అనంతరం అన్నింటినీ మరిచి నృత్యాలు చేస్తూ , చెడుగుడు ఆటలు ఆడుతూ, పరివారమంటే ఇదేరా, ఇలాగే ఉండాలిరా అన్నట్టు సాగింది పాలేపు పరివారం వారి కలియిక. వాహ్ ఇదేరా ఆత్మీయ పరివారం ఇలా ఉండాలి అన్నట్టుగా జరిగింది.

# మాలవత్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్




**నిజామాబాద్ రూరల్: నవంబర్, 16( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం పాకాల గ్రామంలో మాలవత్ పూర్ణ తండ్రి మాలవత్ దేవిదాస్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ తెలంగాణ ఆర్టీసీ చైర్మన్, మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం పాకాల గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాలవత్ దేవదాస్ నాయక్ చిత్రపటానికి నివాళులర్పించిన బాజిరెడ్డి గోవర్ధన్ పూర్ణ తో పాటు కుటుంబ సభ్యులకు ప్రాగాడ సానుభూతి తెలియజేశారు. వారికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మైలారం గ్రామ మాజీ ఎంపీటీసీ గొర్రె సంతోష్ తల్లి నర్సవ్వ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ




కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నార బోయిన శ్రీనివాస్, గడ్కోల్ భూషణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆయత పిలిమ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఈజప్ గోపాల్, హుస్సేన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తీనేటి నర్సారెడ్డి, రామడుగు గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, న్యావనంది గ్రామ శాఖ అధ్యక్షుడు సురేందర్, మాజీ సర్పంచులు పోడెడ్ల రమేష్, ఎన్నం రాజారెడ్డి, కనుక శ్రీనివాస్, పంది మడుగు గంగ నర్సయ్య, చీమన్ పల్లి పద్మ దేవేందర్, తూంపల్లి బాలమణి మల్లేష్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు ఇబ్బందులు

- అన్నదాతలను ఆగం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఇన్పుట్ సబ్సిడీ తక్షణమే విడుదల చేయాలి - మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు




**చిన్నకోదూరు, నవంబర్16,(ప్రజా జ్యోతి):-** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్ర రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు.మండల పరిధి మల్లారం గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎనబై ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పి ఐదు నుండి ఆరు లక్షలకే ప్రభుత్వం పరిమితమైంది అన్నారు.కొనుగోలు చేసిన వడ్ల బిల్లులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయన్నారు. దాదాపు పన్నెండు వందల కోట్ల రూపాయల ఎమ్మెస్పీ, రెండు వందల కోట్ల రూపాయల బోనస్ పెండింగ్ లో ఉందన్నారు. 24 గంటల్లో బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పటికి ఒక్కరూపాయి ఇవ్వలేదన్నారు. గత యాసంగి బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. చలిలో రైతులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మక్క కొనుగోళ్లను ఆలస్యం చేశారని మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో మక్క పండించారన్నారు.వెంటనే మొక్కజొన్న రైతులకు డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర బీజేపీ రైతులను గోస పెడుతుందని దీనితో పత్తి రైతుల పరిస్థితి ఆగమైందన్నారు. కొన్ని జిల్లాల్లో 11 నుండి 12 క్వింటాళ్లు పత్తి దిగుబడి వస్తె 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పారని మిగతా పత్తిని రైతులు ఏం చేయాలని ప్రశ్నించారు. జిన్నింగ్ మిల్లులు, సిసిఐ పత్తి కొనుగోళ్లు సరిగా చేయటం లేదన్నారు. పత్తి రైతులను కేంద్రం, మక్క రైతులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బంది పెడుతున్నాయన్నారు. రైతు భరోసా,పంట భీమా, రుణమాఫీ ఎగ్గొట్టి సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశాడన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని భీమా చేసి ఉంటే రైతులకు పరిహారం దక్కేది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఇన్పుట్ సబ్సిడీ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కనకరాజు, మాజీ సర్పంచ్ సుంచు జ్యోతి ఆంజనేయులు, పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఉమేష్ చంద్ర తదితరులున్నారు.

# తైక్వాండోతో ఆత్మరక్షణ



**సిద్ధిపేట అర్బన్ , నవంబర్ 16 , (ప్రజాజ్యోతి):** తైక్వాండో ద్వారా ఆత్మరక్షణతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, మంచి ఆరోగ్యం, మేధాశక్తి అభివృద్ధి కలుగుతాయని జిల్లా తైక్వాండో గౌరవాధ్యక్షులు శ్రీ వేలేటి రాధాకృష్ణ శర్మ అన్నారు. ఆదివారం సిద్ధిపేట పట్టణంలోని ఐ.ఎం.ఏ హాల్లో, సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్లో మొత్తం 70 మంది విద్యార్థులు పాల్గొని వివిధ కేటగిరీలలో కలర్ బెల్టులు సాధించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా తైక్వాండో గౌరవాధ్యక్షులు శ్రీ వేలేటి రాధాకృష్ణ శర్మ విజేతలకు బెల్టులు, మెడల్స్ మరియు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తైక్వాండో ద్వారా ఆత్మరక్షణతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, మంచి ఆరోగ్యం, మేధాశక్తి అభివృద్ధి కలుగుతాయన్నారు . సిద్దిపేట తైక్వాండో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి పట్టణానికి గౌరవం తేవాలని ఆశిస్తున్నానన్నారు. అదే విధంగా, తైక్వాండో క్రీడకు 2% స్పోర్ట్స్ కోటా కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ ప్రమోషన్ టెస్టుకు ఎగ్జామినర్గా హైదరాబాద్కు చెందిన డి. ధనుష్ గౌడ్ బాధ్యతలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు శివరాజ్, పి. గుణ, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయండి



**సిద్ధిపేట రూరల్ , నవంబర్ 16, (ప్రజాజ్యోతి) :** సమాజ శ్రేయస్సు కోసం మంచి కార్యక్రమాలు చేపట్టి వైశ్య సంఘ అభివృద్ధికి పాటుపడాలని నూతనంగా ఎన్నికైన పట్టణ వైశ్య సంఘం కార్యవర్గానికి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. సిద్దిపేట పట్టణ వైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల తర్వాత పట్టణ వైశ్య సంఘం కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం సమాజానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చిందన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఈ టీమ్ సమాజ శ్రేయస్సు కోసం మంచి కార్యక్రమాలు చేపట్టి సంఘ అభివృద్ధికి పాటుపడాలన్నారు. నేను ఎల్లప్పుడూ సమాజానికి సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు.ఈ కార్యక్రమములో నేతి కైలాసం, శ్రీకాంత్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ నాగవర్ధన్ రెడ్డి వధూవరులను పెళ్లిలో ఆశీర్వదించిన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



**నారాయణఖేడ్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి )** సంగారెడ్డి జిల్లామనూర్ మండల కేంద్ర గ్రామానికి చెందిన జూజల్పురం విట్టమ్మ - సంగారెడ్డి దంపతుల కూతురు స్నేహ వరుడు నాగవర్ధన్ రెడ్డి పెళ్లి మనూర్ లోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, రాజకీయ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి పోతుల సంగారెడ్డి తనయుడు పోతుల మహిపాల్ రెడ్డి పెళ్లి వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి
# హాజరైన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**మనోహరాబాద్, నవంబర్ 16 ( ప్రజా జ్యోతి)** మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో మందుల శ్యామల, ఇందిరమ్మ ఇల్లు పూర్తి ఆదివారం, గృహప్రవేశం చేయటంతో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు. కాంగ్రెస్ నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ అభివృద్ధి బాటలో ప్రభుత్వం నడుస్తుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గుహ జ్యోతి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తేవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్,తాజా మాజీ సర్పంచ్ మమత రవి, వార్డు సభ్యుడు చింతల బాబు, లబ్ధి పీర్ల శ్రీనివాస్, వెంకటేశం గుప్తా, శ్రీకాంత్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి




**నంగునూరు, నవంబర్16 (ప్రజా జ్యోతి):-** విద్యారంగ సమస్యలను పరిష్కరించి పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల కార్యవర్గ సమావేశం సిద్దిపేటలోని సరస్వతీ శిశు మందిర్ లో శనివారం రాత్రి జరిగింది. తపస్ నంగునూరు మండల అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీర కాయల తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయ పోస్టు మంజూరు చేసి,పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో ప్రతి తరగతి ఒక ఉపాధ్యాయ పోస్టును కేటాయించడంతో పాటు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు పోస్టులను మంజూరు చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలు(ఉమ్మడి సేవా నిబంధనలు) రూపొందించి పదోన్నతులు కల్పించాలని కోరారు. త ద్వారా పర్యవేక్షణాధికారుల పోస్టులను భర్తీ చేసి విద్యారంగాన్ని పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం నాన్చుడు వైఖరి అవలంభిస్తోందని వాపోయారు. తక్షణమే విద్యావ్యవస్థను పటిష్టం చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తపస్ సిద్దిపేట డివిజన్ ఇంఛార్జి అనుముల వీరేశం మాట్లాడుతూ జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం అయిన తపస్ ను ఉపాధ్యాయులందరూ ఆదరించి, తపస్ లో సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తపస్ నంగునూరు మండల అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులకు ఇవ్వాల్సిన డి.ఎ. ప్రకటించాలని డిమాండ్ చేశారు. తపస్ నంగునూరు మండల ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. పాఠశాలలకు కనీస మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ సిద్దిపేట జిల్లా నాయకులు కత్తుల రాంరెడ్డి, దుద్దేడ పరశు రాములు, ధీకొండ గోవర్ధన్, సతీశ్, మండల కార్యవర్గ సభ్యులు బొజ్జ చంద్రకాంత్, శ్రీనివాస్ రెడ్డి, పులగుర్ల రాజేశ్వర్ రెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లలో మాలలకు అన్యాయం

- మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి



**రాయపోల్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):-** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసిన తర్వాత మాలలకు అన్యాయం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా అన్ని నోటిఫికేషన్లో మాలలకు జరుగుతున్న అన్యాయం పై నోరు విప్పని, మాలల ప్రతినిధులు స్పీకర్, డిప్యూటీ సీఎం,మంత్రి, ఇద్దరు ఎంపీలు, 9మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, మాలలు కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాలలకు జరుగుతున్న అన్యాయం రోస్టర్ విధానాన్ని సవరించి రిజర్వేషన్లు రెండు శాతం పెంచాలని మంత్రులు ప్రజా ప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చెయ్యాలని డిమాండ్ చేస్తూ వర్గీకరణ జరిగేటప్పుడు నోరు విప్పకపోవడం వల్ల మన జాతికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మాల విద్యార్థి, ఉపాధి రంగాల్లో, నిరుద్యోగులకు ఉద్యోగ రంగంలో,ఉద్యోగస్తులకు ప్రమోషన్లు అన్యాయం,జరుగుతుంది. నిన్న వచ్చిన తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ లో గ్రూప్ త్రీ లో ఉన్న మాల,25 కులాలకు జీరో(0 )పోస్ట్లు మాలలకు అన్యాయం జరిగిందని ఆరు నెలలుగా అన్ని నోటిఫికేషన్లు అన్యాయం జరుగుతున్న తెలంగాణ మాల మేధావులు, అన్ని పార్టీలలో ఉన్న అనుబంధం ఉన్న మాల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, టీం ఉద్యోగస్తులు, కొత్తగా పెట్టిన రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘాలు.మీ భవిష్యత్తు తరాల కోసం ఆలోచించి మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రతి ఒక్కరు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాల లకు వచ్చే రిజర్వేషన్లను ఇవ్వాలని కనీసం చర్చ కూడా చేయలేదు, ఇప్పుడైనా చర్చించి న్యాయం చేయాలని ఆయన అన్నారు. మీరు వెళ్లే రాజకీయ నాయకులతో విషయాన్ని అర్థం చేయించండి, దీనిపైన ఉద్యమించే వారికి గైడ్ చేయండి, జరుగుతున్న అన్యాయంపై ఉద్యమించే సమయం వచ్చిందని అన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు బిక్ష మెత్తకండి పోరాడి సాధించు కుందామని చెప్పారు మీరు మాలల ప్రజల తరఫున ఉద్యమిస్తారోమీ వ్యక్తిగత ప్రమోషన్ల కోసం, ట్రాన్సర్ ల కోసం,కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటారో,మీ భవిష్యత్ తరాల కోసంతేల్చుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో నాటకాలు ఆడుతున్న ఈ దేశంలో ఎక్కడా లేని వర్గీకరణ తెలంగాణలోనే ఎందుకు ఇంప్లిమెంట్ చేశారని ప్రభుత్వాలను సూటిగా ప్రశ్నిస్తున్నాం మాల మహానాడు రాష్ట్ర యువజన నాయకులు స్వామి అన్నారు.

# ధాన్యం డబ్బులు ఇంకెన్నడు జమ చేస్తారు

- ధాన్యం తరలించి 15 రోజులు - ధాన్యం డబ్బుల కోసం రైతుల ఎదురుచూపు



**కొండపాక, నవంబర్ 16 (ప్రజా జ్యోతి ):-** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం తరలించి పక్షం రోజులకు పైగానే గడిచినా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతుల ఖాతాల్లో జమ కాలేదని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కల్లాలకు తరలించి వర్షాలకు నానుతూ మొలకలు వచ్చిన ధాన్యాన్ని ఆరబెడుతూ ఎన్నో ఇబ్బందులు పడి చివరకు లారీల ద్వారా మిల్లులకు తరలించారు. మిల్లులకు తరలించి 15 రోజులు గడుస్తున్నప్పటికీ ఏ రైతుకు ధాన్యం డబ్బులు అందలేదు. పెట్టుబడుల సమయం కావడం వల్ల ధాన్యం డబ్బులు అందకపోవడంతో రైతులు తీవ్ర అవస్తలు పడుతున్నారు .ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని కోరుకుంటున్నారు .నాయకులు మాత్రం మిల్లులకు తరలించిన 48గంటలలో రైతులకు ధాన్యాన్ని నగదు చెల్లిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు .నాయకుల మాటలు ప్రకటనల వరకే ఉన్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఖాతాలలో చెల్లింపులు వేగవంతం చేయాలని కోరుకుంటున్నారు

## జయవర్ధన్ రెడ్డి వివాహానికి హాజరైన హరీష్ రావు



**చిన్నకోదూరు, నవంబర్16, (ప్రజా జ్యోతి):-** సికింద్లాపూర్ మాజీ సర్పంచ్ మొసర్ల జయవర్ధన్ రెడ్డి-శ్రావణి రెడ్డిల వివాహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హాజరయ్యారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ సుఖసంతోషాలతో కూడిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.


## శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ హైమావతి జాతర ఏర్పాట్లపై సమీక్ష




**కొమురవెల్లి, నవంబర్ 16(ప్రజా జ్యోతి):-** సిద్దిపేట జిల్లా పాలనాధికారి హైమావతి కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించారు. స్వామి వారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని, అర్చకులు వేదాశీర్వచనం చేశారు. దేవస్థానం తరఫున ఆమెకు ప్రసాదం మరియు శేషవస్త్రాలు అందజేశారు.అనంతరం కలక్టర్ హేమవతి మాట్లాడుతూ రాబోయే స్వామివారి కళ్యాణం మరియు బ్రహ్మోత్సవాల జాతర ఏర్పాట్ల పురోగతిని దేవస్థానం ఈవో టంకశాల వెంకటేష్ తో సమీక్షించారు. భక్తుల రాకపోకలు, సదుపాయాలు, భద్రత, శానిటేషన్ వంటి అంశాలపై అధికారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వాహన అధికారి బుద్ది శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, స్థానాచారులు మల్లయ్య, అర్చకులు ఆంజనేయులు, మనోహర్, డిపిఒ, ఎంపీడీవో, ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాములు నేత

ఘనంగా సన్మానించిన లబ్ధిదారులు



**జహీరాబాద్, నవంబర్ 16 (ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల గురించి నిజమైన పేదలకు అందాలు అని చెప్పి తరచుగానే రకాల పోరాటాలు చేస్తూ తన వార్డులో నివసిస్తున్న నిరుపేదలకు దాదాపు 125 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పియడం జరిగింది. అంటే వాళ్ల వాడు ప్రజలతోనే దరఖాస్తులు చేయించడంతో మొదులుకొని నిరుపేదలను గుర్తించి దగ్గరుండి మరి విచారణ చేయించడం జరిగింది. విచారణలో మెజార్టీగా నిరుపేదలు తేలడంతో వారికి డ్రా నిర్వ హించగా 125 పైచిలుకు గృహాలు 11వ నంబర్ వార్డ్ కు దక్కినయి దక్కిన వాళు ళ తరచుగా గృహప్రవేశాలు నిర్వహించడంతో ఆదివారం నిర్వహించిన గృహప్రవేశం కాలనీ లోని సునీత భర్త రఘు వీరి ఆహ్వానం మేరకు గృహప్రవేశానికి వెళ్లగా ఘనంగా సన్మానించి కొన్ని రకాల సమస్యలు తన దృష్టికి తీసుకు వచారు. వాటి గురించి పోరాటం చేసి తప్ప కుండా అద్దెలా చూస్తానని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు జహీరాబాద్ బస్టాండ్ నుండి ఒక బస్సును ప్రత్యేకంగా కేటాయించినట్లయితే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఎంతో పెద్ద సౌకర్య వంతంగా ఉంటుందని కోరినారు. అదేవిధంగా కొన్ని రకాల మౌలిక సదుపాయాలు మంచి నీరు వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నా మని తెలిపినారు. దీనికి వెంటనే స్పందించి పురపాలక సంఘం కమిషనర్ తో మాట్లాడగా అక్కడున్న పరిసరాలు అన్నిటిని కూడా శుభ్రం చేయిస్తానని నిరంతరం వాటర్ సప్లై అద్దెలా చూస్తానని వీధిలైట్లు కూడా ఏర్పాటు చేస్తా మని హామీ ఇచ్చినారు. కొంతమంది లబ్ధి దారులు తనతో కలిసి వస్తే జహీరాబాద్ డిపో మేనేజర్ తో మాట్లాడి ప్రత్యేక బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తానని తెలిపినారు. అదేవిధంగా కొన్ని రకాల మౌలిక సదుపాయాలు మంచి నీరు వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నా మని తెలిపినారు. దీనికి వెంటనే స్పందించి పురపాలక సంఘం కమిషనర్ తో మాట్లాడగా అక్కడున్న పరిసరాలు అన్నిటిని కూడా శుభ్రం చేయిస్తానని నిరంతరం వాటర్ సప్లై అద్దెలా చూస్తానని వీధిలైట్లు కూడా ఏర్పాటు చేస్తా మని హామీ ఇచ్చినారు. కొంతమంది లబ్ధి దారులు తనతో కలిసి వస్తే జహీరాబాద్ డిపో మేనేజర్ తో మాట్లాడి ప్రత్యేక బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తానని తెలిపినారు. దీనికి సంతోషించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధి దారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిఆర్సి రిపోర్టుని తెప్పించుకొని వెంటనే ఫిట్మెంట్ ప్రకటించాలి

- టిఎస్ యూటిఎఫ్ సిద్దిపేట శాఖ జిల్లా కార్యదర్శి చేర్యాల రామచంద్రం



**గజ్వేల్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి రిపోర్టు వెంటనే తెప్పించుకొని ఫిట్మెంట్ ప్రకటించాలని పెండింగ్ లో ఉన్న డిఏలు వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ టిఎస్ యూటిఎఫ్ సిద్దిపేట శాఖ జిల్లా కార్యదర్శి చేర్యాల రామచంద్రం అన్నారు. విద్య హక్కు చట్టాన్ని 23 ను సవరించి ఉపాధ్యాయులకు భారంగా మారిన టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని అలాగే ఐటీ స్లాబ్లని సవరించాలని ,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 8వ పిఆర్సి కమిటీ యొక్క నిబంధనలు మార్చాలని వారి డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన మెనూ ను గురుకులాల వలె మార్చి అందించాలన్నారు.ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు.ప్రతి ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలి.రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఉద్యోగులకి రావాల్సిన బెనిఫిట్స్ ని అలాగే ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న బిల్స్ వెంటనే క్లియర్ చేయాలని కోరారు.

## పేదల వైద్య సేవలకు సహకారం ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్ నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** నిరుపేదలకు వైద్య సేవలను అందించేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. మైలారగడ్డకు చెందిన ధాత్రిక రిషిక (22) అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమైన విషయం తెలుసుకున్న పద్మారావు గౌడ్, ఆమె చికిత్స నిమిత్తం ?2 లక్షల విలువైన ఎల్.ఓ.సీ. పత్రాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి తన కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ, "అత్యవసర సందర్భాల్లో సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు సితాఫలమండీలోని మా క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించవచ్చు" అని సూచించారు.

# సమతుల్య ఆహారంతోనే రోగాలు నయం





**- వ్యాధుల బారిన పడినప్పుడు వైద్యుల సలహా మేరకు నడుచుకోవాలి**

**- రోగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వైద్య బృందం**

**- తాండూర్ డిఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్**

**తాండూరు నవంబర్ 16 ప్రజాజ్యోతి :** ప్రతి ఒక్కరు నిత్యం సమతుల్యమైన ఆహారం తీసుకుంటేనే రోగాలు నయం అవుతాయని తాండూరు డిఎంహెచ్వో డాక్టర్ రవీంద్ర యాదవ్ సూచించారు. ఆదివారం రోజు టిబి అభియాన్ ముక్తు కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలోని ప్రభుత్వ టీబీ యూనిట్ లో టిబి వ్యాధి బారిన పడిన కొందరు వ్యాధి గ్రస్తులకు (పేషెంట్స్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు పట్టణంలోని బసవ కంటి హాస్పిటల్, సంజీవని హాస్పిటల్ కు చెందిన నిర్వాహకులు రోగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు అయన చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన కానీ తినే అలవాట్ల ద్వారా కానీ కొన్ని జబ్బులు రావడం సాధనమేనని చెప్పారు. వాటిని తగ్గించుకోవడానికి మన చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు. నిత్యం తీసుకునే ఆహారాన్ని సమతుల్యంగా తీసుకోవడంతో పాటు మంచి ఆహారాన్ని తీసుకోవడంతో వచ్చిన జబ్బులు నయమవుతాయని చెప్పారు. ఎలాంటి జబ్బులు వచ్చిన ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అవి కేవలం మనం తినే ఆహారపు అలవాట్ల ద్వారానే బలహీనంగా ఏర్పడినప్పుడు వ్యాధుల బారిన పడటం జరుగుతుందన్నారు. అట్టి వ్యాధులను తగ్గించుకునేందుకు వైద్యుల సూచనల మేరకు ఆహారపు అలవాట్లలో మార్పులు చేయడంతో పాటు సమతుల్యమైన మంచి ఆహారాన్ని తీసుకుంటే వ్యాధులు నయం అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ అనూష, పార్మసి క్లినిక్ వైద్యురాలు ఝాన్సీ, సూపర్వైజర్ అంబికా, రాజేశ్వరి,నిర్మల, కృష్ణ తదితరున్నారు.

## రోడ్డును అక్రమంగా తవ్విన వ్యక్తులపై చర్య తీసుకోవాలి

**- తాండూర్ పట్టణ సిఐకి ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు**



**తాండూరు నవంబర్ 16 ప్రజాజ్యోతి :** సమస్య పరిష్కారం కోసం ధర్నాలు రాస్తారోకోలు చేస్తారు కానీ అక్రమంగా ప్రజలు రాకపోకలు సాగించే రోడ్డును తవ్వడమేంటని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు మల్లేశం ప్రశ్నించారు. శనివారం రోజు తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్డు మార్గం రాయల్ కంటా నుంచి లింకు రోడ్డుగా ఉన్న వార్డ్ నెంబర్ 7లో రోడ్డు నిర్మించాలంటూ దౌర్జన్యంగా జెసిబి సహాయంతో రోడ్డును ధ్వంసం చేసిన వ్యక్తులతో పాటు జెసిబిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అక్కడికి వెళ్లిన ప్రభుత్వ అధికారులను దూషించడం బూతులు తిట్టడం బెదిరించడం వంటివి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సమస్య ఏర్పడినప్పుడు పరిష్కారం కోసం ఉద్యమిస్తారు రాస్తారోకోలు చేస్తారు కానీ ఇలా దౌర్జన్యంగా రోడ్డుని తవ్వడం ఇది ఎన్నడు జరగలేదని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోకుంటే గల్లికొకరు తయారై ఇలాంటి వ్యవహారాలు చేయడానికి అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తాండూరు నియోజకవర్గ కన్వీనర్ రజనీకాంత్, అంతారం కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్, ప్రహ్లాద్ జాదవ్ తదితరులు ఉన్నారు.

# తాండూరులో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

**- ఏ ఎన్ యంల పెండింగ్ వేతనాలు చెల్లించాలి - సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్**



**తాండూరు, నవంబర్ 16 ప్రజాజ్యోతి :** తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ విభాగాలలో కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా కార్మికులుగా పనిచేస్తున్న అనేకమందికి అత్యవసర వైద్య సేవలు అందించడం కోసం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్ఐ, ఫీఎఫ్ ల పేరుతో కాంటాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికుల నుండి వేతనాలు కోత విధిస్తు న్న కూడ ఏమాత్రం వారికి ఉపయోగపడని విధంగా మారిందని చెప్పారు. ఎలాంటి ప్రయోజనం లేకపోయినా కూడ ఈఎస్ఐ,ఫీఎఫ్ లంటూ చాలీచాలని వేతనాలలో కోతలు విధించడం తప్ప ఏ విధమైన ఉపయోగం లేదన్నారు. వికారాబాద్ జిల్లా డీసీఎల్ ఆఫీసును వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికుల కోసం కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి కార్మిక చట్టాలు అమలు చేస్తున్నారా లేదా అనే దానిపై జిల్లా డీసీఎల్ అధికారులు పర్యవేక్షించాల్సింది ఉండగా ఎవరు పట్టించుకునే అవకాశం లేకపోయిందని గుర్తించారు. యజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహారిస్తూ కార్మికుల శ్రమ దోపిడీకి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక హక్కులని కాలరాస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదని సిమెంటు ఫ్యాక్టరీలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ ఆసుపత్రి వైద్య ద్వారా వైద్య సేవలు లభించడం లేదని చెప్పారు. వికారాబాద్ జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ వైద్య సేవలు నామమాత్రం గానే ఉన్నాయన్నారు. వైద్యరంగంలో ఎనలేని సేవ చేస్తున్న ఏఎన్ఎం లకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ ఆసుపత్రితో పాటు జిల్లా కార్మిక శాఖ అధికారి పర్యవేక్షణ ఉండాలన్నారు. సిఐటియు జిల్లా కో శాధికారి బుస చంద్రయ్య, తాండూర్ డివిజన్ నాయకులు కృష్ణ, లక్ష్మణ్, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా బోనమ్మ జాతర ఉత్సవాలు

**- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే - అమ్మవారిని ఆశీస్సులు అందరి పైన ఉండాలి**

**- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు, నవంబర్ 16 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణం పాత తాండూరు మాణిక్ నగర్ లో గల శ్రీ బోనమ్మ మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదనం కార్యక్రమంలో భక్తులకు అన్నదానాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత గల బోనమ్మ మాత జాతర ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా జాతర ఉత్సవాలు ఇంత ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. అమ్మ వారి ఆశీస్సులు తాండూర్ నియోజకవర్గ ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు, రాజకీయ నాయకులు,స్థానిక యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# నేపాలీ ముఠా దొంగతనం సంచలనం



**- 50 లక్షలు విలువైన నగదు బంగారు మాయం**





**బోయిన్ పల్లి, నవంబర్ 16. (ప్రజాజ్యోతి) :** కార్ఖానా పి ఎస్ పరిధిలో నేపాలీ ముఠా చోరీ కి పాల్పడింది.దాదాపు 50 లక్షల విలువైన నగదు,బంగారు నగలు అపహరించుకొని పరారయ్యారు.గన్ రాక్ ఎంక్లేవ్ లో నివాసం ఉండే కెప్టెన్ గిరి అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఇతని ఇంట్లో పని చేస్తున్న ఇద్దరు నేపాలి దంపతులు పక్కా ప్రణాళిక ప్రకారం దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లో పని చేసే నేపాల్ కు చెందిన రాజేంద్ర సాహి అతని భార్య పూజలు మరొక నలుగురితో కలిసి దొంగతనం చేసినట్లు తెలిపారు.ఇంట్లోనే పని చేసే నేపాలి దంపతులు మరో నలుగురితో కలిసి ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు.సినీ ఫక్కిలో ఇంటి యజమాని కాళ్లు చేతులు కట్టేసి, మూతికి ప్లాస్టర్ వేసి నగదు నగలను అపహరించుకొని పరారయ్యారు. ఆయన మొహానికి కాళ్లకు సైతం గాయాలయ్యాయి. 25 తులాల బంగారు ఆభరణాలతో పాటు 23 లక్షల నగదు అపహరణ కు గురైనట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని కార్ఖానా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. క్రైమ్ టీమ్ లతో సీసీ కెమెరాలు ఆధారంగా పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.

## అందెశ్రీ కుటుంబానికి ఆదుకుంటాం సీఎం సతీమణి గీత రెడ్డి





**సికింద్రాబాద్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సతీమణి గీత రెడ్డి, హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి శుక్రవారం లాలాపేట్లోని అందెశ్రీ నివాసానికి చేరుకుని, ఇటీవల అందెశ్రీ కుటుంబంలో సంభవించిన విషాద ఘటనపై వారు ప్రత్యక్షంగా సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన గీత రెడ్డి, వారి బాధ సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. అవసరమైన సహాయం కోసం ముందుండి చర్యలు తీసుకుంటానని ఆమె ప్రకటించారు. డిప్యూటీ మేయర్ శ్రీలత కూడా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, స్థానికంగా అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భన సందర్భంగా ప్రాంతీయ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందమూరి నగర్‌లో రూ.6 లక్షల భూగర్భ డ్రైనేజీ పనుల ప్రారంభం



**నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద చేతుల మీదుగా శంకుస్థాపన**




**బోయిన్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) :** బోయిన్ పల్లి పరిధిలోని కంటోన్మెంట్ 6వ వార్డు నందమూరి నగర్‌లో బోర్డు నిధులతో రూ.6 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ పనులకు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖర్జున్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన భానుక నర్మద మల్లిఖర్జున్ ఇలా తెలిపారు. 2008లో నేను ఎన్నికైన తరువాత సుమారు 80 మందికి వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్లు మంజూరు చేయించాను. ప్రతి లైనులో భూగర్భ డ్రెయినేజీ సదుపాయం కల్పించేందుకు అప్పటినుండి చర్యలు తీసుకుంటూ వస్తున్నాం పేర్కొన్నారు.అదే విధంగా,ఆ సమయంలో త్రాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా కావటంతో అనేక సమస్యలు ఎదురయ్యాయి.

ఈ విషయాన్ని అప్పటి సీఈవో సుజాత గుప్తా కి వివరించగా, వెంటనే 1 కోటి పైపులైన్‌కు మంజూరు సాధించాను. పనులు ప్రారంభమైనప్పుడే ఎన్నికలు రావడంతో అవి పూర్తికాలేదు అని చెప్పారు.ప్రస్తుతం ప్రారంభమైన డ్రైనేజీ పనులతో పాటు, పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతాం. కంటోన్మెంట్ బోర్డు కూడా పూర్తి సహకారం అందిస్తోంది, అని బానుక నర్మద తెలిపారు. కార్యక్రమానికి స్థానిక బస్తీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని పాల్గొన్నారు.

## చిన్న కొమురయ్య మరణం


**- పార్థివదేహానికి కార్పొరేటర్ నరసింహ యాదవ్ శ్రద్ధాంజలి**



**బోయిన్ పల్లి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన పల్లి 119 డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెలిమిలి పోచయ్య తండ్రి చిన్న కొమురయ్య (85) శనివారం మధ్యాహ్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.అనంతరం కుటుంబ సభ్యులు చిన్న కొమురయ్య పార్థివదేహాన్ని హైదరాబాదు నుండి వారి స్వగ్రామం గట్ల మల్యాల, నంగునూరు మండలం, సిద్దిపేట్ జిల్లా కు తరలించారు.ఆదివారం ఉదయం ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్వగ్రామానికి వెళ్లి చిన్న కొమురయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ , సెక్రటరీ హరినాథ్, బుర్రి యాదగిరి, పిట్ల రాజు, గుడి రాజు, రాజు గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహం జంపన ప్రతాప్

**- జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మెరిసిన చిన్నారులకు ఘన సత్కారం**



**బోయిన్‌పల్లి, నవంబర్ 16 (ప్రజా జ్యోతి) :** 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచి మెడల్స్ సాధించిన చిన్నారులను కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ జంపన ప్రతాప్ ఆదివారం ఘనంగా సత్కరించారు. జిల్లా స్థాయిలో జరిగిన రైటింగ్ కాంపిటిషన్లో ఎంకెఅర్ హై స్కూల్‌కు చెందిన విద్యార్థి ఎన్. ద్వారాక మణి పురస్కారం అందుకోగా, కబడ్డీతో పాటు ఇతర క్రీడా విభాగాల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులు కూడా ఈ కార్యక్రమంలో గౌరవించబడ్డారు. జంపన ప్రతాప్ వారిని శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం నిరం తరంగా అందజేస్తున్నాం. చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీయడం మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, కరణ్ సింగ్, శివ, అరుణ్ యాదవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.





## స్నేహ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనభోజనాలు - చిల్డ్రన్స్ డే వేడుకలు

**బోయిన్ పల్లి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి119 డివిజన్‌లోని స్నేహ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా వనభోజనాలు, చిల్డ్రన్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో వేణుగోపాల్ సింగ్ దంపతులు, సోమ బాల రాజేశం దంపతులు పాల్గొని కార్తీకమాస ఆరాధనలో భాగస్వాములయ్యారు. అలాగే కార్యక్రమంలో సుధాకర్, దివాకర్, కృష్ణయ్య, కొండారావు, లింగం,పిల్లలు, సీనియర్ సిటిజన్లు కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, వనభోజనాలు నిర్వహించడంతో కార్యక్రమ ప్రాంగణం ఉత్సాహంగా మారింది.



## సత్యనారాయణ శారద కుటుంబానికి మిరియాల ప్రీతమ్ ఆర్థిక సాయం





**శేరిలింగంపల్లి, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్,ఇందిరానగర్ బస్తికి చెందిన సత్యనారాయణ శారద కుటుంబం ఇటీవల లో పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కొడుకు, కోడలు మరణంతో వారి పిల్లల చదువు బాధ్యతలు మంచిగా నెరవేర్చుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ కుటుంబానికి మిరియాల ప్రీతమ్ ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ,పిల్లలు బాగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించాలి. తద్వారా నానమ్మ తాతల్ని గౌరవంగా చూసుకోవాలని,వారి కుటుంబానికి తగిన సహాయం అందించాలని తెలిపారు. ప్రజల్లో కూడా సహానుభూతి కలిగి,ఈ కుటుంబానికి తోచినంత ఆర్థిక సహాయం అందించాలి అని పిలుపునిచ్చారు.అలాగే మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు,సమాజంలో ఇలాంటి బాధిత కుటుంబాలకు ముందుండి సహాయం అందించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం
### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కథలాపూర్, నవంబర్ 16(ప్రజాజ్యోతి):
పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కథలాపూర్ మండలంలోని పోతారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకున్న పెంటల బుజ్జమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది



శ్రీనివాస్ ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా బుజ్జమ్మకు నూతన వస్త్రాలు కానుకగా అందజేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులను స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది ఇళ్లు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ విజయానికి కృషిచేసిన మండల కాంగ్రెస్ నాయకులను అభినందిస్తూ రాబోయే స్థానిక సంస్థల్లో అదే ఉత్సాహంతో పార్టీ గెలుపుకు కృషి చేయాలని మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలంటూ వారితో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పీసీసీ తోట్ల అంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎంపీటీసీ పులి శిరీష హరిప్రసాద్, సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ, వెగ్యారపు శ్రీహరి, లింగా గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తులసి దామోదర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి నవంబర్ 16 (ప్రజా జ్యోతి)
జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఆదివారం రోజు వాసుదేవ ఇండస్ట్రీ బైల్ రైస్ మిల్ అధ్యక్షులు బొంగోని రాజా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తులసి దామోదర కళ్యాణ మహోత్సవం,కార్తిక మాస వన భోజనాలల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం కార్తిక మాస వనభోజనాలలో పాల్గొన్నారు.స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో ఉండాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, మేడిపల్లి మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు నరేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుందారపు జలంధర్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, అంగడి ఆనంద్, శ్రీపతి దామోదర్, రావు శ్రీనివాసరావు మారుతి గౌడ్ పుల్లూరి దేవయ్య, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు : జిల్లా ఎస్పి అశోక్ కుమార్....
### మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు..

జగిత్యాల ప్రతినిధి, నవంబర్16,ప్రజాజ్యోతి..
మత్తులో వాహనాలు నడపడం చట్ట విరుద్ధమే కాకుండా, సమాజానికి తీవ్ర ముప్పు అని,డ్రంకన్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ విధానంతో కఠిన చర్యలు ఉంటాయని,ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు.



గడిచిన 10 నెలల్లో జిల్లా వ్యాప్తంగా 8686 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై 304–II ఐ పి సి సెక్షన్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు, జిల్లా లో రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిరంతరం జరుగుతాయని, డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ, ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు..

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శన

కొడిమ్యాల,నవంబర్ 16,(ప్రజాజ్యోతి):
మండలంలోని అప్పారావుపేట,కొడిమ్యాల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డీవో రఘువరన్



సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా కొనుగోలు వివరాలు,తేమ శాతం,లోడింగ్ తదితర వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకోవడం జరిగింది.సివిల్ సప్లై అధికారులతో రైస్ మిల్లుల గురించి మాట్లాడారు.ఆయన వెంట ఏపియం మల్లేశం,సీసీ వీర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు చోరికి కుట్ర

### -ఓటు చోరీ నీ అరికట్టాల్సిన బాధ్యత జిల్లా అధికారుల పై ఉంది
### -మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, నవంబర్ 16,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి ప్రత్యేకత ఉంది ఉమ్మడి రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద వర్గాల అందరికీ ఇల్లు కల్పించాలని ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా నూకపల్లి లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి తో పాటు 100 ఎకరాల ప్రైవేట్ పట్టా భూములు సేకరించి 4000 మందిని గుర్తించి.ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉండగా, యధావిధిగా నిర్మాణం పూర్తి చేసి ఉంటే 4000 మంది సొంత ఇంటి యజమానులు అయ్యేవారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం మౌలిక వసతులు త్రాగునీరు కు రూ.14.5 కోట్లు, రోడ్డు,విద్యుత్, సౌకర్యాల కోసం రూ.18 కోట్లు కేటాయించారు. జగిత్యాల మున్సిపాలిటీ లో రెండు వార్డులు అదనంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించి, పౌరుల సౌకర్యం కోసం రెండు వార్డులు 49,50 మంజూరు చేశారు.లబ్ధిదారులు తక్షణమే ఇళ్లలో చేరేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ప్రజాపాలనలో విజ్ఞప్తి ప్రజావాణి లో విజ్ఞప్తి చేసుకున్న వారిలో 530 మందికి కేటాయించారు.

తాత్కాలికంగా ఉన్న వార్డు ఓటరు లిస్ట్ నుండి తొలగించి, ఇల్లు కేటాయించిన 3500 లబ్ధి దారులను వారి ఇళ్ల లోకి తరలించాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది.240 కోట్ల వ్యయంతో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారు నూకపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో 3500 లబ్ధిదారులు సుమారు 10 వేల ఓటర్లు ఉన్నారు.జగిత్యాలలో 50 వార్డుల్ ఒక్కో వార్డులో 200 ఓట్లు ఉండే అవకాశం ఉంది ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.మున్సిపల్ ఎన్నికల్లో కుట్ర కొనసాగుతుంది. డెడ్లెన్ ఏర్పాటు చేసి, ఇళ్ల లోకి చేరలేని వారి ఇళ్లు నిజంగా ఇళ్లు లేని వారికి కేటాయించే అవకాశం ఉంటుంది.స్థానికంగా కళ్లకు కట్టినట్లు ఓటు చోరీ కనపడుతుంది.నూకపల్లి డబుల్



బెడ్రూం పథకం ఏటీఎం గా మారింది.రాజకీయ నాయకులకు రాజకీయంగా, ఆర్థికంగా ఏటీఎం గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటు చోరీ కుట్ర తో లబ్ది పొందే వారు ఎవరు. ఓటు చోరీ అరికట్టే బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉంది.లబ్ధిదారులు తాత్కాలికంగా ఉంటున్న ఓటు తరలించాలి లేదంటే ఎన్నికల ప్రక్రియను పరిహాసం చేసినట్టు అవుతుంది. అక్రమ ఇసుక రవాణా బెల్ట్ షాపు లా మారింది. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారుల పై ఉంది.అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారుల పై ఉంది అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# సమస్యలు పేరుకుపోయినా చర్యలు మాత్రం శూన్యం

- గుంతలమయంలో రోడ్లు
- ఐదేళ్లుగా ఖాళీ ఉన్న బిల్ కలెక్టర్ పోస్ట్
- నిధులు లేక ఆగిపోయిన మహిళా సంఘ భవనం

మల్లాపూర్ నవంబర్ 16,ప్రజాజ్యోతి :
మండలంలోని మొగిలిపేట గ్రామం అభివృద్ధి పేరుతో సంవత్సరాలు గడుస్తున్నా, ప్రజలకు ఉపశమనం కలిగించే ఒక్క పని కూడా సాగకపోవడంతో గ్రామస్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. సమస్యల నిలయంగా మొగిలిపేట గ్రామం ఉన్నప్పటికీ పరిష్కారం మాత్రం కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు.రోడ్లు బాగాలేక ఇండ్లలోకి దుమ్ము చేరుతున్నప్పటికీ శాఖ అధికారులు ఆవైపు చూడడం లేదని, గ్రామపంచాయతీలో సిబ్బంది కొరతతో పనులు సక్రమంగా జరుగుతలేవని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**- ఎవరూ పట్టించుకోని ఖాళీలు... వేగంగా జరగని పంచాయతీ పనులు**

గ్రామ పంచాయతీలో బిల్ కలెక్టర్ పోస్ట్ మూడేళ్లుగా ఖాళీ. అదేం చిన్న విషయం కాదు. పన్నులు, రికార్డులు, పథకాల అమలు అన్నీ సక్రమంగా సాగాలంటే ఈ పోస్టు కీలకం. అదేవిధంగా ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్



లేకుండా పథకాల పర్యవేక్షణ పూర్తిగా నీరసించింది. ఈ రెండు పోస్టులు లేక ప్రజల పనులు సంవత్సరాలుగా అట్టకెక్కుతున్నాయని గ్రామస్థుల ఆరోపణ ఉన్నాయి.

– కంప్యూటర్ లేని పంచాయతీ... డిజిటల్ యుగంలో మొగిలిపేట మాత్రం చీకట్లోనే
ప్రభుత్వ కార్యాలయాలు డిజిటల్ వైపు అడుగులు వేస్తుంటే... మొగిలిపేట పంచాయతీలో మాత్రం ఒక కంప్యూటర్ కూడా లేకపోవడం ప్రజల్ని ఇబ్బందుల్లో పడేసింది. ధృవపత్రం కోసం, పథకాల నమోదు కోసం, సర్వే వివరాల కోసం ప్రజలు ఇతర గ్రామాలకు తిరగాలి. గ్రామంలోనే చేయాల్సిన పని గ్రహాంతర ప్రయాణంలా మారిందని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రధాన రహదారి గుంతల మయం-ప్రమాదాలకు అడ్డా**

గ్రామం మీదుగా సాగాల్సిన ప్రధాన రహదారి గుంతలతో నిండి ప్రమాదాల బాటగా మారింది. వర్షం పడితే గుంతలు నీటితో నిండిపడి చిన్న చెరువుల్లా మారిపోతుండగా, ఎండలో దుమ్ము ఎగిసి ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. బైకులు, ఆటోలు నియంత్రణ కోల్పోయి జారిపడే పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు.చిన్న పిల్లలు, వృద్ధులు ఈ రోడ్డుపై నడవడమే ఓ రిస్క్‌గా మారింది. రోడ్డుపై ఇన్ని గుంతలు ఉన్నప్పటికీ రోడ్డు మరమ్మత్తులపై అధికారులు దృష్టి సారించలేదని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- మధ్యలోనే ఆగిపోయిన మహిళా సంఘు భవనం- పూర్తికాని పల్లె దవాఖాన**

మహిళలకు సౌకర్యంగా ఉండాల్సిన మహిళా సంఘు భవనం, గ్రామ ఆరోగ్యానికి ఉపయోగపడాల్సిన పల్లె దవాఖాన పనులు అర్ధాంతరంగా ఆగిపోయి నెలల తరబడి అలాగే ఉండిపోయాయి. "పనులు మొదలుపెట్టడం తెలిసింది..పూర్తిచేయడం మాత్రం ఎవరి బాధ్యత?" అని గ్రామస్థుల ప్రశ్నిస్తున్నారు.సమస్యలు కట్టలు తెంచుకుని వచ్చేస్తున్నా...పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదు. ఈ పరిస్థితిని మార్చి, మొగిలిపేటకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు సంబంధిత శాఖల అధికారులను కోరుతున్నారు.

## లక్ష్మీపూర్ గ్రామంలో ఉచిత ఓటర్ నమోదు కార్యక్రమం
### ఓటు నమోదు చేసుకున్న లక్ష్మీపూర్ యువత

మానకొండూర్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి)
మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ రంగు బాస్కరాచారి, మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు విధిగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామం లో 22 మంది ఓటు నమోదు చేసుకున్నారు.ప్రజాస్వామ్యం కాపాడాలంటే ఓటు హక్కుతోనే సాధ్యమని అన్నారు.



ఈ కార్యక్రమంలో పోచంపల్లి శ్రీనివాస్, ఉప్పు సాయినితీష్ పటేల్, బండారి హరీష్, గుండేటి సంపత్, కూకట్ల చంద్రయ్య, బుమల్ల శ్రీనివాస్, ఎడ్ల నరేష్, రాపాక రంగస్వామి, చంద్రయ్య, ఓదెలు, ఉదయ్, సురేష్, నవీన్, శ్రీనివాస్, అరవింద్ పాల్గొన్నారు.

## అయ్యప్ప "మండల' పూజ మరియు "ధ్వజారోహణ "మహోత్సవం ప్రారంభం

ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలో అయ్యప్ప దేవాలయములో ఆదివారము రోజున మండల పూజా మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు .ఉదయం సుప్రభాత సేవ, నవగ్రహ పూజ, గణపతి హోమం ,గణపతి సుబ్రహ్మణ్య పూజ, అయ్యప్ప స్వామి వారి విశేష అభిషేకం భిషేకం ,మంగళహారతి మంత్రపుష్పం, దాదాపు 200 మంది అయ్యప్ప స్వాములు భక్తులకు అన్నదానము కార్యక్రమాన్ని శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.



## బొప్పాపూర్ చెన్నకేశవ ఆలయంలో హైమాస్ లైట్ ఏర్పాటు
### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సొంత ఖర్చులతో....



ఎల్లారెడ్డిపేట నవంబర్ 16 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో పురాతన చెన్నకేశవ శివ ఆలయంలో గత నెలలో ఆలయ పున ప్రతిష్ట నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తాను చదువుకున్న గ్రామంలో ఐ మాస్ లైట్ కొరకు తన స్నేహితులు దృష్టికి తీసుకువెళ్లగా తన సొంత ఖర్చులతో ఆలయం ముందు ఐమాక్స్ లైట్ ఏర్పాటుచేసి తన భక్తి చాటుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బొప్పాపూర్ గ్రామస్తులు తన తోటి స్నేహితులు ఏర్పాటుకు సహకరించేందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం రోజున ఐమాక్స్ లైట్లు ఆలయ పెద్దలు ,గ్రామస్తులతో వెలిగించారు పలువురు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో వరుస కృష్ణ హరి ,బుచ్చిరెడ్డి ,వసంత్ కుమార్ ,ఎల్లారెడ్డి, కిషన్ రెడ్డి ,నరసింహారెడ్డి ,భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం
### మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్ నవంబర్ 16 ( ప్రజాజ్యోతి )
ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదలకు సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ చెప్పారు. ఆదివారం తిమ్మాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో పెరుక శివాని అనే లబ్ధిదారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలు డబుల్ బెడ్ రూమ్ నోచుకోలేదన్నారు. పేదలకు ఇళ్లు మంజూరు చేయాలన్న ధ్యా సే ఆ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయడం, ఆ ఇళ్ల గృహప్రవేశాలు పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ పూజల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, పోలు రాము, రమేష్ కొత్త



రాజిరెడ్డి, అబ్దుల్ రజాక్, చిరుతల యాదగిరి, గుంటి మల్లేశం, పెంట వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ డే శుభాకాంక్షలు తెలిపిన ముస్తాబాద్ మండల నాయకులు

ముస్తాబాద్ నవంబర్ 16 (ప్రజా జ్యోతి)
ప్రెస్ డే సందర్భంగా ప్రజల సమస్యలను, వారి అభిప్రాయాలను, సమాజంలో జరుగుతున్న మార్పులను నిష్పాక్షికంగా వెలుగులోకి తీసుకువస్తున్న ప్రతి జర్నలిస్ట్‌కు ప్రజా జ్యోతి ముస్తాబాద్ తరఫున హృదయపూర్వక



శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.మీడియా ప్రజాస్వామ్యానికి బలమైన స్థంభం. గ్రామీణ సమస్యలు, ప్రజా ఇబ్బందులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు ఏ అంశమైనా నిర్భయంగా ప్రజల దృష్టికి తీసుకువచ్చే పాత్రను మీడియా సమర్థవంతంగా నిర్వహిస్తోంది.ప్రజలు మరియు ప్రభుత్వాల మధ్య సమాచార సేతువులుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు అపూర్వమైనవి. సమయాన్ని, సౌకర్యాలను పక్కనపెట్టి 24 గంటలూ ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల అంకితభావం అభినందనీయం.ఈ ప్రెస్ డే సందర్భంగా అన్ని మీడియా మిత్రులకు ప్రజా జ్యోతి ముస్తాబాద్ పత్రిక తరఫున, శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి, నవంబర్ 16(ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన అక్షయ్,విష్ణులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రు. 5,000 ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే సహకారంతో వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుని అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

చొప్పదండి, నవంబర్ 16(ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన సూర విజయ్ (27) మృతి చెందిన విషయం విధితమే. కాగా మృతుని కుటుంబం పేదరికంలో ఉండడంతో బంధువులు అంత్యక్రియల ఆర్థిక సాయం కోసం రామకృష్ణ సేవా సమితిని సంప్రదించారు. స్పందించిన సేవ సమితి అధ్యక్షుడు కొప్పుల కనకయ్య రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి ఉపాధ్యక్షుడు శంకరయ్య, చెట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయంలో ధ్వజారోహణం

సత్తుపల్లి నవంబర్16(ప్రజా జ్యోతి )
పట్టణ శివారులో గల శ్రీ హరి హరాత్మక అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజా కార్యక్రమాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధ్వజారోహణం ధ్వజారోహణ ఏర్పాటు చేశారు. ఉదయం



దీక్షాదారులచే అయ్యగారి పేటలో కొలువై ఉన్న బొడ్డు రాయి, పోతురాజు దేవతలకు పూజా కార్యక్రమం నిర్వహించి, అయ్యప్ప స్వామి వారి ఉత్సవ విగ్రహం ఊరేగింపుగా గ్రామోత్సవం సత్తుపల్లి పురవీధుల్లో నిర్వహించి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి బొంతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దురిశేటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వేణు, బాబు భాస్కర్, నాగళ్ళ ప్రసాద్, సురేష్ ఆచార్యులు, నాగు స్వామి, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రైస్ మిల్ ప్రారంభించిన మట్టా దయానంద్

### సత్తుపల్లి దినదిన అభివృద్ధి చెందటం ఎంత ఉపయోగం

సత్తుపల్లి నవంబర్16(ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని తాళ్లమడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రైస్ ఇండస్ట్రీస్ ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం పాకలపాటి శ్రీనివాసరావు, వారి పార్ట్నర్స్ కి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ సత్తుపల్లి ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ,అభివృద్ధి పదంలో ముందు ఉండటంతో ఎంతోమందికి ఉపాధి కలుగుతుందని, దీని ద్వారా నిరుపేదలకు ఉపాధితో పాటు ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అఖిల భారత యాదవ మహాసభ వన సమారాధన

బూర్గంపహాడ్ ,నవంబర్17, (ప్రజా జ్యోతి):
బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న యాదవుల ఐక్యత సామాజిక చైతన్యం కోసం ఏర్పాటుచేసిన కార్తీకమాస వన సమారాధన కార్యక్రమం ఆదివారం మండల పరిధిలోని పుష్కర వనంలో ఘనంగా నిర్వహించారు. మండల కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ గల్లా నాగభూషయ్య యాదవ్,బూరం శ్రీనివాసరావు యాదవ్ అధ్యక్షతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాసరావు యాదవ్,గోకుల కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ నాగ సీతారాములు యాదవ్, యాదవ హక్కుల జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు కొడగాని పరమేష్ యాదవ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి వల్లపు యాకయ్య యాదవ్, ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు మేకలపల్లి బాబు యాదవ్, ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ యువజన జిల్లా అధ్యక్షులు చెప్పారు సింహాద్రి యాదవ్, తారపాక శ్రీకృష్ణ మందిర్ అధ్యక్షులు జోనేబోయిన రామారావు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన అధ్యక్షులు గొడపర్తి రాంబాబు యాదవ్ లు హాజరయ్యారు. వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి. మండలంలో తొలిసారి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషమని అన్నారు. యాదవుల ఐక్యత సామాజిక చైతన్యం కోసం ఏర్పాటుచేసిన ఈ వన సమారాధన అన్ని గ్రామాల కన్వీనర్లు కన్వీనర్ల సహకారంతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమారాధన కార్యక్రమాలు ప్రతి సంవత్సరం కొనసాగే విధంగా రాజకీయాలకు అతీతంగా యాదవులంతా ఐక్యంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు



చంద్రశేఖర్ యాదవ్, అఖిల భారత యాదవ సభ జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడి పుల్లారావు యాదవ్, యాదవ సంఘం నాయకులు గోసు రామారావు, లింగరాజు, మార్తి శ్రీనివాసరావు యాదవ్, లింగయ్య యాదవ్, మట్టపల్లి సాగర్ యాదవ్, పృథ్వీ యాదవ్, దేవేందర్ యాదవ్, మల్లు బాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్ష కార్యదర్శులు చేతుల పెదవీర్రాజు యాదవ్, దేగల ధర్మయ్య యాదవ్, మండల కోఆర్డినేష్ కమిటీ సభ్యులు నరసింహారావు యాదవ్,చేతుల వీర్రాజు, బుస్కాని నరేష్ యాదవ్, జక్కుల రాంబాబు యాదవ్, శీలం బ్రదర్స్ యాదవ్, చంద్రసేన యాదవ్, బొడ్డు నాగరాజు యాదవ్, పాండు యాదవ్, రాధాకృష్ణ యాదవ్, పాండవులు దర్గయ్య యాదవ్, చేతుల వాసు యాదవ్, వీరబోయిన సంజీవరావు యాదవ్, చుక్క నరేష్ యాదవ్ ఉపేందర్ యాదవ్, తాటికాయల సతీష్ యాదవ్, పిడుగువంశీ యాదవ్, పిడుగు కొండలరావు యాదవ్ వెంకట రామారావు యాదవ్, బండారి సత్యనారాయణ యాదవ్, మల్లేపూడి గణేష్ యాదవ్, చల్లా రంజిత్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, బూరం మల్లేష్ యాదవ్, బండారు మహేష్ యాదవ్, చేతుల ఆనంద్ యాదవ్, శ్రీనివాసరావు యాదవ్ కందుల రాము యాదవ్, నరసింహారావు యాదవ్, రమేష్ యాదవ్, రాజు యాదవ్ శ్రీరామ్ యాదవ్ ,మహేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మహిళలు గ్రామ పెద్దలు, యువతీ యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హంతకుల తేల్చేవరకూ పోరాటం

- 19న కాంగ్రెస్, బీజేపేతర పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం
- ప్రజాస్వామ్యవాదులతో కలిసి నిరసన కార్యక్రమాలు
- పోలీసు కార్యాలయాల ముట్టడికి కార్యాచరణ
- డిప్యూటీ సీఎం భట్టీ ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రైతుసంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్ష,కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ 17 రోజులు అవుతున్నా దోషులను తేల్చటంలో పోలీసుశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపడుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు తెలిపారు. 19వ తేదీన కాంగ్రెస్, బీజేపీతర అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీనికి ప్రజాస్వామ్య,ప్రజాతంత్రవాదులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమస్యను ఇలా వదిలే ప్రసక్తే లేదని,నేరస్తులను అరెస్టు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు.అధికార పార్టీ ఒత్తిడి, ముఖ్యంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు. సామినేని హత్య కేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలగ్గి ఎంక్వైరీని ఇలాగే జాప్యం చేస్తే ఆందోళనలు చేపడుతామనీ హెచ్చరించారు.అఖిలపక్షాలు,ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ప్రకటించారు.కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణ సామినేని కేసు విషయంలో పోలీసు విచారణ కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణలా సాగుతోందని పోతినేని అన్నారు.హత్య జరిగిన రోజే నేరస్తులు ఫలానా వాళ్లని రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేశారని తెలిపారు.గ్రామానికి చెందిన ఐదుగురు ఈ హత్యా నిందితుల్లో ఉన్నారని ఆమె పిటిషన్ ఇచ్చినా పోలీసులు దానిని పూర్తిగా పక్కన పెట్టేసి రామారావుకు కుటుంబ సమస్యలు ఏమున్నాయి.ఆయనకు పార్టీలో అంతర్గత సమస్యలు ఏమైనా ఉన్నాయా,ఆర్థిక సమస్యలు ఏమున్నాయి,రామారావు కుమారులు,కుమార్తె,మనవళ్లు,మనవరాళ్లు వాళ్లు చదువుకున్న కాలేజీలు, ఆ కళాశాలల్లో శత్రువులు ఎవరున్నారని పోలీసులు విచారిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు.నేరస్తులు ఫలానా వాళ్లూ అంటే వాళ్లను విచారించకపోగా, హత్య జరిగిన రోజు ఆ గ్రామ,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రెస్మీట్లు పెట్టి ఏ తప్పుడు ఆరోపణలైతే చేశారో ఆ ప్రచారాలకు అనుగుణంగా పోలీసు విచారణ సాగుతోందన్నారు. ఇలా ఎన్ని రోజులు పోలీసు విచారణ సాగించినా దోషులు తేలే పరిస్థితి లేదన్నారు. ఇదీ రాజకీయ హత్య అంటే పోలీసు కమిషనర్ ఏమాత్రం సహించలేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. జిల్లా అత్యున్నతమైన పోలీసు అధికారే ఇలా ఉన్నారంటే ఏ మేరకు అధికార పార్టీ ఒత్తిడి పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ హత్య వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ఎవరంటే వారిపైనే పోలీసు కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ రూపంలో విచారణ కొనసాగితే సభ్యసమాజం,ప్రజాస్వామ్యం ఏమవుతుందని ప్రశ్నించారు.తాము చేసిన నేరాన్ని తప్పించుకోవటం కోసం చేసే ప్రచారాన్ని నమ్మి విచారణ సాగిస్తే దోషులను ఎప్పటికీ పట్టుకోలేదని తాము సీపీకి సూచించినట్లు తెలిపారు. ఇప్పటికీ విచారించే పద్ధతిలో మార్పురాలేదన్నారు.తాము పాతర్లపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పెడదామని భావించే వ్యక్తిని, తమ పార్టీ పూర్తికాలం కార్యకర్తను, తమ పార్టీకి చెందిన రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేశు విచారణకు రమ్మని మధిర సీఐ ఫోన్ చేయటాన్ని బట్టి విచారణ ఎంత పక్కదోవ పట్టేలా వెళ్తుందో అర్థం చేసుకోవచ్చని విశ్లేషించారు.నేరస్తుల అరెస్ట్ చేసేదాకా ఉద్యమం ఈ సమస్యను ఇలా వదలకుండా నేరస్తులను అరెస్ట్ చేసే దాకా ఉద్యమించాలని నిర్ణయించుకున్నామని సుదర్శన్రావు అన్నారు. దీనిలో భాగంగానే 19న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు



చేస్తున్నామని,ఆందోళనలు,పోలీసు కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు.అజాతశత్రువు,మచ్చలేని మనిషి రామారావు హత్యపై సమాజమంతా స్పందించాలన్నారు. ఈ హత్యాకాండను నిరసిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ మోసాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక సైబర్ మోసగాళ్లు నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెబుతూ పెట్టుబడిదారులను ఆకర్షించి మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కొత్త కంపెనీ లేదా ప్రసిద్ధ సంస్థ పేరు మీద ఇన్షిటిల్ పబ్లిక్ ఆఫరింగ్) వస్తుందంటూ తక్కువ ధరలో షేర్లు అందుబాటులో ఉన్నాయని,త్వరగా షేర్లు తీసుకుంటే ఎక్కువ లాభం వస్తుంది అంటూ వాట్సాప్.టెలిగ్రామ్,ఫేస్బుక్,ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని పలు ఫిర్యాదులు వస్తున్నాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.మోసం జరిగే విధానం మోసగాళ్లు పెద్ద కంపెనీ ఐ పి ఓ వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఆధార్, పాన్ లేదా యూపీఐ ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు.కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారు.జాగ్రత్త సూచనలు ఐ పి ఓ పెట్టుబడి



పెట్టే ముందు ఎస్ ఇ బి ఐ లేదా ఎన్ఎస్ఇ, బి ఎస్ ఎస్ ఈ అధికారిక వెబ్ సైట్లో లో ఆ కంపెనీ నిజంగా ఐ పి ఓ నమోదు అయిందో లేదో ధృవీకరించుకోవాలి.సోషల్ మీడియా లేదా వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన ఐ పి ఓ ఆఫర్లను నమ్మవద్దు.ఎవరైనా ముందుగా అడ్వాన్స్ పేమెంట్ లేదా రిజిస్ట్రేషన్ ఫీజు అడిగితే డబ్బు పంపవద్దు.నకిలీ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ మోసం తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా రోజుకు వేలల్లో లాభం 100% రిటర్న్ అంటూ ప్రకటనలు చేస్తారు.మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారు.చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారు. ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు.విత్ డ్రా చేయాలంటే ట్యాక్స్ సర్వీస్ చార్జ్" పేరుతో డబ్బు అడుగుతారు.చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవుతారు.ట్రేడింగ్ యాప్ లేదా వెబ్ సైట్ ఎస్ ఇ బి ఐ లేదా ఆర్.బి.ఐ వద్ద రిజిస్టర్ అయిందా అని తప్పనిసరిగా చెక్ చేయండి.గ్యారంటీడ్ రిటర్న్స్ డబుల్ మనీ అని చెప్పేవారిని నమ్మకండి.సోషల్ మీడియా ద్వారా వచ్చే నకిలీ యాప్లు లేదా వెబ్ సైట్ లను ఉపయోగించకండి.ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయండి.

# వనభోజనాల సందడిలో మంత్రి పొంగులేటి,మట్టా

### ఆనాడు ఎంపీగా ఆదరించారు, ఈనాడు ఉన్నత స్థితిలో ఉంచారు

సత్తుపల్లి నవంబర్16(ప్రజా జ్యోతి)
కార్తీక్ మాసం సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య, రెడ్డి సామాజిక వర్గం ఆధ్వర్యంలో వనభోజనాలను ఆదివారం ఏర్పాటు చేశారు. పట్టణంలోని అయ్యగారి పేట, గౌరి గూడెం రాగా బిఈడి కాలేజ్ ప్రాంగణంలో ఈ వన భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివుడికి అత్యంత ప్రీతికరమైన మాసముగా, మహిళలు





ఉపవాసంతో పూజలు చేస్తే ఏది అనుకుంటే అది జరుగుతుందని, అందరూ కలిసి ఒకచోట ఏకాభి ప్రాయంగా కూర్చుని , సహపంక్తి భోజనం చేయటం అదృష్టమని, మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో అందరూ కలిసి ఆటపాటలతో సందడి చేయటం ఎంతో మనశ్శాంతినిస్తుందని అన్నారు. మీ అందరికీ అండగా ఉంటానని,మీ దీవెనలు మాకు ఎప్పుడు కావాలని ఆనాడు ఎంపీగా ఆదరించి అభినందించి ఉన్నత స్థితిలో ఉంచారు. ఈనాడు కూడా మీ అందరి సహకారంతో రాష్ట్రంలో ఒక మంచి హోదాతో ఉన్నానని, ఎప్పుడు తలవంచటం లేదని,మీ అందరికీ అండగా ఉంటానని అన్నారు. అనంతరం రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వాసవి క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, అవి చాలామందికి ఉపయోగపడుతున్నాయని, ఇంకా ముందు ముందు కూడా మరిన్ని సేవలు చేయాలని కోరారు. అందరూ కలిసి కూర్చుని సమైక్యవేదికగా ఉండటం వారి సమస్యలను చెప్పుకోవటం, సరదాగా ఆడి పాడి ఆనందంగా ఉండటం మన భోజనం ప్రత్యేకత అన్నారు. అనంతరం రెడ్డి సామాజిక వర్గం,ఆర్యవైశ్యులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, వందనపు సత్యనారాయణ, కొప్పుల ప్రసాద్ రెడ్డి, మందపాటి ప్రభాకర్ రెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, మందపాటి పద్మజ్యోతి, గోలి శ్రీనివాస్ రెడ్డి,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మహిళలు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# థర్డ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన త్రివేణి స్కూల్ పి.ఇ.టి శ్యాంసింగ్ ను ఘనంగా సత్కరించిన ఎన్సిసి కల్నల్ అధికారులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లాలోనీ కాంప్టి పట్టణంలో ఆఫీసర్ ట్రైనింగ్ అకాడమీలో ఎన్సిసి, పి ఆర్ సి ఎన్ కోర్సు పూర్తి చేసి థర్డ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన త్రివేణి స్కూల్ పిఈటి శ్యామ్ సింగ్ను నిన్న జరిగిన విశిష్ట పదోన్నతి కార్యక్రమం లో సత్కరించడం జరిగింది. సీనియర్ అధికారులు, సహచరులు,కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరైన ఈ కార్యక్రమం శ్యామ్ సింగ్ యొక్క ఆదర్శవంతమైన ఎన్ సీ సీ కెరీర్లో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది. సైనిక సంప్రదాయం మరియు గర్వంతో నిండిన ఈ వేడుకలో, శ్యామ్ సింగ్ అధికారికంగా ర్యాంక్ చిహ్నాన్ని ధరించారు. ర్యాంక్ను 11(T) బి ఎన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్కె. బధ్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్ గర్వంగా అందచేశారు .తమపై ఉంచిన నమ్మకానికి శ్యామ్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి అత్యంత అంకితభావంతో



సేవ చేయాలనే వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఎక్కువ బాధ్యతను అప్పగించడం చాలా గౌరవంగా ఉందని శ్యామ్ సింగ్ అన్నారు. ఈ సత్కారం గురించి శ్యాంసింగ్ మాట్లాడుతూ "నా ఉన్నతాధికారులు, స్కూల్ యాజమాన్యం, సహచరులు మరియు కుటుంబ సభ్యుల మద్దతుకు నేను చాలా కృతజ్ఞుడను, భారత సైన్యం యొక్క గౌరవనీయమైన సంప్రదాయాలు లక్ష్యాలకు తోడ్పడటం కొనసాగించాలని నేను ఎదురుచూస్తున్నాను అని తెలియజేశారు. ఎన్ సీ సీ థర్డ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన శ్యాంను త్రివేణి స్కూల్లో జరిగిన ఒక కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేందర్ చౌదరి అభినందించారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న గారు మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఐక్యతగా ఉండాలి

- -మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి
- -మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి హామీ
- -ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

ఇల్లెందు, నవంబర్ 16, ప్రజాజ్యోతి:
మున్నూరు కాపులు ఐక్యతగా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం



కనకయ్య, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు అన్నారు. ఆదివారం ఇల్లెందు నియోజకవర్గ మున్నూరు కాపు వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయ, వ్యాపార, విద్యా రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. కార్తీక మాసంలో ఉపవాస దీక్షలతో ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు వ్రతాలు చేస్తున్న అందరికీ ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పార్టీలు, కులాలకు అతీతంగా సమస్య ఏదైనా నేరుగా తనకు వచ్చి చెబితే ఖచ్చితంగా పరిష్కరిస్తారని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘ భవనానికి తన వంతు ఆర్థిక సాయం త్వరలో ఇల్లందులో జరగనున్న మున్నూరు కాపు సంఘ భవనానికి తన వంతు ఆర్థిక సాయం చేస్తానని రాజ్యసభ సభ్యుడు మద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. ప్రస్తుత అసెంబ్లీలో మున్నూరు కాపుల ప్రాధాన్యత తగ్గిందని, గత అసెంబ్లీలో పదిమంది మున్నూరు కాపు ఎమ్మెల్యేలు ఉండేవారని, ప్రస్తుతానికి ముగ్గురు మాత్రమే ఎమ్మెల్యేలుగా ఉన్నారని, మున్నూరు కాపులు లేని రాష్ట్ర క్యాబినెట్ ప్రస్తుత ప్రభుత్వం దేనని తెలిపారు. మున్నూరు కాపులు ముఖ్యంగా రాజకీయంగా మరింత బలోపేతం కావాలని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో పోటీ చేసి గెలవాలని కోరారు. మున్నూరు కాపు కులస్తుల గెలుపు కోసం ప్రతి ఒక మున్నూరు కాపు కులస్తులు నిరంతరం



కృషి చేయాలన్నారు. సేవ చేయడం మున్నూరుకాపులు అగ్రభాగం సేవ చేయడంలో మున్నూరు కాపు కులస్తులు అగ్రభాగంలో ఉండాలని హైదరాబాద్ ఏసీపీ సాదుల సారంగపాణి కోరారు. కులస్తుల మధ్య పరిచయాలు ఉంటే అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉంటుందని, విద్యతోపాటు వివాహ సంబంధాలు మెరుగుపడతాయని తెలిపారు. మున్నూరు కాపు కులస్తుల వారి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్య ఉంటేనే వారి భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. మున్నూరు కాపు కులస్తులు వారి పిల్లల ఉన్నత చదువులకు విదేశాలకు పంపి గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ వారికి తెలియజేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. మున్నూరు కాపు కులస్తులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వారి సూచనలు, సలహాలు పాటించి, వారి పిల్లలకు బంగారు భవిష్యత్తును ఇవ్వాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యుడు, హైదరాబాద్ ఏసిపి లను మున్నూరు కాపు సంఘం నాయకులు శాలువాలు, గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో అందరూ వనంలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్నూరు కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం, రాష్ట్ర నాయకులు ఆకుల గాంధీ, తిరుపతి, గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ అధ్యక్షులు సంగాని రజినీకాంత్, హైదరాబాద్ సీఐలు రామిశెట్టి సురేష్, జక్కుల శంకర్, రాష్ట్ర జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ ఎస్ఐ శ్రీనివాస్, నాయకులు తోట రామారావు, ప్రసాద్, ప్రకాష్ రావు, దిండిగాల రాజేందర్, పింగళి నరేష్, ఆకుల చందర్, రంగనాథ్, పులి సైదులు, కటకం పద్మావతి, పగడాల చందు, దంతాల ఆనంద్, పగడాల మంజుల, మున్నూరుకాపు యువకులు, కులస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## రాజస్థాన్‌లో అత్యంత ఘోరం..

పెళ్లి కావట్లేదని 17 రోజుల పసికందు బలి

మన దేశం ప్రతిరోజు టెక్నాలజీ రంగంలో దూసుకునిపోతుంది. కొత్తగా అప్ డేట్ అవుతున్నారు. అయిన కూడా కొంత మంది మూఢనమ్మకాలతో మరింత దిగజరీ ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికి కూడా చాతబడి , బాణామతి, మంత్రాలు అంటూ తమ జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారు. దీనిలో ఎక్కువ మంది చదువుకున్న వారు ఇలాంటి దొంగ బాబాలు, అఘోరాల బారినపడి అడ్డంగా మోసపోతున్నారు. ప్రస్తుతం కొంత మంది ఈ నమ్మకాలతో హత్యలు చేయడానికికూడా వెనుకాడటం లేదు. రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో నలుగురు అక్కాచెల్లెళ్ల ఘటన దేశంలో సంచలనంగా మారింది.పూర్తి వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్ లోని.. జోధ్‌పూర్‌కు చెందిన నలుగురు అక్కాచెల్లెళ్లకు గత కొన్నేళ్ల నుంచి పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. అయినా ఒక్కటి కూడా సెట్ కావడంలేదు. దీంతో ఎవరు ఏంచెపితే అది పాటించారు. చాలా మంది పెళ్లి చూపులకు రావడం మరల వెనక్కువెళ్లిపోవడం చేస్తున్నారు. అసలు ఎందుకు రిజక్ట్ చేస్తున్నారో కూడా చెప్పడం లేదు.పూర్తి వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్ లోని.. జోధ్‌పూర్‌కు చెందిన నలుగురు అక్కాచెల్లెళ్లకు గత కొన్నేళ్ల నుంచి పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. అయినా ఒక్కటి కూడా సెట్ కావడంలేదు. దీంతో ఎవరు ఏంచెపితే అది పాటించారు. చాలా మంది పెళ్లి చూపులకు రావడం మరల వెనక్కువెళ్లిపోవడం చేస్తున్నారు. అసలు ఎందుకు రిజక్ట్ చేస్తున్నారో కూడా చెప్పడం లేదు.దీంతో ఇటీవల వీరు ఒక మాంత్రికుడ్ని కలవగా.. అతను ఏడాదిలోపు రోజుల బాలుడ్ని బలిస్తే ఈ పెళ్లి దోషం పోతుందని చెప్పాడంట. దీంతో వీరు.. తమకు వరసకు బావయ్యే వ్యక్తి 17రోజుల కొడుకును ఆడించడానికి అని ఇంట్లో తెచ్చుకున్నారు.ఆ తర్వాత ఏవేవో మంత్రాలు పఠిస్తు.. బాలుడ్ని అత్యంత ఘోరంగా ఊపిరాడకుండా చేసి, ఆ బాబును భైరు దేవుడికి బలిచ్చారు. ఈ ఘటనను ఎవరో వీడియో కూడా తీశారు. దీనిలో అక్కాచెల్లెల్లు మంత్రాలు చదువుతూ.. ఒడిలో బాలుడ్ని పెట్టుకుని చంపుతున్నారు.మొత్తంగా ఈ ఘటన తర్వాత బాలుడి కోసం తల్లిదండ్రులువెతకగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో తల్లిదండ్రులు బిడ్డను విగత జీవిగా ఉండటం చూసి గుండెలు పగిలేలా రోదించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు అక్కాచెల్లెళ్లను అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు చెందిన వీడియో పోలీసుల చేతికి చిక్కింది. మరోవైపు.. తనకొడును పొట్టన పెట్టుకున్నవాళ్లను కఠినంగా శిక్షించాలని బాధితులు పోలీసులను కోరుతున్నారు. మొత్తంగా ఈ ఘటనకు చెందిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది..

## దేశీయ సాంకేతికతతో పీఎస్ఎల్వీ ప్రయోగం

**మరో 7 ప్రయోగాలు చేయడమే లక్ష్యం**
**వాణిజ్య కమ్యునికేషన్ ఉపగ్రహ ప్రయోగం చేస్తాం**
**ఇస్రో సంస్థ ఛైర్మన్ నారాయణన్ వెల్లడి**

ఇస్రో ముందు చంద్రయాన్-4, గగన్‌యాన్, సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, ఉపగ్రహాల ప్రయోగాలు సహా అనేక మిషన్లతో కూడిన భారీ ప్రణాళిక ఉందని ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. ఓ ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, భవిష్యత్‌లో చేపట్టే ప్రయోగాల గురించి వివరించారు. ప్రస్తుతం ఇస్రో ఆ మిషన్లతో అత్యంత బిజీగా మారిందని చెప్పారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు 7 ప్రయోగాలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు వి.నారాయణన్ తెలిపారు. వీటిలో పీఎస్ఎల్వీ, గగన్‌యాన్ మిషన్లతో పాటు ఓ వాణిజ్య కమ్యునికేషన్ ఉపగ్రహ ప్రయోగం కూడా ఉందని చెప్పారు. అంతేకాదు పూర్తిగా దేశీయంగా తయారు చేసిన పీఎస్ఎల్వీ ప్రయోగం కూడా ఇందులో ఉంటుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం చంద్రయాన్-4 మిషన్‌కు ఆమోదం తెలిపిందని ఇస్రో చీఫ్ వి.నారాయణన్ తెలిపారు. 2028 నాటికి చంద్రుడి నుంచి మట్టి నమూనాలను సేకరించి ఈ భూమిపైకి తీసుకురావడమే లక్ష్యంగా ఇది పనిచేస్తుందని చెప్పారు. ప్రస్తుతం రష్యా, అమెరికా, చైనాలకు మాత్రమే చంద్రుని నుంచి నమూనాలు సేకరించే టెక్నాలజీ ఉంది. అందుకే ఇస్రో సొంతంగా చంద్రుని నుంచి మట్టి నమూనాలు సేకరించే క్లిష్టమైన టెక్నాలజీని సొంతం చేసుకోవాలని చూస్తోంది.2023 నాటికి భారత్ సొంత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. ఇప్పటికే దీని నిర్మాణ పనులు మొదలు అయ్యాయని తెలిపారు. 2028 నాటికి 5 మాడ్యూల్స్‌ను కక్ష్యలో ఉంచుతామని చెప్పారు. ఇదే జరిగితే అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసుకున్న మూడో దేశంగా భారత్ అవతరిస్తుంది. జపాన్ అంతరిక్ష సంస్థ (జేఏఎక్స్ఏ)తో కలిసి చేపట్టిన లూపెక్స్ మిషన్ కూడా తమ ప్రణాళికలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రుడి దక్షిణ ధృవంలోని మంచును అధ్యయనం చేయడమే ఈ ప్రయోగ ఉద్దేశమని



తెలిపారు. ఇకపై మిషన్ల డిమాండ్‌కు అనుగుణంగా, వచ్చే మూడేళ్లలో వ్యోమనౌకల వార్షిక ఉత్పత్తిని 3 రెట్లు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌పై నెలకొన్న సందేహాలపై ఇస్రో ఛైర్మన్ స్పష్టత ఇచ్చారు. మానవ సహిత గగన్‌యాన్ మిషన్ ముందు అనుకున్నట్లుగానే 2027 నాటికి చేపడతామని స్పష్టం చేశారు. కేవలం మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగం గడువు మాత్రమే కాస్త మారిందని పేర్కొన్నారు. భారత వ్యోమగాములతో చేపట్టే తొలియాత్రకు ముందు 3 మానవ రహిత టెస్టింగ్ మిషన్లు జరుగుతాయన్నారు. మన వ్యోమగాములను చంద్రుడిపైకి పంపి, తిరిగి సురక్షితంగా భూమికి తీసుకువచ్చే మిషన్‌ను 2024 నాటికి సాకారం చేయాలని ప్రధాని మోదీ సూచించినట్లు వి.నారాయణన్ పేర్కొన్నారు.ప్రస్తుతం ఇండియన్ స్పేస్ ఎకానమీ విలువ 8.2 బిలియన్ డాలర్లు. కానీ ప్రపంచ స్పేస్ ఎకానమీలో భారత్ వాటా కేవలం 2% వరకు మాత్రమే ఉంది. అందుకే దీనిని 2030 నాటికి 8%కి పెంచాలని ఇస్రో భావిస్తోంది. కాగా, 2033 నాటికి భారత్ స్పేస్ ఎకానమీ 44 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఓ అంచనా. అయితే ప్రస్తుతం 630 బిలియన్ డాలర్లుగా ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ, 2023 నాటికి 1. ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఇస్రో చీఫ్ అంచనా వేశారు. 'భారతదేశం విషయానికి వస్తే, 2020లో అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం బాగా పెరిగింది. కొన్నేళ్ల క్రితం దేశంలో కేవలం 3 స్టార్టప్‌లు ఉండగా, ఇప్పుడు ఏకంగా 450 స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయి. అందులో 330 స్టార్టప్‌లు చాలా చురుగ్గా పనిచేస్తున్నాయి' అని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు.

# బిసి రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి

**రిజర్వేషన్ల సాధన కోసం కలిసి పని చేద్దాం : దీక్షకు మద్దతు తెలిపిన ఏమ్మెల్సీ శంకర్ నాయక్**

**మిర్యాలగూడ, నవంబర్ 16,( ప్రజాజ్యోతి ):** వెనకబడిన తరగుతులకు 42 శాతం




రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభత్వం కట్టుబడి వున్నదని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యపరిచి రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం బీసీ నాయకులపై ఉందని శాసన మండలి సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నరు.రిజర్వేషన్ సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ సంక్షేమ సంఘం నాయకుడు తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన దీక్ష లో ఏమ్మెల్సీ శంకర్ నాయక్ మద్దతుగా పాల్గొని మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, మండలిలో తీర్మానం చేసిందనికేంద్రప్రభుత్వానికి బిల్లు కాపీ పంపడం జరిగిందన్నారు. బిల్లు అమలు పరచకుండా గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ లో పెట్టించింది కేంద్ర ప్రభుత్వమని తెలిపారు.ప్రతి బీసీ బిడ్డ బిల్లు అమలు కోసం ఉద్యమం చేపట్టి బీజేపీ నాయకులపై ఒత్తిడి తేవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.బిల్లు ఆమోదం పొందే వరకు బీసీ నాయకులు సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ రెండు నాలుకల



దొరణితో బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు పరిచే విషయంలో ఏర్పడని ఆటంకం బీసీ రిజర్వేషన్లు అమలుపరిచే విషయంలో ఆటంక పరచడం తగదన్నారు. బీసీ సంఘం నాయకుడు తమ్మడ బోయిన అర్జున్ మాట్లాడుతూ రిజర్వేషన్ అమల పరిచే వరకు ఉద్యమం ఆగదన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంచే విషయంలో తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, సలీం,సిద్ధం రాజు, ఉపేందర్, రవీందర్ గౌడ్,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో పత్తిరైతులు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా చొరవ చూపించి కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తో చర్చించి రాష్ట్ర రైతన్నల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. అడ్డగోలు



నిబంధనలతో, కుంటి సాకులతో కొనుగోలు ఆపివేసిన సీసీఐ వైఖరిని కేటీఆర్ తీవ్రంగా ఎండగట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వలన రైతన్నకు కనీస మద్దతు ధర కూడా దొరకడం లేదని, తీవ్రమైన వర్షాల వలన ఇప్పటికే పంట నష్టం వల్ల ఇబ్బందులు పడుతున్న రైతన్నలు మిగిలిన పంటను కూడా అమ్ముకోలేక నష్టాల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దాదాపు 50 లక్షల ఎకరాల్లో పత్తి పండిస్తున్న రైతన్నలను పట్టించుకోకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కేటీఆర్ ఎండగట్టారు. పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 60 సార్లు ఢిల్లీకి వెళ్లినా, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ మరియు కాంగ్రెస్ ఎంపీలు ఎవరూ కూడా తెలంగాణ పత్తి రైతుల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలోని లక్షల మంది రైతన్నలు తమ పత్తిని కొనుగోలు చేసే దిక్కు లేక ఆందోళన చేస్తున్నా, సీఎం రేవంత్ రెడ్డి గారు ఇప్పటివరకు కనీసం స్పందించకపోవడం శోచనీయమని కేటీఆర్ అన్నారు. ప్రస్తుతం పత్తికి క్వింటాల్‌కు రూ. 8,110 కనీస మద్దతు ధర (%మీఎా%) ఉన్నప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో రైతులు కేవలం రూ. 6,000 నుండి రూ. 7,000 రూపాయలు మాత్రమే పొందడం అత్యంత కష్టంగా మారిందన్నారు. దీనివల్ల ప్రతి క్వింటాల్‌పై రైతులు దాదాపు రూ. 2,000 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కురిసిన ఎడతెగని వర్షాల కారణంగా పత్తి తడిసిపోయి, తేమ శాతం పెరిగి రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు ఇదే సాకును చూపించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తేమ ఎక్కువగా ఉన్న పత్తి కొనుగోలును చేయకుండా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. రైతుల విజ్ఞప్తులను ఏమాత్రం పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వాలకు ఉన్న ఉదాసీనతకు నిదర్శనం అన్నారు.పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉద్దేశపూర్వకంగా కొర్రీలు పెడుతోందని కేటీఆర్ ఆరోపించారు. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు పరిమితి ఉండగా, దాన్ని ఏకంగా 7 క్వింటాళ్లకు తగ్గించడం రైతులకు మరింత ఇబ్బందిగా మారిందన్నారు. జిన్నింగ్ మిల్లుల అవినీతి అంటూ కుంటి సాకులు చెబుతూ కేవలం ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తే, మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ఆయన ప్రశ్నించారు. మరోవైపు జిన్నింగ్ మిల్లుల పైన కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి వలన జిన్నింగ్ మిల్లులు ఒకేసారి ప్రారంభం కాకపోవడం కూడా రైతుల విక్రయాలకు ఆటంకంగా మారిందన్నారు. ఇప్పటికీ పలు జిల్లాల్లో పత్తి కొనుగోలు ఆగిపోయింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిన్నింగ్ మిల్లుల కేటగిరీల విభజనను నిరసిస్తూ మరోవైపు రేపటి నుంచి జిన్నింగ్ మిల్లులు మరోసారి బంద్‌కు పిలుపునిచ్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. నెల రోజుల్లో సీసీఐ కేవలం 1.12 లక్షల టన్నుల పత్తిని మాత్రమే కొనుగోలు చేసిందని, ఈ సీజన్‌లో అంచనా వేసిన 28.29 లక్షల టన్నుల ఉత్పత్తితో పోలిస్తే ఇది అత్యంత స్వల్పమని కేటీఆర్ ఎత్తి చూపారు. కేవలం రాజకీయాలపైనే దృష్టి సారించకుండా, రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మొత్తం 325 జిన్నింగ్ మిల్లులకు గాను 256 మిల్లులు మాత్రమే ఓపెన్ చేసి, మిగిలిన వాటిని కూడా తెరవకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వాల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.

# భారతీయులుగా పుట్టడం గర్వకారణం

మొదటిపేజీ తరువాయి..

కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. సమాజంలో సభ్యులు కష్టాల్లో ఉన్నప్పుడు వాళ్లను ఆదుకోవడానికి ప్రయత్నం చేసేవి నిజమైన కుల సంఘాలు అని అభివర్ణించారు. దేశానికి కానీ ధర్మానికి కానీ ఏదయినా ఆపద సంభవిస్తే దాన్ని ఐకమత్యంగా కుల సంఘాలు ఎదుర్కోవడానికి ఏర్పాటయ్యాయని బండి సంజయ్ తెలిపారు.రాజకీయ అవసరాల కోసం.. పదవుల కోసం సంఘాలు కాదని దేశం కోసం ధర్మం కోసం అన్ని కుల సంఘాలు పని చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. భారతీయులుగా పుట్టడం గర్వకారణం అని.. హిందువుగా పుట్టడం పూర్వజన్మ సుకృతం అని ప్రకటించారు. హిందువుగా పుట్టడంతోనే ఈరోజు వనభోజనాలను ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. హిందూ ధర్మానికి ఆపద వస్తే కాపు సామాజిక సభ్యులందరూ ఐక్యతగా ఉండి కాషాయ జెండాలు పట్టుకొని ఐకమత్యంతో ధర్మం కోసం నినదించాలని సూచించారు. ఇతర కుల సంఘాలు కూడా ఐక్యమత్యంతో ధర్మాన్ని కాపాడడానికి ముందుకు రావాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. కులం గురించి ఆలోచించాలి.. కానీ కులం కోసం మాత్రమే పని చేయకూడదని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. తనకు రాజకీయాలు, అధికారం, కేంద్ర మంత్రి పదవులు ముఖ్యం కాదని హిందూ ధర్మమే ముఖ్యమని ప్రకటించారు. హిందూ ధర్మం కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు హిందూ ధర్మాన్ని హేళన చేసే పరిస్థితి రాకూడదని.. జూబ్లీహిల్స్‌లో ఉన్న హిందూ సమాజం ఆలోచించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. 12 శాతం ఉన్న వారు ఓటు బ్యాంకుగా మారి 80 శాతం ఉన్న ప్రజలను హేళన చేసే పరిస్థితి వచ్చిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు.



హిందువులు తల దించుకొనే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు హిందూ ధర్మం కోసం పనిచేసే ఏ పార్టీకైనా మద్దతు పలకాలని సూచించారు. తెలంగాణలో ఉన్న 80 శాతం ఉన్న హిందూ ధర్మం కోసం పనిచేసేలా అన్ని పార్టీలు గుర్తించేలా చేయడమే తన లక్ష్యమని బండి సంజయ్ ప్రకటించారు. ప్రతి రాజకీయ పార్టీ హిందూ ధర్మం గురించి ఆలోచించే వాతావరణాన్ని తయారు చేస్తానని తెలిపారు. ఆంధ్రాలో పవన్ కల్యాణ్ సనాతన హిందూ ధర్మం కోసం పనిచేస్తున్నాడని పేర్కొన్నారు.

## దిల్లీ పేలుడు ఘటనలో మరో వైద్యురాలు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

అక్కడి పోలీసులు వెల్లడించారు. ఆమె హరియాణా వాసిగా గుర్తించారు. అయితే ఇటీవల అరెస్టు అయిన నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధమున్న ముగ్గురు వైద్యుల్లో ఒకరైన అదీల్ అహ్మద్‌తో ఆమెకు పరిచయం ఉన్నట్లు తెలిపారు. అనంత్‌నాగ్‌లో ప్రియాంక ఉంటున్న వసతి గృహంపై దాడి చేసి, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ విషయంపై మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును ఫోరెన్సిక్ బృందాలు పరిశీలిస్తున్నాయని తెలిపారు. దాదాపు 200మంది కశ్మీర్ వైద్యులపైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకున్న కశ్మీర్ విద్యార్థులపైనా నిఘా పెట్టామన్నారు. మరోవైపు దిల్లీలో ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన బాంబర్ డాక్టర్ ఉమర్ హరియాణాలోని నూహ్‌లో కొన్ని రోజులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పేలుడుకు 10 రోజుల ముందే అక్కడి హిదాయత్ కాలనీలో ఇల్లు అద్దెకు తీసుకున్నాడని, ఈ ఘటనకు ముందు వరకు ఆ ఇంట్లోనే ఉన్నాడని తెలిపారు. నవంబర్ 10వ తేదీన అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో అతడు తన ఐ-20 కారులో పేలుడు పదార్థాలను తీసుకొని బయల్దేరాడని చెప్పారు. వాస్తవానికి అతడు ఫిరోజ్‌పుర్‌లోని ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేయడానికి యత్నించాడని, అది సాధ్యం కాకపోవడంతో చివరికి నూహ్‌కు వచ్చి ఓ ఇల్లు అద్దెకు తీసుకొని ఉన్నట్లు దర్యాప్తు బృందాలు చెబుతున్నాయి. ఆ ఇంట్లో అతడు ఉంటున్నట్లు చుట్టుపక్కలవారికి కూడా తెలియదని పేర్కొన్నారు. ఆ జిల్లాలో ఇంటెలిజెన్స్ వర్గాలకు ఎటువంటి అనుమానం రాలేదని, స్థానికంగా ఉన్న ఓ అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్‌కు అమర్చిన సీసీ కెమెరాల్లో ఉమర్ కారు ఆ కాలనీలోకి ప్రవేశిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

## అసలు బొమ్మ పడింది..

మొదటిపేజీ తరువాయి..

నుంచి హైదరాబాద్ రాగానే శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. తాజాగా, 'ఐ బొమ్మ' , 'బప్పం టీవీ' వెబ్‌సైట్లను అతడితోనే శాశ్వతంగా మూసివేయించారు. విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి సైబర్ టెక్నాలజీలో అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తి. తనకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ పైరసీ ప్రపంచంలోకి అడుగుపెట్టాడు. తొలుత సాధారణ స్థాయిలో మొదలుపెట్టి, ఐ బొమ్మ, బప్పం వంటి వెబ్‌సైట్లను సృష్టించి తెలుగు, తమిళం, హిందీతో పాటు పలు భాషల చిత్రాలను, ఓటీటీ కంటెంట్‌ను పైరసీ చేస్తూ వచ్చాడు. తన కార్యకలాపాలను ఎవరూ గుర్తించకుండా ఫ్రాన్స్‌లో నివసిస్తూ, కరేబియన్ దీవులు, యూరప్ దేశాల్లోని ఆఫ్‌షోర్ సర్వర్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను నడిపాడు. భార్యతో విడిపోయిన తర్వాత ఒంటరిగా జీవిస్తున్న రవి, తన పూర్తి సమయాన్ని ఈ పైరసీ సామ్రాజ్యాన్ని విస్తరించడానికే కేటాయించాడు. పాప్-అప్ యాడ్స్, క్రిప్టోకరెన్సీ డొనేషన్ల ద్వారా రవి కోట్లాది రూపాయలు సంపాదించాడు. పోలీసులు ఇప్పటికే అతడి బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.3 కోట్లను ఫ్రీజ్ చేశారు. అతని కార్యకలాపాల వల్ల కేవలం 2024లోనే తెలుగు చిత్ర పరిశ్రమకు రూ.3,700 కోట్లు, భారతీయ సినిమా పరిశ్రమకు మొత్తంగా రూ.24,000 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా. గతంలో రవి పోలీసులను హెచ్చరిస్తూ రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై నెటిజన్లు "తెలంగాణ పోలీసులతో పెట్టుకుంటే ఇలాగే ఉంటుంది" అంటూ కామెంట్లు చేస్తున్నారు.2025 ఆగస్టు నుంచి రవి కదలికలపై నిఘా పెట్టిన సైబరాబాద్ పోలీసులు, నవంబర్ 15న హైదరాబాద్ రాగానే అరెస్ట్ చేశారు. ప్రస్తుతం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న అతడిపై ఇప్పటికే ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అతని నుంచి స్వాధీనం చేసుకున్న వందలాది హార్డ్ డిస్క్‌లను, క్రిప్టో ఖాతాలను విశ్లేషిస్తున్నారు. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు రవిని కస్టడీలోకి తీసుకోవడానికి సోమవారం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నెట్‌వర్క్‌లో భాగమైన ఇతర సభ్యుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి సైబర్ టెక్నాలజీఅంటే చాలా ఇంట్రెస్ట్ చూపించేవాడు. తొలుత సాధారణ స్థాయిలో మొదలుపెట్టి, ఐ బొమ్మ, బప్పం వంటి వెబ్‌సైట్లను సృష్టించి తెలుగు, తమిళం, హిందీతో పాటు పలు భాషల చిత్రాలను, ఓటీటీ కంటెంట్‌ను పైరసీ చేస్తూ వచ్చాడు. తన కార్యకలాపాలను ఎవరూ గుర్తించకుండా ఫ్రాన్స్‌లో నివసిస్తూ, కరేబియన్ దీవులు, యూరప్ దేశాల్లోని ఆఫ్‌షోర్ సర్వర్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను నడిపాడు. ఇదే క్రమంలో తన భార్యతో వివాదాలు ఏర్పడటంతో కొన్నేళ్లుగా దూరంగా ఉన్నాడు. అప్పటి నుంచి ఫుల్ టైమ్ తన పైరసీ సామ్రాజ్యంకు తన టైమ్ ఇస్తున్నాడు. ఇటీవల తన భార్యకు డైవర్స్ విషయంలో కరీబీయన్ నుంచి భారత్ కు వచ్చాడు. అతని భార్య ఇచ్చిన సమాచారంలో పోలీసులు రవిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో రవి తండ్రి అప్పారావు విశాఖలో ఉంటున్నాడు.అతని కొడుకు గురించి ప్రశ్నించగా తన కొడుకు ఇలాంటి పనులు చేస్తున్నాడని తనకు తెలీదన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967